# ఘనంగా బాలల దినోత్సవం



వివరాలు లోపలి పేజీల్లో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

శుక్రవారం 15, నవంబర్ 2024 16 పేజీలు

# కార్తీక.. శోభ

## నేడు కార్తీక పౌర్ణమి దీపారాధనకు సిద్ధమైన శివాలయాలు





2వ పేజీలో...

**ఖమ్మం కల్చరల్, ప్రభాతవార్త:** కార్తీక శుద్ద పౌర్ణమి లేదా కార్తీక పున్నమి అంటే కార్తీకమాసంలో శుక్లపక్షంలో పున్నమితిథి కలిగిన 15వ రోజు కార్తీక మాసంలో పౌర్ణమి రోజు చాలా పవిత్రంగా భావిస్తారు.పౌర్ణమి ఘడియలు గురువారం సాయంత్రం5-30 నుండి శుక్రవారం సాయంత్రం5-40వరకు ఉంటుంది.భక్తులు ఉపవాస దీక్షలు పాటిస్తారు.ఈ పౌర్ణమి రోజున శివాలయాల్లో రుద్రాభిషేకం చేయించిన వారికి సకల సంపదలు కలుగుతాయి.ఇందులో భాగంగా మహాన్యాసక పూర్వక రుద్రాభిషేకం ఏకదశ రుద్రాభిషేకాలను చేయించినట్లయితే కోటి జన్మల పుణ్యఫలం

2 లో..



# పారదర్శకంగా గ్రూప్ 3.. పరీక్షలు

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- 87 పరీక్షా కేంద్రాలలో 27 వేల 984 మంది అభ్యర్థులకు ఏర్పాట్లు
- గ్రూప్ 3 పరీక్షల నిర్వహణ పై చీఫ్ సూపరింటెండెంట్, ఇన్విజిలేటర్ లకు ఏర్పాటు చేసిన శిక్షణ పాల్గొన్న కలెక్టర్

**ఖమ్మం, నవంబర్ 14, ప్రభాతవార్త**

ఖమ్మం జిల్లాలో గ్రూప్స 3 పరీక్షలు నిజాయితీగా, పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

2 లో..

# తెరుచుకోనున్న.. హస్తం ద్వారాలు



- అధికార పార్టీలో చేరేందుకు గులాబీల ఆవురావురు
- కాంగ్రెస్ శ్రేణుల్లో చేరికలపై నిస్తేజం
- అధికార పార్టీ నీడన నడిచిన పరిస్థితులు తిరిగి పొందాలన్న తహతహ...
- రానున్న గ్రామపంచాయతీ, స్థానిక సంస్థలు, మున్సిపాలిటీ ఎన్నికల్లో మరో మారు తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాలని ఆరాటం

వివిధ కార్యకలాపాల్లో ప్రత్యక్షంగా రాజకీయాల్లో పరోక్షంగా ద్విపాత్రను నిర్వహించిన గులాబీ పార్టీ నాయకులు అనేకమంది అధికార పార్టీతో అంటకాగేందుకు ఉర్రూతలూగుతున్నారు. గడిచిన కొంతకాలంగా చిన్నాచితక నాయకులు చేరికలతోనే అసంతృప్తితో ఉన్న కాంగ్రెస్ క్యాడర్‌లో ప్రస్తుతం చేరికల పర్వానికి తెరలేసే పరిస్థితులు కనిపిస్తుండడంతో మధిర నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న శ్రేణుల్లో నిస్తేజం నెలకొంది.

మధిర, ప్రభాతవార్త

2వ పేజీలో...

# కేంద్రానికి, కార్పొరేటర్లకు కొమ్ముకాస్తున్న కాంగ్రెస్

- సంవత్సరం కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యం
- మావోయిస్టు నేత జగన్



16వ పేజీలో...



# కార్తీక శోభ

(మొదటి పేజీ తరువాయి..)

ప్రాప్తిస్తుందని విశ్వాసం.కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమిని హిందువులకు పరమ పవిత్రమైన రోజు.ఇది. మహాశివరాత్రితో సమానమైన పుణ్యదినం .ఈ పర్వదినాన్ని 'త్రిపుర పూర్ణిమ' 'దేవ దీపావళి' అని కూడా అంటారు.మహభారత కధనాన్ని అనుసరించి కార్తీకేయుడు తారకాసురుని సంహరించిన రోజే కార్తీక పౌర్ణమి. ప్రజలను నానా రకాలుగా హింసిస్తున్న తారకసురుడు ఇక లేడన్న ఆనందంతో దీపాలు వెలిగించి సంబరం చేసుకున్నారు.వేయ్యేళ్ళ రాక్షసుల పాలన అంతరించిన శుభ సందర్భంగా మహా శివుడు తాండవం చేశాడని పురాణాలు చెప్తున్నాయి.కార్తీక పౌర్ణమి అటు శివునికి ఇట్లు విష్ణుమూర్తికి కూడా ప్రియమైన రోజు.ఈ రోజున దీపం వెలిగిస్తే మనం తెలిసి తెలియక చేసిన పాపాలన్ని హరించుకుపోతాయి,కార్తీక సోమవారాల్లో కార్తీక పౌర్ణమి రోజున రుద్రాభిషేకం చేయిస్తారు.ఈ విశిష్ఠ దినాన సత్యనారాయణస్వామి వ్రతం చేసుకోవడం చాల శ్రేష్టమైనదిగా భావిస్తారు.ప్రధానంగా కార్తీక పౌర్ణమినాడు తెల్లవారు జామున సముద్రం లేదా నదిలో స్నానం చేయడం శుభద్రం.నదిలో స్నానం చేసే అవకాశం లేని వారు ఉదయానే లేచి స్నాన జపాలు ముగించి ఆలయానికి వెళ్ళి దేవున్ని దర్శించుకుంటారు.ప్రత్యేక పూజల్లో పాల్గొంటారు.రోజంతా ఉపవాసం ఉండి సాయంత్రం 365 వత్తులతో కూడిన దీపాన్ని వెలిగిస్తారు.రోజుకు ఒక ఒత్తి చోప్పున ఏడాది మొత్తాన్ని సూచిస్తాయి.ఈ ఒత్తులు కొందరు దీపాలను అరటి దొన్నెపై ఉంచి నదిలో లేదా కొలనులో వదులుతారు.ఇంకొందరు శివాలయంలో దీపాలు వెలిగిస్తారు. ఆ వీలు లేనివారు ఇంట్లోనే దేవుని ముందు లేదా తులసి కోట ఎదుట దీపం వెలిగిస్తారు.కార్తీక పౌర్ణమి నాడు చేసే దీపారాధనతో ఇహ లోకంలో పర లోకంలో ముక్తి లభిస్తుంది.ఈ పర్వదినంన కేదారేశ్వర వ్రతం ఆచరిస్తారు.ఈ వ్రతం నోచుకుంటే సిరి సంపదలకు అన్నవస్త్రలకు లోటు ఉండ దని పురోహితులు చెబుతారు. నగరంలోని గుంటు మల్లేశ్వ రస్వామి దేవాలయం ,సాయిబాబా మందిరాలు, అంజనేయ స్వామి దేవాలయం, శ్రీసత్యనారాయణ సహిత వీరాంజనేయ స్వామి దేవస్థానం,శ్రీ అన్నపూర్ణాంబ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి దేవస్థానం, ప్రభాత్ టాకీస్ రోడ్డులోని సీతరామచంద్రస్వామి ఆలయం, ద్వారకమయి శ్రీ షిర్డి ఆశ్రమం,మరో 7శివాలయాలల్లో కార్తీక పౌర్ణమి దీపారాధనకు సిద్దమయ్యాయి.

## గొప్ప స్వాతంత్ర్య పోరాట యోధుడు నెహ్రూ

### జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్

ఖమ్మం,ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:-

బ్రిటిష్ కబంధ హస్తాల నుండి భారత దేశాన్ని రక్షిసించిన గొప్ప స్వాతంత్ర్య పోరాట యోధుడు నెహ్రూ అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్ కొనియాడారు. గురువారం జవహర్‌లాల్ నెహ్రు జన్మదినాన్ని పురస్కరించుకుని జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న డిసిసి అధ్యక్షులు దుర్గా ప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ అధ్యక్షులు రాయల నాగేశ్వరరావుతో కలిసి నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళలర్పించారు. కార్యక్రమంలో నగర కాంగ్రెస్ కమిటి కార్యనిర్వహక అద్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, జిల్లా ఐఎన్‌టియుసి మహిళ, సేవాదళ్ అద్యక్షులు, కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య,సయ్యద్ గౌస్,కార్పొరేటర్ రాపర్తి శరత్, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్, షేక్ అబ్దుల్ రషీద్,బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ పాల్గొన్నారు.

## పారదర్శకంగా గ్రూప్ 3 పరీక్షల నిర్వహణ

(మొదటి పేజీ తరువాయి..)

అన్నారు.గురువారం స్థానిక ఎస్.బి.ఐ.టి. కళాశాలలో గ్రూప్ 3 పరీక్షలకు సంబంధించి చీఫ్ సూపరింటెండెంట్, శాఖాధికారులు, ఇన్విజిలేటర్ లకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నవంబర్ 17 ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 1230 గంటల వరకు, మధ్యాహ్నం 3.00 గంటల నుంచి సాయంత్రం 530 వరకు రెండు సెషన్లు, నవంబర్ 18న ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 1230 వరకు గ్రూప్3 పరీక్షలు జరుగుతాయని, ఖమ్మం జిల్లాలో మొత్తం 27 వేల 984 మంది అభ్యర్థులు పరీక్షలు వ్రాయనున్నారని, వీరి కోసం 87 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేసినట్లు తెలిపారు. ప్రశ్న పత్రాలు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్ వద్ద అవసరమైన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. నవంబర్ 16న గ్రూప్ 3 పరీక్షల నిర్వహణపై పరీక్ష కేంద్రాల వారిగా చీఫ్ సూపరింటెండెంట్, ఇన్విజిలేటర్ లు సమావేశాలు నిర్వహించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఒకరోజు ముందు పరీక్ష కేంద్రం పరిసరాలను చీఫ్ సూపరింటెండెంట్ క్షేత్ర సందర్శన చేసి, క్షుణ్ణంగా పరిశీలన చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్షా కేంద్రం కాంపౌండ్ వాల్ పరిస్థితి, కిటికీలు, చెట్లు ఏవైనా ఉన్నాయా పరిశీలించాలని, ఎట్టి పరిస్థితులలో ఎటువంటి అవకతవకలకు ఆస్కారం ఉండకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాల గేటు వద్ద ఒక గడియారం ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలలో అభ్యర్థులను ఉదయం సెషన్ లో 8 30 నుంచి, మధ్యాహ్నం సెషన్ లో 130 నుంచి అనుమతించడం జరుగుతుందని, పరీక్ష కేంద్రాల గేటు ఉదయం 930 గంటలకు, మధ్యాహ్నం 230 గంటలకు మూసి వేస్తామని, దీని తర్వాత పరీక్ష కేంద్రాలలో ఎవ్వరిని అనుమతించడం జరగదని, అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు వచ్చే సమయంలో చెక్ చేసేందుకు అవసరమైన ఫ్రిస్కింగ్ స్టాఫ్ ఏర్పాటు చేయాలని, మహిళా అభ్యర్థులను చెక్ చేసేందుకు ప్రైవసీ ఉండే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఫ్రిస్కింగ్ సిబ్బందికి శిక్షణ అందించాలని కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రంలో హాల్ నెంబర్లకు మార్గం తెలిసేలా డైరెక్షన్స్ సూచిక బోర్డు లు ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షా కేంద్రాలను అభ్యర్థులు ఒకరోజు ముందు వెళ్లి చూసుకునేలా ప్రచారం చేయాలని కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు క్యాలిక్యులేటర్, సెల్ఫోన్, పెన్ డ్రైవ్, బ్లూ టూత్ డివైజెస్, జువెలరీ, ఎలక్ట్రానిక్ గాడ్జెట్ మొదలగు సామాగ్రి తీసుకుని రావడానికి వీల్లేదని, చెప్పులు మాత్రమే వేసుకుని రావాలని, షూస్ వేసుకోవద్దని, అభ్యర్థుల బయోమెట్రిక్ వెరిఫై చేయాలని అన్నారు. అభ్యర్థుల వివరాలతో కూడిన ఓఎంఆర్ షీట్లు వచ్చాయని, వాటిని సంబంధిత అభ్యర్థులకు అందేలా చూడాలని అన్నారు. గ్రూప్3 పరీక్షల ప్రశ్న పత్రాలను అభ్యర్థులకు ఉదయం 955, మధ్యాహ్నం 255 అందించాలని అన్నారు. పరీక్ష సమయం ముగిసిన తర్వాత పెన్ డౌన్ బెల్ మోగుతుందని, దాని తర్వాత ఏమి రాసిన అనుమతించవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎస్కార్ట్ లేకుండా ప్రశ్నాపత్రాలు వస్తే పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ తీసుకోవద్దని కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ తప్ప ఎవరికి సెల్ ఫోన్ అనుమతి లేదని, జిల్లా కలెక్టర్ తెలిపారు. పరీక్షలను ఏ దశలోనూ తేలిగ్గా తీసుకోవద్దని, అన్ని విధాల జాగ్రత్తలు తీసుకొని, అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ అన్నారు.ఈ శిక్షణా కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీఓ నర్సింహారావు, ఎస్.బి.ఐ.టి. కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. రాజ్ కుమార్, డైరెక్టర్ ప్రవీణ్ కుమార్, విజయ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. చిన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పేదల కోసం పనిచేసే వారికి పదవులు ఇవ్వడంపై హర్షం

### -బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్, కో.కన్వీనరలను సన్మానించిన గంగోలు గ్రామస్తులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



పేద వర్గాల కోసం పనిచేసిన దుమ్ముగూడెం మండలనాయకులకు బీఆర్ఎస్ పార్టీలో పదవులు అప్పగించడం పట్ల పలువురు గంగోలు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ దుమ్ముగూడెం మండల కన్వీనర్‌గా కణితి రాముడు, కో.కన్వీనర్‌గా ఎం.డీ.జానిపాషాలను బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు నియమించడంతో ఇద్దరు నాయకులను లక్ష్మీనగరంలోని ఆ పార్టీ కార్యాలయంలో గంగోలు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వారివురిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు గంగోలు గ్రామస్తులు మాట్లాడుతూ .. పేదల అభివృద్ధి కోసం మరింత కృషి చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిలపాటి లక్ష్మణ్‌రావు, బిల్లపాటి రాజు, తేగల సుధాకర్, కాలువ పూర్ణయ్య, నోముల రామిరెడ్డి, జిలకర్ర గంగరాజు, కుమ్మరికుంట్ల సూర్య, తదితరులు పాల్గొన్నారు.

# తెరుచుకోనున్న హస్తం ద్వారాలు

(మొదటి పేజీ తరువాయి..)

మధిర నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధికార పార్టీ అవసరంలేని ఆపరేషన్ ఆకర్ష్ కు తెర లేపినట్లు తెలుస్తుంది. రానున్న గ్రామపంచాయతీ స్థానిక సంస్థలు మున్సిపాలిటీ ఎన్నికల ప్రక్రియ లో పూర్తిస్థాయిలో విజయాన్ని కైవసం చేసుకోవాలన్న లక్ష్యంతో పార్టీ ఇప్పటికే మండలాలు గ్రామాల స్థాయిలో వివిధ పార్టీల నుండి వచ్చే వారికి కండువాలు కప్పి చేర్చుకునే వేదికలను కొనసాగిస్తుంది. ప్రధానంగా గడిచిన పదేళ్ల కాలంలో నియోజకవర్గంలో ఆనాటి అధికార పార్టీ గా ఉన్న బిఆర్ఎస్ పార్టీలో వివిధ హోదాల్లో పని చేసిన నాయకులు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు కౌన్సిలర్లు చిన్నాచితక్క నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి చేరేందుకు తహతహలాడుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆ పార్టీలో ముఖ్య నాయకుడికి కుడి ఎడమ భుజాలుగా ఉన్న కొంతమంది నాయకులు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన కొద్ది రోజులకే కండువాలు మార్చడం జరిగింది. వీరి ప్రాబల్యాన్ని పెంచుకునేందుకు వీరికి పట్టున్న గ్రామాలలో చేరికల పేరుతో ఏ పార్టీలతో సంబంధం లేని, ఎవరు పిలిచినా పెయిడ్ ఆర్టిస్టులుగా కొనసాగే కొంతమందిని చేర్పించడం జరుగుతుంది. ప్రత్యేకించి మధిర పట్టణంలో మున్సిపాలిటీ స్థానాన్ని కైవసం చేసుకోవాలన్న ఆలోచనల మేరకు జనరల్ స్థానంగా మారుతుందన్న ఆలోచనల ఆశలతో మున్సిపల్ చైర్ పర్సన్ పదవి పై ఆసక్తిని పెంచుకున్న కొంతమంది నాయకులు టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల పై ఫోకస్ పెట్టి వారిని పార్టీలోకి తీసుకురావాలన్న ఆలోచనలతో సమాలోచనలు చేస్తూ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తో భేటీని సైతం ఏర్పాటు చేయడం ఇటీవల ప్రాధాన్యతను సంతరించుకుంది. ప్రతిపక్ష పార్టీ హోదాలో ఉన్న ఆ పార్టీ ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరితే తమకు వచ్చే లాభనష్టాలపై భేరీజు వేసుకుని చేరికల షరతులపై సందిగ్ధంలో ఉన్నట్లు తెలిసింది. ఇదిలా ఉండగా ఎన్నికల ముందు వరకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు నాయకులకు చుక్కలు చూపెట్టిన టిఆర్ఎస్ నాయకులు, ప్రత్యక్షంగా బట్టి విక్రమార్క నందిని లను విమర్శిస్తూ హంగామాలు సృష్టించిన ద్వితీయ తృతీయ శ్రేణి కార్యకర్తలను పార్టీలో చేర్చడం, ఇందుకు కండువాలు కప్పడమే లక్ష్యంగా నాయకులు చేరికలకు అవకాశం కల్పించడం కాంగ్రెస్ పార్టీలో పదేళ్లుగా ఏ విధమైన పదవులు లేకుండా పార్టీ కోసం పనిచేసిన వారికి, ఎటువంటి ఫలాలు పొందకుండా అణిచివేతకు గురైన వారు ఈ చేరికలను వ్యతిరేకించినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందన్న ఆవేదన అంతర్మదనంగా కాంగ్రెస్ శ్రేణుల్లో ఉంది. అయితే ప్రస్తుతం ప్రభుత్వం అధికారంలో కి వచ్చిన నేపథ్యంలో తమకు ఇప్పటికైనా అర్హతను బట్టి ప్రాధాన్యత ఇవ్వడంలో న్యాయం జరుగుతుందన్న ఆలోచనలో ఆకాంక్షలో ఉన్న పలువురు ఆశావాహులకు ఈ చేరికల అంశం ఆశనిపాతంగా మారింది. కాంగ్రెస్ పార్టీలో ఇప్పటివరకు కొనసాగుతున్న పరిస్థితులు పార్టీలోకి నేతల ఆహ్వానాలతో కొత్తగా చేరాలనుకున్న వారికి పార్టీలో చేరితే కేవలం కండవా కప్పుకోవడం, అధికార పార్టీలో నాయకులుగా చెప్పుకోవడం తప్ప కొత్తగాఒరిగేదేముండదన్న ఆలోచన చేస్తున్నట్లు తెలిసింది. కాగా, ఈ చేరికల్లో భాగస్వాములు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉత్సాహపడుతున్న టిఆర్ఎస్ పార్టీ వారిలో ప్రధానంగా గత కాలంలో కోట్ల రూపాయల కాంట్రాక్టు పనులు నిర్వహించి బిల్లుల కోసం ఎదురుచూస్తున్న వారు కొందరైతే, రాజకీయ పలుకుబడితో తమ ఆర్థికపరమైన వ్యాపకాలు, ఇతర వ్యవహారాలను చక్కదిద్దుకోవాలనే ఆలోచనతో ఉన్న వారిని నాయకులు సంప్రదించడం గుర్తించాల్సిన విషయం. అయితే ఏ విధంగానైనా భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు నిర్వహించాలన్న ఆలోచనతో కొంతమంది నాయకులు ఆశావాహుల ఆశలకు గాలాలు వేస్తున్నారని ఇది ఏ మేరకు ఫలవంతం అవుతుందో అన్న మీ మాంశ ఇతర రాజకీయ పార్టీల్లో ఆసక్తికరమైన చర్చకు దారి తీస్తోంది. మధిర పట్టణం, నియోజకవర్గం లో రాజకీయ పరిపక్వత, ఆలోచన విధానాలు కలిగిన నాయకత్వం అన్ని పార్టీలలో మెండుగా ఉంటుంది. అయితే కొంతమంది నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం ద్వారా ప్రత్యేకంగా పార్టీకి వచ్చే లాభం కంటే సదరు నాయకుల ప్రయోజనాలు మాత్రమే నెరవేర్చుకునే అవకాశం ఉంటుందని ఇది ఓటు బ్యాంకు కు ఏ మేరకు ప్రయోజనం చేకూర్చే అవకాశం ఉండదని పలువురు రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు అభిప్రాయపడడం గమనార్హం. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా మధిర నియోజకవర్గం లో భట్టి విక్రమార్క గెలుపుతో అధికార పార్టీ హోదాను గడిచిన 18 ఏళ్లుగా కొనసాగిస్తూనే ఉంది. పార్టీలో ఉన్న నాయకత్వం పార్టీ అస్తిత్వానికి గెలుపు అవకాశాలకు చేస్తున్న కృషికి, ముఖ్యంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పై ఉన్న అభివృద్ధి నమ్మకం తో ప్రజలు మద్దతు ప్రకటిస్తూనే ఉన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికార హోదా తో ఉన్న నేపథ్యంలో యాదృచ్ఛికంగానే స్థానిక సంస్థల్లో మున్సిపాలిటీ పంచాయతీ ఎన్నికల్లో ఆధిపత్యాన్ని ఆధిక్యతను సొంతం చేసుకునే అవకాశాలు ఎక్కువే. ఇలాంటి పరిస్థితుల్లో కూడా పార్టీని నమ్ముకుని కష్టపడుతున్న శ్రేణులకు నాయకులకు ప్రాధాన్యతను కల్పిస్తూ ప్రజల్లో పార్టీని విస్తృతం చేసేందుకు చర్యలు చేపడితే బాగుంటుంది తప్ప కండవాలు కప్పి వైరివర్గంగా ఉన్న బిఆర్ఎస్ నాయకులను చేర్చుకోవడం వల్ల ద్వారా లాభం కంటే నష్టం ఎక్కువ ఉంటుందని పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులే అభిప్రాయపడటం గమనించాల్సిన విషయం.

# ఇగో రూపంలో వెంటాడిన మృత్యువు

### లారీ డ్రైవర్తో ఘర్షణ ఎదురెళ్లి ఆపే ప్రయత్నంలో ఢీకొట్టిన లారీ హత్యాయత్నంగా కేసు నమోదు చేసిన పోలీసులు

(మధిర ప్రభాతవార్త)

తాను ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో వెనక నుండి వస్తున్న లారీ డ్రైవర్ సైడ్ కోసం హారం కొట్టడాన్ని అవమానంగా భావించిన ఒక వ్యక్తి చివరకు లారీనీ వెంబడించి ఆపే ప్రయత్నంలో లారీ ఢీకొని మృత్యు ఒడిలోకి చేరుకున్న సంఘటన ఇది. మంగళవారం రాత్రి మండల పరిధిలోని కృష్ణాపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదానికి సంబంధించి విస్తు పోయే నిజాలు వెలుగుచూశాయి. కల్లూరు మండలం ఎర్ర బోయినపల్లి గ్రామానికి చెందిన కొలికపూడి సోమయ్య (32) అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై వైరా నుండి బోనకల్ మండలం రాపల్లి గ్గ్రామలో బంధువుల ఇంట్లో జరుగుతున్న వేడుకకు హాజరైనందుకు గాను ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు. ఈ క్రమంలో గొల్లపూడి ప్రాంతంలో ద్విచక్ర వాహనంపై ముందుగా వెళుతున్న ఇతను వెనక నుంచి వస్తున్న లారీ డ్రైవర్ సైడ్ కోసం రెండు మూడు సార్లు హారన్ కొట్టాడు. దీనిని అవమానంగా భావించిన మృతుడు లారీని ఆపి డ్రైవర్ తో వాదనకు దిగాడు. అక్కడి నుండి బయలుదేరి లారీ డ్రైవర్ వెళ్తున్న క్రమంలో ఆగ్రహానికి ఆవేదనకు లోనైన మృతుడు లారీని వెంబడిస్తూ సిరిపురం గ్రామంలో లారీని ఆపి డ్రైవర్ తో గొడవపడ్డాడు. ఈ క్రమంలో లారీ డ్రైవర్ ఒక అడుగు వెనకకు వేసి తప్పయింది వదిలేయ్ అన్న అని తన దారిలో తాను వెళ్ళిపోతుండగా, తిరిగి వేగంగా తన ద్విచక్ర వాహనంతో కృష్ణాపురం గ్రామ వద్దకు చేరుకొని బండిని రోడ్డు పక్కకు ఆపి నడిరోడ్డుపై నిలబడి లారీని ఆపేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో నిలుపుదల చేసిన డ్రైవర్ తో మృతుడు దుర్భాషణలు ఆడుతూ ఆవేశంలో లారీ డ్రైవర్ ని కర్రతో కొట్టేందుకు యత్నించినట్లు సమాచారం. లారీనీ ముందుకు తీసుకు వెళ్లే క్రమంలో ఎదురెల్లిన మృతుని ఢీకొట్టింది. దీంతో అక్కడికక్కడే తీవ్ర రక్తస్రావంతో మృతి చెందాడు. ప్రత్యక్ష సాక్షి సమాచారం మేరకు ప్రమాద సంఘటన విషయాన్ని తెలుసుకున్న రూరల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఢీ కొట్టి వెళ్లిపోయిన లారీ ఆచూకీ కనుక్కునేందుకు తమదైన రీతిలో చర్యలు చేపట్టారు. ప్రత్యక్ష సాక్షి ఇచ్చిన లారీ నెంబర్ ఆధారంగా సదరు లారీ ఎర్రుపాలెం మండలం ఇనగాలి గ్రామానికి చెందినదిగా, విజయవాడకు చెందిన రామిశెట్టి దుర్గారావు అనే డ్రైవర్ లారీలు నడుపుతున్నట్లుగా గుర్తించిన పోలీసులు జరిగిన సంఘటనపై వివరాలు సేకరించారు. దీంతో ప్రమాదానికి సంబంధించి మృతుడు వ్యవహరించిన తీరు అతను లారీ డ్రైవర్ పట్ల వ్యవహరించిన దురుసు ప్రవర్తన వెరసి తాను మృత్యు ఒడిలోకి పోయేందుకు తనకు తానుగానే ప్రమాదాన్ని కొనితెచ్చుకున్నట్లు వెల్లడైంది. ఈ ప్రమాదంలో మృతి చెందిన మృతుడు నిరుపేద కుటుంబానికి చెందిన వాడు కాగా, ఇతనికి భార్య ఇరువురు చిన్న పిల్లలు ఉన్నారని, ఇతను ఏదో పత్రికలో విలేకరిగా పనిచేసాడని ప్రస్తుతం ఖమ్మంలో స్పీచ్ తెరపిస్టుగా పనిచేస్తున్నాడని తెలిసింది. తొలుత ప్రత్యక్ష సాక్షుల నుండి బ్లుకోర్టు పెట్రోలింగ్ సిబ్బంది సేకరించిన సమాచారంతో కేసును దర్యాప్తు చేసిన రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి, విచారణ అనంతరం కేసును ప్రమాదవశాత్తు జరిగింది గా కాకుండా కావాలనే లారీ డ్రైవర్ ఢీకొట్టి వెళ్లిపోయినట్లు గుర్తించి కేసు నమోదు చేయగా, సీఐ డీ మధు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లక్ష్మీ భార్గవి తెలిపారు. ప్రమాదానికి కారకుడైన లారీ డ్రైవర్ పరారీలో ఉన్నట్లు ఆమె తెలిపారు.

# ప్రభుత్వ భూములు ఆక్రమించుకుంటే ఉపేక్షించేదే లేదు

చింతకాని నవంబర్ 14 ప్రభాతవార్త



ప్రభుత్వ భూములు ఆక్రమించుకొని వాటిని అనుభవిస్తే ఉపేక్షించేది లేదని ఎంతటి వారిపైనైనా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తాసిల్దార్ కూరపాటి అనంతరాజు హెచ్చరించారు మండల పరిధిలోని నాగులవంచ రైల్వే కాలనీ 134 సర్వే నెంబర్ ఉన్నటువంటి ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు ఆక్రమించుకొని సేద్యం చేసుకోవడమే కాకుండా ప్లాట్లు సైతం చేసుకొని అనుభవిస్తున్న పరిస్థితి లో సమాచారం తెలుసుకున్న తాసిల్దార్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు ఈ సందర్భంగా తాసిల్దార్ అనంతరాజు మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న... అట్టి భూమిలో పాట్లు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు అంతేకాకుండా ప్రభుత్వ భూములను తెలియకుండా వేరే వాళ్లకు అమ్మిన గాని .. కొనుగోలు చేసిన గాని నేరం అని అట్టి వారిపై చర్యలు తప్పవన్నారు ఎవరైతే ప్రభుత్వ భూములను ప్లాట్లు చేసుకున్నారో లేదా ఆక్రమించుకొన్నారో వెంటనే వారందరూ ఖాళీ చేయాలని లేని పక్షంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్వాధీనం చేసుకోవడం జరుగుతుందనీ ఆయన పేర్కొన్నారు..ఒకరేమో ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని సేద్యం చేసుకుంటూ వాటర్ ట్యాంక్ దగ్గర ఉన్నటువంటి మట్టిని సైతం తోడుస్తుంటే మరికొందరేమో అటువంటి భూమిని ఒక్కొక్కరు నాలుగు నుంచి ఐదు ప్లాట్లు వరకు ఆక్రమించుకొవడం ఏంటని తాసిల్దార్ అక్రమదారులపై ఫైర్ అయ్యారు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకంలో గ్రామం లో నిరుపేదలైనటువంటి వాళ్లకు ఇళ్ల స్థలాలు కేటాయించేందుకు ప్రభుత్వం ఎంతో సమూఖంగా ఉందని అలాంటప్పుడు నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కోసం ఇబ్బందులు పడే అవకాశం ఉందని దీన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ భూములను ఎవరు ఆక్రమించుకున్న ఖాళీ చేయాలని ఆయన తెలిపారు

## సహకార సంఘం వారోత్సవాలు ప్రారంభం

జూలూరుపాడు, నవంబర్ 14 - ప్రభాతవార్త:

సహకార సంఘం జెండా ఆవిష్కర ఙ71వ సహకార సంఘ వారోత్సవాలను గురువారం జూలూరుపాడులోని సహకార సంఘ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సహకార జెండాను సంఘ అధ్యక్షులు చీమలపాటి భిక్షం ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు కొమ్మినేని పాండురంగారావు మనుబోలు తిరు వెంగళరాజు చాపల మడుగు రామ్మూర్తి పాపిని వెంకయ్య రెడ్డి బోయిన రాము సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఫ్లెక్సీల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి : కమిషనర్

కొత్తగూడెం టౌన్, నవంబర్ 14 - ప్రభాతవార్త:

పట్టణంలో డివైడర్లు, ప్రధాన కూడళ్లలో అనుమతులు లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజల నుంచి ఫిర్యాదులు అందుతున్నాయని, ఇక నుంచి అనుమతులు తీసుకున్న వారు మాత్రమే ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ముందస్తు అనుమతులు తప్పని అని, వారికి మాత్రమే నిర్దిష్ట కాలానికి, సూచించిన ప్రాంతాల్లో ఫ్లెక్సీలు పెట్టుకోవడానికి అవకాశం ఉంటుందని, అనుమతి లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే జరిమానా విధిస్తామని అన్నారు.

## సీసీఐ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్డీఓ





తల్లాడ, నవంబర్ 14, ప్రభాతవార్త

రైతులు నాణ్యమైన పత్తి తీసుకువచ్చి ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధర పొందాలని కల్లూరు ఆర్డిఓ రాజేందర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. గురువారం సీసీఐ ఆధ్వర్యంలో కొనుగోలు చేస్తున్న కేంద్రానికి వెళ్ళి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు నాణ్యమైన పత్తిని మాత్రమే కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని, దళారుల్లా వచ్చి మద్దతు ధర పొందాలంటే మద్దతు ధర రాదని స్పష్టం చేశారు. తేమ శాతం 12 ఉంటేనే మద్దతు ధర లభిస్తుందని, అత్యాశతో తేమ శాతం ఎక్కువగా ఉంటే ప్రయోజనం ఉండదని స్పష్టం చేశారు. అసిస్టెంట్ సెక్రటరీ వి. వెంకటేశ్వర్లును ఎప్పటికప్పుడు తేమ శాతం పరిశీలించి, నాణ్యత ఉందా లేదా గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్లు ఎం. భాస్కర్, ఖాజా మొయినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## మట్టి తీస్తున్న జెసిపి, టిప్పర్‌ను సీజ్ చేసిన పోలీసులు



సత్తుపల్లి నవంబర్ 14 ప్రభాతవార్త

అనుమతి లేకుండా అక్రమంగా మట్టితోలకలు నిర్వహిస్తున్న అక్రమార్కులపై పోలీసులు కొరడా జులిపించారు సత్తుపల్లి మండలంలోని పూర్వ కొమ్మేపల్లి గ్రామ పరిసర ప్రాంతాల్లో గత కొన్ని రోజుల నుంచి అక్రమంగా మట్టి తవ్వకాలు నిర్వహిస్తున్నారని సమాచారంతో పోలీసులు అట్టి ప్రదేశానికి వెళ్లి ప్రదేశంలో మట్టి తీస్తున్న జెసిపిని ఒకటిప్పర్ను పోలీసులు స్వాధీనం చేసుకొని చీజ్ చేస్తుంది పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం రేజర్ల గ్రామానికి చెందిన గొర్ల నవీన్ రెడ్డి గి చెందిన జెసిబి ఒక టిప్పర్ ఈ మట్టితోలకాలు అనుమతులు లేకుండా తోలుతున్నారని సమాచారం అందటంతో సిఐ టి కిరణ్ తన సిబ్బందితో వెళ్లి జెసిబి టిప్పర్ను స్వాధీనం చేసుకొని సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ కిరణ్ తెలిపారు

## నేటి బాలలే రేపటి మంచి పౌరులుగా ఎదగాలి

చింతకాని నవంబర్ 14 (ప్రభాతవార్త)





నేటి బాలలే భవిష్యత్తు సమాజానికి దిక్సూచి అని శ్రీ గ్లోబల్ హైస్కూల్ డైరెక్టర్ ఇనుకుల్లా దివాకర్ రెడ్డి తెలిపారు మండల పరిధిలోని ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాలలో బాలల దినోత్సవం వేడుకలను ఘనంగా గురువారం నిర్వహించారు... నాగులవాంఛ శ్రీ గ్లోబల్ హైస్కూల్ లో చిల్డ్రన్స్ డే వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి ..ఈ సందర్భంగా హైస్కూల్ డైరెక్టర్ ఇ నుకుల్ల దివాకర్ రెడ్డి మాట్లాడుతూ బాలల దినోత్సవ ప్రాముఖ్యత, నెహ్రూ కి పిల్లలంటే ఎనలేని ప్రేమ అన్నారు...నేటి బాలలే రేపటి మంచి పౌరులుగా ఎదగాలని సందేశం ఇచ్చారు...బాలల దినోత్సవం సందర్భంగా పిల్లలకు క్రీడలు నిర్వహించి, సాంస్కృతిక కార్యక్రమాలు, క్విజ్,ఉపన్యాస, వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించి, మొక్కలు నాటారు ఈ హై స్కూల్లో నిర్వహించిన విద్యార్థుల విద్య బోధన పలువురిని ఆకట్టుకున్నాది ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ వాహిని రెడ్డి , ప్రిన్సిపాల్ తన్నీరు రామారావు , వైస్ ప్రిన్సిపాల్ చేపలమడుగు తిరుపతి రావు ,ఇన్చార్జి వేల్పుల కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు , ఉపాధ్యాయనీయులు తదితరులు పాల్గొన్నారు.

## స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ లో బాలల దినోత్సవం

పాల్వంచ టౌన్, నవంబర్ 14 - ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మార్కెట్ ఏరియాలో గల స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ లో గురువారం నాడు బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కరస్పాండెంట్ జి భాస్కరరావు, ప్రిన్సిపాల్ జి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బాల్యం భగవంతుడు ఇచ్చిన అమూల్యమైన వరమని, బాలల పసి మనసులు పూల తోటలో అప్పుడే పరిమళించిన పువ్వులని పేర్కొన్నారు. వ్యాసరచన,డ్రాయింగ్ మరియు ఆటల పోటీలలో విజేతలకు బహుమతులను ప్రధానం చేసినారు. ఈ కార్యక్రమంలో జీ రమాదేవి,కె. మహేశ్వరి, ఝాన్సీ, ప్రశాంతి,స్వాతి,గీత, లక్ష్మి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

-

వార్త CLASSIFIEDS

LOST AND FOUND

★ Property Documents No: 11394 / 2012 has been lost in Feb / 2022, while travelling in auto to bus stand, I'm unable to trace it. If any one found please contact 9347332288.

(Ro.No.31020)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# భగవాన్ పెర్సా ముండ జయంతి వేడుకలను విజయవంతం చేయండి

## -ట్రైకార్ జీఎం శంకర్రావు

*భద్రాచలం, ప్రభాతవార్త :*
పిఎంధర్తీ ఆభా భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి వేడుకలు గిరిజన గౌరవ దినోత్సవ సమారోహము కార్యక్రమాన్ని పురస్కరించుకొని పీఎం ధార్తి ఆభజన్ జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ పథకం ప్రవేశపెడుతున్నందున ఐటిడిఏ యూనిట్ అధికారులు విజయవంతం అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారికి అప్పగించిన పనులు సక్రమంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ట్రైకార్ జీఎం మరియు కార్యక్రమం స్పెషల్ ఆఫీసర్ శంకర్రావు ఐటీడీఏ యూనిటీ అధికారులను ఆదేశించారు. గురువారం ఐటిడిఏ సమావేశం మందిరంలో శుక్రవారం జరిగే ధర్తీ ఆభా భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి వేడుకలు గిరిజన గౌరవ దినోత్సవ సమారోహము కార్యక్రమానికి సంబంధించిన ముందస్తు ఏర్పాట్లపై ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆదివాసి గిరిజన గ్రామాలలోని గిరిజన సంక్షేమం అభివృద్ధి కొరకు వివిధ రకాల పథకాలు ముఖ్యంగా కొండ రెడ్ల గిరిజనుల కొరకు అనేక రకాల పథకాలు ప్రవేశపెట్టిందని, దానిలో భాగంగా ధర్తీ ఆభ భగవాన్ పెర్సా ముండ 150 వ జయంతి వేడుకలు పురస్కరించుకొని పీఎం ధాత్రి అభజాన్జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ పథకం ప్రవేశపెట్టిందని ఆయన అన్నారు. ఈ ఈ పథకాన్ని ఉద్దేశించి భారత ప్రధాని వర్చువల్ ద్వారా ప్రసంగిస్తారని, ఈ కార్యక్రమానికి వచ్చే అతిథుల నుండి మొదలుకొని గిరిజన ప్రజల వరకు విద్యార్థిని విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని రకాల వసతి సౌకర్యాలతో పాటు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వివిధ రకాల సంక్షేమ పథకాల గురించి చాయ చిత్ర ప్రదర్శనశాలలు, ఎంఎస్ఎంఈ యూనిట్ మరియు జిసిసి స్టాల్ ఆదివాసి గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలకు సంబంధించి విద్యార్థిని విద్యార్థుల చేత కల్చరల్ ప్రోగ్రామ్స్ ఏర్పాట్లు, వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ప్రత్యేక మెడికల్ క్యాంపు, ఆశ్రమ పాఠశాల, ఈఎంఆర్ఎస్ పాఠశాలల నుండి విద్యార్థినిలను ఎస్‌హెచ్‌జి మహిళలు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనేలా సంబంధిత అధికారులు చూడాలని అన్నారు. అలాగే లబ్ధిదారులకు ఎంఎస్ఎంఈ యూనిట్ ద్వారా మంజూరైన వివిధ పథకాలు అందించడానికి లబ్ధిదారులను గుర్తించి వారికి అందజేసే విధంగా ఏర్పాట్లు చేయాలని, పివిటిజి గిరిజనులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టిన పథకాలు నేరుగా వారికి అందించడానికి వివిధ రకాల కార్డులు అందించాలని అన్నారు. అలాగే ప్రతి గ్రామపంచాయతీలలో ప్రత్యేక గ్రామసభలు ఏర్పాటు చేసి గ్రామ అభివృద్ధి కొరకు చర్చించిన విషయాలను అందరి సమక్షంలో తీర్మానం చేయించి సంబంధిత ప్రతిపాదనలను జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి పంపే విధంగా అధికారులు కృషి చేయాలని ఆయన అన్నారు. యూనిట్ అధికారులు సిబ్బంది ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుని కార్యక్రమం దిగ్విజయంగా జరిగేలా చూడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిఐఓ సుశీల్, ఏవో రాంబాబు, డి టిఆర్ఓఎఫ్ఆర్ లక్ష్మినారాయణ, జిసిడిఓ అలివేలు మంగతాయారు, పివిటిజి అధికారి మనిధర్, ఏపిఎం జగదీష్, ఏడీఎంహెచ్వో చైతన్య, డీఎస్ఓ ప్రభాకర్ రావు, ఏపీవో పవర్ ఏఈ మునీర్ పాషా, మేనేజర్ ఆదినారాయణ, గురుకులం, డిడి ట్రైబల్ వెల్ఫేర్ పర్యవేక్షకులు నరేందర్, ప్రమీల భాయ్ తదితరులు పాల్గొన్నారు.





# నవంబర్ 20 నుండి పియంహెచ్ వర్కర్ల నిరవధిక సమ్మె

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*
నవంబర్ 20వ తేదీ నుండి పిఎంహెచ్ హాస్టల్ అవుట్ సోర్సింగ్ వర్కర్ల నిరవధిక సమ్మె జరుగుతుందని తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు హాస్టల్ డైలీ వేజ్, ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షుడు కే.బ్రహ్మాచారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పెండింగ్ వేతనాల కోసం 8 రోజులుగా ఐటిడిఏ వద్ద రిలే నిరాహార దీక్షలు నిర్వహించినప్పటికీ ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందన రాలేదని పేర్కొన్నారు. జిల్లాలోని ముగ్గురు గిరిజన ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు అందజేసి వేతనాల సమస్య పరిష్కారానికి మంత్రితో మాట్లాడాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని విన్నవించినప్పటికి వారు సైతం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారని విమర్శించారు. ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచడానికి సమ్మె తప్ప మరొక మార్గం లేదని అందుకే 20వ తేదీ నుంచి సమ్మె చేయాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు కార్మికులు ఐటిడిఏ డిప్యూటీ డైరెక్టర్ మనెమ్మకు సమ్మెనోటీస్ అందజేశారని, 8వ రోజు దీక్షల సందర్భంగా ఐటీడీఏ ముందు ఖాళీ కంచాలతో ధర్నా నిర్వహించినట్లు తెలిపారు. 20 నుండి జరిగే సమ్మెకు జిల్లాలోని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు ,ఆదివాసి సంఘాలు, విద్యార్థి ,యువజన సంఘాలు మద్దతు తెలియజేయడంతో పాటు అండగా నిలవాలని సిఐటియు విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు నకరికంటి నాగరాజు, హాస్టల్ వర్కర్స్ యూనియన్ నాయకులు రామ, అన్వర్, జయ. తిరుపతమ్మ, శీను, స్వరూప,లక్ష్మి ,భద్రమ్మ ,మున్నా, శ్యామల తదితరులు పాల్గొన్నారు.




# బ్రిలియంట్ లో అంబరాన్నంటిన బాలల సంబరాలు

### -హోరాహోరీగా జరిగిన క్రీడలు

### -గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేసిన బీఎన్ఆర్

### -ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

*సారపాక, ప్రభాతవార్త :*
బూర్గంపహాడ్ మండలంలోని సారపాకలో గల బ్రిలియంట్ విద్యాసంస్థల నందు గురువారం చాచా నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా విద్యా సంస్థల చైర్మన్ ఉత్తమ గురు బ్రహ్మ అవార్డు గ్రహీత బి.యన్.ఆర్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. బాలల దినోత్సవ సందర్భంగా బాపూజీ, నేతాజీ ,రవీంద్రనాథ్ ఠాగూర్ టీముల మధ్య విద్యార్థులకు గత నాలుగు రోజులుగా హోరా హోరీగా ఆటలు పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. దాదాపు 9 విభాగాలలో ఈ పోటీలను నిర్వహించడం జరిగింది. సీనియర్ ఖోఖో విభాగంలో విన్నర్స్ గా నేతాజీ టీం గెలుపొందగా, బాపూజీ టీం రన్నర్స్ గా గెలిచారు. కబడ్డీ విభాగంలో నేతాజీ టీం వినర్స్‌గా గెలుపొందగా ,రవీంద్ర నాథ్ ఠాగూర్ టీ రన్నర్స్‌గా నిలిచారు. బాయ్స్ కోకో విభాగంలో రవీంద్ర నాథ్ ఠాగూర్ టీం విన్నర్‌గా గెలుపొందగా, నేతాజీ టీం రన్నర్స్ గా గెలుపొందారు. జూనియర్, సీనియర్ విభాగంలో కూడా విద్యార్థులు ఖోఖో, కబడ్డి, స్కిప్పింగ్, లెమన్ అండ్ స్పూన్, వ్యాస రచన డిబెట్, చెస్ టోర్నమెంట్, డ్రాయింగ్, క్విజ్ కంపిటేషన్, సాంగ్స్ కాంపిటేషన్ లలో కూడా విద్యార్థులు తమ సత్తాను చాటి పోటా పోటీగా తమ టీంలను ప్రథమ ద్వితీయ స్థానాల్లో నిలిపారు. ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ కిడ్స్ వివిధ ఫ్యాన్సీ గెటప్‌లతో, నృత్యాలతో చూపురులను ఆకట్టుకునేలా ఎంతో ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఎన్ ఆర్ మాట్లాడుతూ .... ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో అంతర్గత స్థామర్ధ్యాల ను పెంపొందించి వారిలో ప్రతిభను గుర్తించడానికి ఎంతగానో క్రీడలు దోహదపడతాయన్నారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులని బీఎన్ఆర్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ మిస్సెస్ స్వర్ణ కుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.






# సమాజాభివృద్ధికి నాలుగో స్థంభంలా క్రియాశీలక పాత్ర పోషిస్తాం

### -ప్రెస్ క్లబ్ ఆఫ్ భద్రాచలం నూతన కార్యవర్గం ఎన్నిక

*భద్రాచలంటౌన్, నవంబర్ 13, ప్రభాతవార్త :*
సమాజాభివృద్ధికి నాలుగో స్థంభంలా క్రియాశీలక పాత్ర పోషిస్తామని ప్రెస్ క్లబ్ ఆఫ్ భద్రాచలం నూతన అధ్యక్షుడు బి.వి.రమణా రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమరౌతు శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని



రాఘవ నిలయం ( రెడ్డి సత్రం) లో ప్రెస్ క్లబ్ అఫ్ భద్రాచలం సర్వసభ్య సమావేశం జరిగింది. క్లబ్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు జరిగిన కార్యకలాపాలు గురించి చర్చించారు. క్లబ్ అభివృద్ధికి, విలేకరుల సంక్షేమం గురించి పలు తీర్మానాలు ఆమోదించారు. అనంతరం 11 మంది తో నూతన కార్యవర్గంను ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ... ప్రజలకు, ప్రభుత్వానికి వారధిలా పనిచేస్తామని, అవినీతిని ఎండగట్టి సమాజ హితం కోసం పాటుపడతామని అన్నారు. ప్రెస్ క్లబ్ దిన దినాభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ప్రెస్‌క్లబ్‌లోని సభ్యులకు అండగా అన్నివేళలా అందుబాటులో ఉంటామని తెలిపారు. అనంతరం మాజీ కార్యవర్గ సభ్యులను శాలువాతో సత్కరించారు.

**-ప్రెస్ క్లబ్ భద్రాద్రి నూతన కార్యవర్గం ఎంపిక**

నూతనంగా ఎన్నికైన కార్యవర్గంలో అధ్యక్షులుగా బి.వి.రమణారెడ్డి, ఉపాధ్యక్షులుగా సోముల గిరిప్రసాద్,ప్రధాన కార్యదర్శిగా సోమరౌతు శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శిగా దుద్దుకూరి జ్ఞానయ్య, కోశాధికారిగా వై.దుర్గా ప్రసాద్‌రెడ్డి ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా యర్రంశెట్టి కృష్ణ, సొల్లేటి శ్రీశ్రీ, రాజా కిరణ్, భూక్య రంజిత్, దిలీప్‌కుమార్,కాటా సత్యం ఎన్నికయ్యారు. క్లబ్ నిర్వహణ, అభివృద్ధికి గాను జాగు వెంకటరత్నం, కోడూరి సత్యనారాయణ, తోకల నాగేశ్వరరావులను క్లబ్ గౌరవ సలహాదారులుగా నియమించారు.అదేవిధంగా ప్రెస్‌క్లబ్ ఆఫ్ భద్రాచలం ఎలక్ట్రానిక్ మీడియా కన్వీనర్‌గా పోకల శ్రీనివాస్‌ను ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ముబగాపు ఆనంద్ కుమార్, పిల్లి రాజు, సత్యానంద్, దుర్గారెడ్డి, చైతన్య, వెంకట్,జగన్,ప్రదీప్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# విద్యా సంస్థల సమీపంలో రోడ్డు ప్రమాదాలను అరికట్టాలి

### -రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*
విద్యాసంస్థల సమీపంలో రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా బారికాడ్లు ఏర్పాటు చేసి తగు రక్షణ చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య సూచించారు. గురువారం ఆయన భద్రాచలం పట్టణంలోని నన్నపనేని మోహన్ జడ్పీ స్కూల్, శ్రీ చైతన్య స్కూల్ సమీప రహదారిని భద్రాచలం సిఐ సంజీవరావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ సంజీవరావుకు పలు సూచనలు సలహాలు చేశారు. స్కూల్స్ విడిచి పెట్టే సమయంలో ఇసుక లారీలను ఆంధ్రప్రదేశ్ సరిహద్దు వద్ద ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గతంలో పలు పాఠశాలల సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదాల గురించి వివరించారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ట్రాఫిక్ పోలీసులు నిత్యం పహారాకాయాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు తగు జాగ్రత్తలు చేపట్టాలని కోరారు. ప్రమాద రహిత భద్రాచల పుణ్యక్షేత్రంగా టెంపుల్ సిటీని తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా ను ఆపేదే లేదు అంటున్న ఇసుక మాఫియా







చంద్రుగొండ ప్రభాతవార్త

మండలంలోని అక్రమ ఇసుక రవాణాను ఆపేది లేదు అంటున్న ఇసుక మాఫియా. ఎన్ని విమర్శలు వచ్చిన మమ్మల్ని ఆపే అధికారులే లేరు అంటూ సవాల్ విసురుతు న్న ఇసుక మాఫియా. బహిరంగంగానే అందవలసిన అధికారులకు ముడుపులు నేరుగానే అందిస్తున్నాము మాకు వారి. అండదండలు పుష్కలంగా ఉన్నాయి కాబట్టే గురువారం ఇసుక మాఫియా పై కథనం వెలువడిన గురువారం పట్టపగలే మండలములో ఉన్న వాగులాల్లో ట్రాక్టర్ లోనికి ఇసుక లోడింగ్ చేస్తున్నాము అంటూ. మాఫియా మాట్లాడుకోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది మండలంలోని వాగుల్లో ఎక్కడబడితే అక్కడ పట్ట పగలే . ఇసుకను లోడ్ చేస్తూ ఎదేచ్చగా రవాణా చేస్తూ ఒక్కో ట్రాక్టర్ కు మూడు వేల నుండి నాలుగు వేల వరకు విక్రయిస్తూ రోజులో రాత్రి .పగలు సగటున . ఒక్కో ట్రాక్టర్ 10 నుండి 15 ట్రిప్పులు వేస్తున్నట్లు మాఫియా మాటల్లోనే బయటికి వస్తున్న నిజాలు అంటే రోజుకి 30 నుండి 40 వేల రూపాయల మధ్యలో మాఫియా సంపాదిస్తున్నారు ఈ తరహాలో నెలకు ఎన్ని లక్షల లో ఇసుక మాఫియా సంపాదిస్తున్నారు ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు అనుకుంటా.... ఇంత జరుగుతుందంటే కచ్చితంగా అధికారులు తీసుకున్న ముడుపులల్లో నుండి పై స్థాయి అధికారులు కూడా చేరుతున్నాయి అనే ఆరోపణలు మండలంలో బలంగానే వినబడుతున్నాయి ఇప్పటికైనా ఎస్పి స్థాయి అధికారి మండలం పై ప్రత్యేక దృష్టి సారించి ఇసుక మాఫియాను అరికట్టాలని మండల ప్రజలు కోరుచున్నారు

## సాంప్రదాయ వస్త్రాలతో బాలల దినోత్సవం



ఆళ్లపల్లి నవంబర్ 14 పభాతవార్త

మండల కేంద్రంలో చాచా నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని బాలల దినోత్సవం వేడుక గురువారం మైలారం ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జోగా రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు సాంప్రదాయ వస్త్రధారణతో ఉపాధ్యాయుల వలే విద్యార్థులు విద్యార్థునులు ఉపాధ్యాయుల వలె దుస్తులు ధరించి వివిధ తరగతులలో సంబంధించిన విద్యార్థులకు హాజరు తీసుకొని పాఠాలు బోధించి విద్యార్థుల అనుమానాలను నివృత్తి చేయడం వ్యాయామాలు తరగతులు నిర్వహించడం తోపాటు పాఠశాల రోజు వారి కార్యక్రమాలను నిర్వహించారు బాలల దినోత్సవం మైలారం పాఠశాలలో పాఠశాల ఆవారాణం విద్యార్థులు ఆనందోత్సవాలతో ఎంతో కోలాహాలంగా మార్చాయి విద్యార్థులు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా ఇంత ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని అన్నారు. విద్యార్థుల బోధన పట్ల ఉపాధ్యాయ వృత్తి పట్ల పలువురికి ఆశ్చర్యానికి గురిచేసింది విద్యార్థుల అవగాహన సామర్థం పెరుగుతుందని ప్రధానోపాధ్యాయులు జోగ రాంబాబు అన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు జి కుమార్ రాజా తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే జారెకు సిపిఐ వినతి



ములకలపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త:

వైఎస్ఆర్‌నగర్ గ్రామానికి వీధిదీపాలు, కరెంట్ మీటర్‌లు ఇప్పించాలని కోరుతూ సిపిఐ మండల కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్, శాఖా కార్యదర్శి గంట వీరరాఘవులు ఆధ్వర్యంలో అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు వినతిపత్రం అందజేశారు. మండలంలోని వైఎస్ఆర్ నగర్‌లో నిర్మించిన నూతన ఆరోగ్య ఉప కేంద్రాన్ని ప్రారంభించుటకు వచ్చిన ఎమ్మెల్యేను కలిసి శాలువాతో సత్కరించారు. ఈ క్రమంలో గ్రామ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. గ్రామంలో గత 14ఏళ్ళుగా ఎస్సీలు, బిసిలు 30 కుటుంబాల వారు నివశిస్తున్నారని అక్కడ వీధిలైట్‌లు, కరెంట్ మీటర్‌ల కొరకు, ఇంటినెంబర్‌లు, అంతర్గత రోడ్లు ఏర్పాటు చేయాలని కోరారు. స్పందించిన ఎమె మ్మెల్యే ప్రజలకు సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించడంతో గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంట పెంటమ్మ, కందిమల్ల నాగరాజు, దొందేటి దుర్గమ్మ, గుండాల వెంకటలక్ష్మి, బత్తుల మారతమ్మ, సాదు అలివేలు, గంటా గోపకర్ణ, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఎమ్మెల్యే జారె విస్తృత పర్యటన




ములకలపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త:

అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ గురువారం ములకలపల్లి మండలంలో ముమ్మర పర్యటన చేశారు. ఈ క్రమంలో మండలంలోని పాతగంగారం గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకలలో ఎమ్మెలే య్ జారె పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు ఆయన బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జారె మాట్లాడుతూ ఇకమీదట నిర్మించబోయే అంగన్‌వాడీ కేంద్రాలు అన్ని వసతులు, సౌకర్యాలతో విద్యార్థులకు ఆకర్షణీయంగా ఉండేందుకు గాను ఆధునిక టెక్నాలజీతో అంగన్‌వాడీ సెంటర్‌లను నిర్మించనున్నట్లు తెలిపారు. అనంతరం వైఎస ఆర్‌నగర్‌లో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని ప్రారంభించి మెరుగైన వైద్యం అందించాలని, వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. మంగపేట మార్కెట్‌యార్డు వద్ద ప్రభుత్వ వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం ముఖ్యమంత్ర సహాయ నిధి చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. మూకమామిడి మంగళిగుట్ట గ్రామాలలో కోంద్రు శివాజీ, మడకం వెంకటరత్నం అనే దివ్యాంగులకు ప్రభుత్వం ద్వారా మంజూరైన రూ.1లక్ష విలువైన రెండు చెక్కులను అందించారు. తిమ్మంపేట గ్రామంలో వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె ప్రత్యేక పూజలు చేశారు. తిమ్మంపేట ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించి అధికారుల ద్వారా సమాచారం సేకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పలు శాఖల అధికారులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఏరియాలో కంపెనీ స్థాయి కల్చరల్ మీట్

రుద్రంపూర్, నవంబర్ 14 - ప్రభాతవార్త:

కంపెనీ లెవెల్ కల్చరల్ మీట్ ను కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ప్రారంబించారు. కొత్తగూడెం ఏరియాలో 2024- 25 సంవత్సరంనకు డబ్ల్యూపీఎస్ అండ్ జీఏ లో భాగంగా కొత్తగూడెం ఏరియాలోని ఆర్.సి.ఓ.ఏ క్లబ్, రుద్రంపూర్ నందు సింగరేణి కంపెనీ లెవెల్ కల్చరల్ మీట్ తేదీ.14.11.2024 మరియు 15.11.2024 న నిర్వహించడంలో భాగంగా ఈరోజు కంపెనీ లెవెల్ కల్చరల్ మీట్ ప్రారంభోత్సవ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా జిఎం గారు పాల్గొని ప్రారంభించడం జరిగింది. వారు యూనియన్ ప్రతినిధులు మరియు సంబంధిత అధికారులు, స్పోర్ట్స్ సూపర్వైజర్ మరియు ఆర్గనైజర్స్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసినారు. కంపెనీ మనకు ఇచ్చిన ఈ అవకాశాలను సద్వినియోగపరుచు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం గారితో పాటు ఎస్ఓటు జి ఎం జి.వి.కోటిరెడ్డి, డీజీఎం (పర్సనల్) బి.శివ కేశవరావు, కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జై గట్టయ్య, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, సీఎంఓఏఐ జనరల్ సెక్రెటరీ ఎ. ఉపేంద్ర బాబు, హానర్బుల్ సెక్రెటరీ ఎం.శ్రావణ్ కుమార్, స్పోర్ట్స్ మేనేజర్ టి శ్రీనివాస్, జడ్జెస్ ఎన్.సి.హెచ్ ఆచార్య, ఉషా మాధవి, శాంతి శ్రీ, కొత్తగూడెం ఏరియా స్పోర్ట్స్ కోఆర్డినేటర్ జే.రాంబాబు, స్పోర్ట్స్ సూపర్వైజర్ పాస్ నైట్, జనరల్ కెప్టెన్ కె.నాగమోహన్, స్పోర్ట్స్ మెంబర్ సిహెచ్ సాగర్,




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## కలెక్టర్ పై దాడి ఘటనకు నిరసన

నచంద్రుగొండ ప్రభాతవార్త

కొడంగల్లు లోనే దుద్యాల మండలం లగచర్ల లో కలెక్టర్ పై దాడిని నిరసిస్తూ చంద్రుగొండ తాసిల్దార్ కార్యాలయం ఎదుట గురువారం నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలోని మండల స్పెషల్ ఆఫీసర్ సంజీవరావు తాసిల్దార్ సంధ్యారాణి ఎంపీడీవో బయ్యారపు అశోక్ డిప్యూటీ తాసిల్దార్ ప్రసన్న మరియు కార్యాలయం ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

## స్వాతి హత్య కేసులో ఇద్దరు నిందితులు రిమాండ్



జూలూరుపాడు ప్రభాతవార్త:

మండల పరిధిలోని మాచినేని పెట్ తండాలో జరిగిన స్వాతి హత్య కేసులో ఇద్దరు నిందితులను గురువారం డిమాండ్ చేసినట్లు డి.ఎస్.పి అబ్దుల్ రహమాన్ పేర్కొన్నారు, దానికి పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హత్య కేసులో నిందితులైన బానోతు భద్రం బానోత్ సరోజలను ఇద్దరినీ రిమాండ్ కి తరలించినట్లు అని తెలిపారు సమావేశంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఎస్ఐ రానా ప్రతాప్ లు ఉన్నారు

## బాలల దినోత్సవం వేడుకలు

చంద్రుగొండ ప్రభాతవార్త






మండలంలో మద్దుకూరు గ్రామంలో గో ఇండియా ట్రస్ట్ ద్వారా గత సంవత్సరం నుండి ప్రతిరోజు సాయంకాలం ఉచితంగా ట్యూషన్ మరియు భోజనమును 50 మంది పిల్లలకు అందిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం బాలల దినోత్సవం సందర్భంగా పిల్లలు(బాల బాలికలు) చదువుతోపాటు ఆటపాటలు కూడా కలిగి ఉంటే పిల్లలు మానసికంగాను శారీరకంగానూ దృఢంగా ఉంటారు అనే ఉద్దేశ్యంతో రన్నింగ్, లాంగ్ జంప్, కబడ్డీ, షిప్పింగ్, మొదలైన ఆటలు ఆడించడం జరిగింది. విజేతులకు బహుమతులు అందించడానికి ముఖ్య అతిథిగా ఆహ్వానింపబడిన చంద్రుగొండ ఎస్సై జి స్వప్న గారి చేతుల మీదగా బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్సై జి స్వప్న గారు ఎంత మంచి కార్యక్రమాన్ని జరిపిస్తున్న గో ఇండియా ట్రస్ట్ వారికి ప్రత్యేకమైన అభినందనలు తెలుపుచున్నాను. ఈ గ్రామ పిల్లల మంచి భవిష్యత్తు కోసం ఎంతో పాటుపడుతున్న రామకృష్ణ, కృష్ణవేణి దంపతులను అభినందించారు. పిల్లలను ఉద్దేశించి జవహర్ లాల్ నెహ్రూ గారి పుట్టినరోజు బాలల దినోత్సవం గా మనం జరుపుకుంటున్నాము. నేటి బాలలే రేపటి పౌరులు అని వారు తెలిపారు.

## మొక్కలు నాటిన శంషాబాద్ ఎయిర్‌పోర్టు జీఎం

పాల్వంచ టౌన్, నవంబర్ 14 - ప్రభాతవార్త:

కిన్నెరసాని ప్రభుత్వ క్రీడల మోడల్ స్కూల్ లో శంషాబాద్ ఎయిర్పోర్టులో జనరల్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న గంగావత్ వెంకన్న గారితో కలిసి పాఠశాల ఆవరణంలో మొక్కను నాటిన ప్రకృతి ప్రేమికుడు మూడ్ విశ్వామిత్ర చౌహాన్ మొక్కలు నాటిన వారిలో పాఠశాల హెడ్మాస్టర్ ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.

# గ్రంథాలయాలు ప్రత్యక్ష దేవాలయాలు

కొత్తగూడెం ఎడ్యుకేషన్, - ప్రభాతవార్త: గ్రంథాలయాలు ప్రత్యక్ష దేవాలయాలని, ఆ దేవాలయాలపై ఆధారపడి చదువులు సాగించిన వారి జీవితాలు సుసంధరమయంగా ఉంటాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అభిప్రాయపడ్డారు. గురువారం స్థానిక జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథిగా విచ్చేసిన ఆయన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి సరస్వతి మాత, గ్రంథాలయాల పితామహుడు ఎస్ఆర్ రంగరాజన్, చాచా నెహ్రూ చిత్రపటాలకు పూల మాలలు వేశారు. అనంతరం మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞానభాండా గారాలని చెప్పారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని వారోత్సవాలు జరిపించుకోవడం అభినందనీయమని అన్నారు. వారం రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమం ఉత్సాహ భరితమైన, ఆహ్లాదకరమైన వాతావరణంలో కొనసాగాలని సూచించారు. ఈ కార్యక్రమానికి వివిధ పాఠశాలల నుండి పెద్ద ఎత్తు నవిద్యార్థులు



హాజరు కావడం అభినందనీయమని, వారంతా పుస్తకాల విలువను తెలుసుకోవాలని, పుస్తక పఠనం ద్వారా జీవన విధానం, బ్రతుకు చిత్రం మారుతుందని చెప్పారు. చదువొక్కటే మనిషి మనుగడను మార్పు చేస్తుందని తెలిపారు. పుస్తకాల్లోని తెల్లని కాగితాల్లో ఉండే అక్షరాలను సాధారణంగా లెక్క పెట్టక, ఆకాశంలోని నక్షత్రాల వంటి వెలుగు చుక్కలుగా చూడాలని, ఆ అక్షర నక్షత్రాలే తలరాతలను మార్చి జీవితాలను వెలిగిస్తాయన్నారు. చిరిగిన చొక్కా అయినా తొడుక్కో గానీ ఓ మంచి పుస్తకం చదవడం వదులుకోవద్దని భావించాలని చెప్పారు. వారోత్సవాలను పురస్కరించుకుని పలు కార్యక్రమాలు రూపకల్పన చేశారని, వాటిని తూచా తప్పకుండా నిర్వహించి చిన్నారుల్లో ఉన్న సృజనాత్మక శక్తిని వెలికితీసి ప్రోత్సహించాలని, తద్వారా వారిలోని మేధాశక్తి పెంపొంది దేశానికి ఉపయోగపడటమే కాకుండా, సమాజ జాగృతి వరుస్తారని తెలిపారు. పిల్లలు చదువుల్లో పోటీ తత్వం, ఆలోచన శక్తి పెరిగే విధంగా మార్పు తెచ్చేందుకు ఈ వేదిక ద్వారా ప్రయత్నించాలని సూచించారు. వారోత్సవాల నిర్వహణ ఏర్పాట్లు మంచిగా ఉన్నాయని, వేదికతో పాటు వీక్షకులకు అనువైన వాతావరణాన్ని కల్పించేందుకు సిబ్బంది కృషి చేయడం అభినందనీయం అన్నారు. అనంతరం వివిధ పాఠశాలల నుండి వచ్చిన చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనను చూసిన కలెక్టర్ వారిని అభినందిస్తూ ఆటోగ్రాఫ్ ఇచ్చారు. అంతా చక్కగా చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. నూతనంగా నిర్మించిన గ్రంథాలయాన్ని త్వరలో అందుబాటులోకి తీసుకొస్తామని, అన్ని మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషాంజన స్వామి, గ్రంథాలయ ఆఫీస్ ఇంచార్జ్ ఎం నవీన్ కుమార్, గ్రంథ పాలకురాలు జి మణి మృదుల, జిల్లాలోని గ్రంథపాలకులు మధు బాబు, వంశీ, జానీ, వాణి, రుక్మిణి,గీత తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల్లో సృజనాత్మకతను వెలికి తీయాలి

కొత్తగూడెం కలెక్టరేట్, ప్రభాతవార్త: పిల్లల్లో సృజనాత్మకతను వెలికి తీయాలని జిల్లా కలెక్టర్ వి.పాటిల్ అన్నారు. గురువారం ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరంలో మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మిషన్ వాత్సల్య పథకం, బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా జ్యోతి ప్రజ్వలం చేసి, జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ ఈ బాలల దినోత్సవం పిల్లలను ఉత్సాహపరచడానికి, వారిని గౌరవించటానికి అంకితం చేసిన రోజు. పిల్లలను ఎంతో ప్రేమించే పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జ్ఞాపకార్థం ఈ బాలల దినోత్సవం మనమందరం వైభవంగా నిర్వహించుకుంటున్నాం అన్నారు. ఈ ప్రత్యేకమైన రోజున ప్రతి పిల్లలకు ప్రేమ, గౌరవం, వారు భవిష్యత్తులో ఎదగడానికి అవకాశాలు ఇవ్వాలని,వారి కలలను నిజం చేసేందుకు పెద్దలుగా మన వంతు సాయాన్ని చేయాలని,బాలల దినోత్సవం కేవలం ఒక వేడుక మాత్రమే కాదని,సమాజంలో పిల్లల ప్రాముఖ్యతను చెప్పే సందర్భమని,ఈ దేశ భవిష్యత్తు పిల్లలు మీదే ఆధారపడివుందని ఆయన అన్నారు.పిల్లలు వేరే వారితో పోల్చుకోకూడదని, ప్రతి పిల్లల్లో ఏదో ఒక నైపుణ్యం ఉంటుందని, వాటిని గుర్తించి ఆయా



రంగాలలో అభివృద్ధి చెందటానికి తగిన సౌకర్యాలు కల్పించాలని అన్నారు. పిల్లల్లో సృజనాత్మకతను తల్లిదండ్రులు వెలికి తీయాలని అన్నారు. మన జిల్లాలో ఎంతో నైపుణ్యం కలిగిన పిల్లలు ఉన్నారని, ఈమధ్య ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నిర్వహించిన ఆటల పోటీల్లో ఐటీడీఏ వారు ఛాంపియన్ ట్రోఫీని గెలుచుకున్నారని, వారిని చూసినప్పుడు నాలో ఎంతో ప్రోత్సాహం కలుగుతుందని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ తన బాల్యంలో జరిగిన బాలల దినోత్సవ వేడుకల గురించిన అనుభవాలు విద్యార్థులతో పంచుకున్నారు.పిల్లలు స్వతంత్రంగా జీవించే విధంగా మనం అందరం చర్యలు చేపట్టాలని తెలిపారు. పెద్ద పెద్ద కోచింగ్ సెంటర్లలో చదివితేనే విజయం సాధిస్తాం అనేది అపోహ మాత్రమే అని దానికి ఉదాహరణ నేను అని కలెక్టర్ తెలిపారు. మనకు వున్నా సౌకర్యాలాలను అందిపుచ్చుకొని విజయాలను సాధించాలన్నారు.ప్రస్తుతం గ్రంథాలయ వారోత్సవాలు జరుగుతున్నాయని, నెహ్రూ తన కూతురికి రాసిన లేఖలను చదవడం ద్వారా వారికి దేశం మీద ఉన్నటువంటి అభిమానం మరియు తనకున్న దేశభక్తి మనకు తెలుస్తుంది అన్నారు. అదేవిధంగా ఒకప్పుడు వచ్చినటువంటి చందమామ కథలు, చంపక్ కథలు వంటి పుస్తకాలు ఇప్పుడు మనకు ఎక్కడ దొరకటం లేదని, కాబట్టి విద్యార్థిని,విద్యార్థులు గ్రంథాలయాలకు వెళ్లి మంచి పుస్తకాలను చదవటం ద్వారా మంచి జ్ఞానాన్ని పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు చే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. దీనిలో భాగంగా ఐటీడీఏ మనోవికాస్ పాఠశాల అంగవైకల్యం కలిగిన విద్యార్థినిలు చేసిన నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. అనంతరం జిల్లాలో వివిధ రంగాలలో ప్రావీణ్యం సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు కలెక్టర్ ప్రశంస పత్రాలు, పుస్తకాలు మరియు బహుమతులు అందించారు. బీఎస్సీ నర్సింగ్ చేయడానికి గాను తోటకూర రమేష్ (ఎన్నారై ) 1,00,000 చేసిన ఆర్థిక సహాయం చెక్కును కలెక్టర్ ద్వారా కుసుమ కుమారి విద్యార్థినికి అందించారు. అనంతరం ది ఇన్నర్ వరల్డ్ ఆఫ్ చిల్డ్రన్ అనే పుస్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి లెనినా, సి డబ్ల్యూ సి చైర్మన్ భారత రాణి, సి డబ్ల్యూ సి సభ్యులు సుమిత్రాదేవి, షాదిక్ పాషా, అంబేద్కర్, వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు, పిల్లలుమరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలపై అధికారులకు వినతి

రుద్రంపూర్, నవంబర్ 14 - ప్రభాతవార్త: జే.వి.ఆర్ సి.హెచ్.పి లో విధుల నిర్వహిస్తున్నటువంటి కాంట్రాక్ట్ ఉద్యోగుల పలు సమస్యల గురించి ఐ.ఎన్.టి.యు.సి జనరల్ సెక్రటరీ త్యాగరాజన్ , కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ లకు వినతి పత్రం అందించారు. ముఖ్యంగా కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించి ప్రతినెల జీతం చిట్టీలు ఇప్పించాలని , కాంట్రాక్ట్ ఉద్యోగతో పాటుగా కుటుంబ సభ్యులకు కూడా వైద్య సదుపాయం కల్పించాలని , కాంట్రాక్ట్ ఉద్యోగులకు హైపవర్ కమిటీ వేతనాలు ఇప్పించాలని , ఇతర సమస్యలపై నాయకులతో చర్చించారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల వాళ్ళ సమస్యలపై జనక్ ప్రసాద్ మినిమం వేజెస్ బోర్డ్ అడ్వైజర్ చైర్మన్ , ఐ.ఎన్.టి.యు.సి సెక్రటరీ జనరల్ దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత తొందరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కాంట్రాక్ట్ ఉద్యోగులు త్యాగరాజన్ , రజాక్ లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి బ్రాంచ్ నాయకులు గౌస్ , తీగల క్రాంతికుమార్ , బట్టి విక్రమార్క , పోగుల నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ , జే.వి.ఆర్ సి.హెచ్.పి ) , రామారావు ( ఫిట్ సెక్రటరీ జె.వి.ఆర్ ఓ.సి ) , బాలాజీ ( ఫిట్ సెక్రటరీ కిష్టారం ఓసి ) , లక్ష్మణరావు , కే సూర్య , ఎం నరేష్ , టి కృష్ణ , సిహెచ్ ప్రభాకర్ , కే వెంకటేశ్వర్లు , ఎం రామారావు , వనమా గాంధీ , ప్రవీణ్ కుమార్ , రామకృష్ణ , గోపాల్ రావు , ఇతర డి.ఎల్.ఆర్ ఉద్యోగులు పాల్గొన్నారు.




## పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చండ్రుగొండ

## సింగరేణి లో బొగ్గు నాణ్యతా వారోత్సవాలు2024



కొత్తగూడెం, నవంబర్ 14 - ప్రభాతవార్త: సింగరేణి కార్పొరేట్ క్వాలిటి డిపార్ట్మెంట్ కార్యాలయంలో బొగ్గు నాణ్యతా వారోత్సవాలు 2024 ను డైరక్టర్ (ఈ ఎం) ఆపరేషన్స్ డి.సత్యనారాయణ ప్రారంభించారు. బొగ్గు నాణ్యతా వారోత్సవాలు తేదీ 14.11.2024 నుండి 20.11.2024 వరకు సింగరేణి వ్యాప్తంగా అన్ని గనులు, డిపార్ట్మెంట్లు ,ఎస్‌టిపిపి థర్మల్ ప్లాంట్ నందు నిర్వహిస్తున్నారు. డైరక్టర్ (ఈ ఎం) ఆపరేషన్స్ శ్రీ డి.సత్యనారాయణ రావు గారు నాణ్యతా పతాకాన్ని ఆవిష్కరించారు. జీఎం(క్వాలిటీ) ఏ.రవికుమార్ గారు నాణ్యతా ప్రతిజ్ఞ నిర్వహించారు. డైరక్టర్ (ఈ ఎం) ఆపరేషన్స్ శ్రీ డి.సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. దక్షిణ భారతదేశంలోనే అగ్రగామి బొగ్గు ఉత్పత్తి సంస్థయైన మన సింగరేణి, దేశంలోని వివిధ విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు నాణ్యమైన బొగ్గును గత 134 సంవత్సరాలుగా సరఫరా చేస్తూ మన దేశ ఆర్థిక ప్రగతిలో సుస్థిర స్థానం సంపాదించుకొన్నది. ఏ సంస్థ కైనా దాని మనుగడ మరియు పురోభివృద్ధి ఆ సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకతలతో పాటు ఉత్పత్తి అయిన వస్తు "నాణ్యత " పై ఆధారపడి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరక్టర్ (ఈ ఎం) ఆపరేషన్స్ శ్రీ డి.సత్యనారాయణ రావు గారితో పాటు కార్పొరేట్ క్వాలిటీ జీఎం రవి కుమార్, రీజనల్ క్వాలిటీ జీఎం సుశాంతా సాహా, జీఎం(ఈ ఎం) స్టోర్స్ ఎలిషా, ఎస్ఓ టు డైరక్టర్ కేవి.రావు, డిజిఎం(ఎలక్ట్రికల్) సిహెచ్.శ్రీనివాస రావు, అడిషనల్ మేనేజర్ టి.వినోద్ కుమార్, ఎస్ఈ(ఎస్ఎంఎంసి) మంగిలాల్, క్వాలిటి డిపార్ట్మెంట్ పిఏ ఎన్ఎల్వి ప్రసాద్ మరియు క్వాలిటి డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్‌పిపి ఫైల్ ఎఫ్ఎల్ఎం అప్లికేషన్ పై అవగాహన

కొత్తగూడెం, నవంబర్ 14 - ప్రభాతవార్త:



సింగరేణి ప్రధాన కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం సింగరేణి సంస్థ నందు ఎ, ల్ లు, డాక్యుమెంట్లు, కరస్పాండెన్స్ ల వివ ంల ను ఏవిధముగా ఎస్‌పిపి ఫైల్ లైఫ్ సైకిల్ మేనేజ్మెంట్ అప్లికేషన్ (ఈఆఫీస్) మాధ్యమం లో ఎలా పొందుపరచాలో, పని తీరును తెలియజేయటానికి సింగరేణి కార్పొరేట్ పరిధి లోని అన్ని శాఖల జనరల్ మేనేజర్లు, అధికారులకు అవగాహన నిర్వహించారు. డైరక్టర్(ఈ ఎం) ఆపరేషన్స్ డి.సత్యనారాయణ రావు సింగరేణి భవన్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డైరక్టర్(పి పి) పా జి.వెంకటేశ్వర రెడ్డిలు పాల్గొన్నారు. సింగరేణి సంస్థ నందు ఎస్‌పిపి అప్లికేషన్ ను 2007-2008 సంవత్సరం నుండి అమలుపరుస్తున్నామని, ఫైల్ లైఫ్ సైకిల్ మేనేజ్మెంట్ అప్లికేషన్ (ఈ ఆఫీస్) రూపంలో డిజిటల్ మాధ్యమం లో పొందుపర చటానికి నిర్ణయించామని .ఇకపై రోజు వారి చేసే లెటర్స్, నోట్స్ ఇతర డాక్యుమెంట్లను పేపర్ పై కాకుండా నేరుగా డిజిటల్ రూపం లోనే చేయటానికి నూతన అప్లికేషన్ (ఈఆఫీస్) ను సంస్థ నందు అమలుపరచటానికి కావలసిన చర్యలను తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ (ఈఆర్‌పి) హరప్రసాద్, జీఎం(పర్చేస్) ఎం.సుబ్బా రావు, జీఎం(ఎఫ్ ఏ) ఎం.సుబ్బా రావు, జీఎం( సెంట్రల్ వర్క్ షాప్) ఎన్.దామోదర రావు, జీఎం(ఐటి) జి.రామ్ కుమార్ రావు, జీఎం(ఆర్ డి) నారాయణ రావు, జీఎం(ఈ ఎం) విజిలెన్స్ కే.ప్రసాద రావు, జీఎం(ఈ ఎం) స్టోర్స్ ఎలిషా, జీఎం(ఐ పిఎం) బి.శ్రీనివాస రావు, జీఎం(ఈ ఎం) టెక్నికల్ సర్వీస్ జిఎస్.రామ చంద్ర మూర్తి, జీఎం(డబ్ల్యూఎస్ ఈఎం) ఫిజాల్డ్ జేసురత్నం, జీఎం(పర్సనల్) ఈఈ సిఎస్ఆర్ బెనెడిక్ట్ నికోలస్, పాల్గొన్నారు




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

# మధిరను పరిశుభ్రంగా పచ్చదనంగా తీర్చిదిద్దుదాం

## ఇంటింటికి చెత్తబుట్టలు పంపిణీ

మధిర నవంబర్ 14 (ప్రభాతవార్త)

మధిర పట్టణం మున్సిపాలిటీ పరిధిలో పర్యావరణం పరిశుభ్రత పచ్చదనంతో స్వచ్ఛతగా నిలిపేలా చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఇచ్చిన ఆదేశాలతో నేను నా మధిర కార్యక్రమానికి గురువారం మున్సిపల్ యంత్రాంగం శ్రీకారం చుట్టింది. దేశ తొలి ప్రధాని స్వర్గీయ జవహర్లాల్ నెహ్రూ జయంతి నుండి ఈ కార్యక్రమాన్ని చేపట్టాలన్న భట్టి విక్రమార్క ఆలోచనల ఆదేశాలకు కార్యరూపం కల్పించిన యంత్రాంగం తొలి అడుగులో భాగంగా వార్డుల పరిధిలో ప్రతి ఇంటికి మరో మారు చెత్తబుట్టల పంపిణీని చేపట్టింది మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అరిగెల



సంపత్ కుమార్, చైర్ పర్సన్ మొండితోక లత పలువురు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు సూరంశెట్టి కిషోర్ మిర్యాల రమణ రంగా హనుమంతరావు లతో పాటు కౌన్సిలర్లు మల్లాది వాసు మునుగోడు వెంకటేశ్వర్లు ఎర్రగుంట లక్ష్మి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత మాట్లాడుతూ, మధిర మున్సిపాలిటీలో పారిశుద్ధ్య చర్యలను చేపట్టేందుకు గతంలో చేపట్టిన కార్యక్రమాలకు భిన్నంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆలోచనల మేరకు ప్రతి ఒక్కరూ ఈ సత్సంకల్పంలో బాధ్యులను చేయడం జరిగిందన్నారు. నేను నా మధిర అనే ఆలోచనతో బాధ్యతను పంచుకోవడం ద్వారా ప్రభుత్వం మున్సిపల్ యంత్రాంగం నిర్వహించే పర్యావరణ పారిశుద్ధ్య పచ్చదన చర్యలు సత్ఫలితాలను ఇవ్వనున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మధిర నియోజకవర్గం జిల్లాలో స్వచ్ఛతలో రోల్ మోడల్ గా నిలవాలన్న నెలపాలన్న సంకల్పం లక్ష్యం సాధించే దిశగా మధిర ప్రజలుగా మనమందరం కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. గతంలో లాగే మరోమారు తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించేందుకుగాను బకెట్లను అందించడం జరుగుతుందని, ప్రతి కుటుంబం చెత్త సేకరణలో భాగంగా పారిశుద్ధ సిబ్బందికి వేరువేరుగా చెత్తను అందించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు వార్డ్ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు

# నమోదుతో పార్టీ బలోపేతానికి కృషి:డాక్టర్ వాసిరెడ్డి

(మధిర నవంబర్ 14 (ప్రభాతవార్త)

రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కృషి చేసిన పార్టీ తెలుగుదేశం అని ఆ పార్టీ జిల్లా కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో 202426 సంవత్సరాల సంబంధించి తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం మధిరలో గురువారం నిర్వహించారు. ఎస్సీ కాలనీ 11వ వార్డు, మెయిన్ రోడ్డు ప్రాంతాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ ఆవిర్భావమే పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం జరిగిందని, ఆర్థిక రాజకీయ సామాజిక అంశాలలో ఆయా వర్గాలకు సమిశిత స్థానం కల్పించిన ఘనత పార్టీ నిర్మాణ అధినేత



మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ దేనని అన్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో తెలుగు ప్రజల గొంతుకను ప్రపంచవ్యాప్తంగా వినిపించేలా కనిపించేలా చేసిన ఘనత పార్టీ దేనన్నారు.ఎస్సీ ఎస్టీ బీసీ బడుగు బలహీన వర్గాల పార్టీ తెలుగుదేశం అని తెలంగాణలో అధికారంలోకి రావాలని ఉత్సాహంగా సభ్యత్వాలు తీసుకున్నారన్నారు. సభ్యత్వాలు తీసుకొని తద్వారా పార్టీని బలోపేతం చేయాలని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు కలిసి విజయం సాధించాలని కోరారు నిర్మాణాత్మక ప్రతి పక్షంగా పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర నాయకులు చేకూరి శేఖర్ బాబు, పట్టణ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు, చెరుకూరి కృష్ణారావు, గద్దల ప్రకాష్ రావు, గట్టి గుండె జయరాజు, చేకూరి రవి, యువ నాయకులు ఎలమంచిలి శివ,అనుమోలు సతీష్, వాసిరెడ్డి ఈశ్వరరావు, మేడ వెంకటేశ్వరరావు, జమ్ముల కోటేశ్వరరావు, చట్టు వెంకటేశ్వర్లు గద్దల సుందర్ రావు, గద్దల ఆనందరావు, బీ రాయప్ప ఇంకా ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# నేటి నుండి మధిర బాలోత్సవ్


(మధిర నవంబర్ 14 (ప్రభాతవార్త)

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఏడాది మధిర లో శ్రీ రామభక్త సీతయ్య కళాపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించే బాలోత్సవ్ శుక్రవారం నుండి ప్రారంభం కానున్నాయి. 15 16 తేదీలలో నిర్వహించను న్నబాలోత్సవ్ పోటీలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. పట్టణంలోని శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మండపంలో జరగనున్నపోటీలకు, రెండు తెలుగు రాష్ట్రాల నుండి ఎంట్రీలు వచ్చినట్లు నిర్వాహకులు పుటుంబాక శ్రీకృష్ణ ప్రసాద్, బాబ్జి, తెలిపారు..శాస్త్రీయ ,జానపద నృత్యాలకు,నీ సత్తా చాటుకో, నీతి పద్యాలు, ఏకపాత్రలు,దేశభక్తి గీతాలు,సందేశాత్మక ఉపన్యాసం, విచిత్ర వేషాలకు హైదరాబాద్, వరంగల్ భద్రాచలం, పాల్వంచ, కొత్తగూడెం ఖమ్మం, సత్తుపల్లి, తల్లాడ,కల్లూరు, వి ఎం బంజర, వైరా, ఎర్రుపాలెం, బోనకల్, కోదాడ, ఆంధ్ర నుండి,విజయవాడ, బాపట్ల,నందిగామ, జగ్గయ్యపేట, గంపలగూడెం, ఉటుకూరు మొదలగు ప్రాంతాల నుండి ఎంట్రీలు వచ్చినట్లు వారు తెలిపారు. శుక్రవారం ఉ. 10 గం.లకు జ్యోతి ప్రజ్వలన అనంతరం, ఒక స్టేజిపై శాస్త్రీయ నృత్యాలు,రెండవ స్టేజి పై జానపద నృత్యాలు, పోటీలు జరుగుతాయి. అదే రోజు సాయంత్రం బహుమతి ప్రధానం ఉంటుంది.16వ తారీఖున ఉదయం 10 గంటల నుండి మిగతా విభాగాల పోటీలు ఉంటాయి. సాయంత్రం బహుమతి ప్రధానం ఉంటుంది..పోటీలలో పాల్గొనే విద్యార్థులకు, వెంట వచ్చు ఉపాధ్యాయులకు ప్రదర్శన రోజు, మధ్యాహ్న భోజన సదుపాయం కల్పిస్తున్నామని, పోటీలలో పాల్గొనే ప్రతి విద్యార్థికి ప్రశంసా పత్రం అందజేయబడుతుందని నిర్వాహకులు తెలిపారు.

## పేదలకు అండగా ఎర్రజెండా

(బోనకల్: ప్రభాతవార్త

పేదలకు, కష్టజీవులకు అండగా నిలవడమే కాక, వారి సమస్యల పరిష్కారానికి ఎర్రజెండా పోరాడుతుందని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు అన్నారు. బోనకల్, చిరునోముల గ్రామాలలో సభ్యత్వ నమోదు గురువారం నిర్వహించారు. దేశంలో ఎన్ని రంగుల జెండాలున్నా పేదల పక్షాన పోరాడేది ఎర్రజెండా మాత్రమేనని అన్నారు. ఇళ్లస్థలాలు, సాగునీరు, తాగునీరు, పంటలకు గిట్టుబాటు ధరల కోసం పోరాడిన చరిత్ర కమ్యూనిస్టులది తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాట యోధులు రావెళ్ల జానకీరామయ్య, తమ్మారపు గోవిందు, తమ్మారపు భద్రయ్య, చిట్టూరి వీరయ్యలు ఈ ప్రాంత కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో ఎనలేని కృషి చేశారని అన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో ప్రతి



ఇంటికి ఉద్యమ చరిత ఉందని. ఆ చరిత్రను నేటి తరానికి తెలియజేయడం. ప్రతి గ్రామంలో శాఖను ఏర్పాటు చేసుకోవడమే లక్ష్యంగా శ్రేణులు పనిచేయాలని కోరారు. సిపిఐతో పాటు, అనుబంధ సంఘాలు మరింత బలపడేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తమ్మారపు వెంకటేశ్వర్లు, ఆకెన పవన్, చిరునోముల శాఖ కన్వీనర్ గుంపుల జయరాజు, పెద్దగొడ్ల వెంకటేశ్వర్లు, మోర్ల వీరబాబు, తమ్మారపు దుర్గ, టి వెంకటేశ్వర్లు, మేరమ్మ, మనీష్ పాల్గొన్నారు.

## సెయింట్ మేరీస్ లో బాలల దినోత్సవం

బోనకల్ :నవంబర్ 14 (ప్రభాతవార్త)

మండలంలోని చిరునోముల సెయింట్ మేరీస్ స్కూల్ లో బాలల దినోత్సవాన్ని ఘనంగా గురువారం నిర్వహించారు. చిన్నారులు జవహర్ లాల్ నెహ్రూ, గాంధీ, ఉపాధ్యాయుల తదితరుల రూపాలలో అల్లరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యాసరచన, పాటల పోటీలు, చిత్రలేఖనం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులకు బాలల దినోత్సవం అవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ పిలిఫ్, ప్రిన్సిపాల్ సిస్టర్ జోష్నా, ఉపాధ్యాయులు ప్రసాద్, హన్మంతు, వెంకటేష్, సుధాకర్, సురేష్, చందన, విజి, ప్రమీల విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## సొసైటీ కార్యాలయంలో నెహ్రూ జయంతి వేడుకలు

ముదిగొండ నవంబర్ 14

జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలు గురువారం ముదిగొండ సొసైటీ కార్యాలయంలో సొసైటీ అధ్యక్షులు తుపాకుల ఎలగొండ స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. రైతులు, ప్రభుత్వం, కార్మికులు అందరూ సంఘాలుగా ఏర్పడి, పరస్పర సహకారంతో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్నారు. గురువారం నుంచి సహకార వారోత్సవాలు ఈ నెల 20 వరకు నిర్వహించనున్నాయి. సంఘం ఆవరణలో సహకార వారోత్సవాలను ఘనంగా నిర్వహించి సహకార సంఘం జెండాను ఆవిష్కరించిన సొసైటీ అధ్యక్షులు తుపాకుల ఎలగొండ స్వామి ప్రభుత్వం సొసైటీల ద్వారా రైతులకు అందిస్తున్న సేవలను వివరించారు..సభ్యులు స్వల్ప, దీర్ఘకాలిక రుణాలను తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే రైతులకు పంటలకు సంబంధం లేకుండా పంట రుణాలు అందిస్తున్నామని తెలిపారు.. మండలంలోని అన్ని గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు చేపట్టామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బట్టు పురుషోత్తం, సీఈఓ వెంకటరత్నం, డైరెక్టర్లు వనం ప్రదీప్తా, రాయల శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

## రేపు డయల్ యువర్ డి.ఎం కార్యక్రమం

మధిర రూరల్ నవంబర్ 14 (ప్రభాతవార్త)

మధిర ఆర్టీసీ డిపో పరిధిలోని ప్రయాణికుల సౌకర్యార్థం బస్ సర్వీసులు తదితర అంశాలపై ప్రజల నుండి సూచనలు సలహాలు తీసుకున్నందుకు శుక్రవారం డైలీ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిఎం శంకర్రావు తెలిపారు. రేపు సాయంత్రం 04గం.ల నుండి 5:గం వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మధిర డిపో పరిధిలో ఉన్న ఆర్టీసీ బస్సు లకు సంబంధించిన సలహాలు, సూచనలు అదేవిధంగా ఏవైనా సమస్యలు ఉంటే ఈ కార్యక్రమం దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. పైన తెలుపబడిన సమయంలో ఆర్టీసీ ప్రయాణికులు 9959225961 నెంబర్ కు డయల్ చేయగలరని కోరారు.

## భరత్ లో ఘనంగా బాలల దినోత్సవం

.(మధిర రూరల్, నవంబర్ 14 (ప్రభాతవార్త)

మాజీ ప్రధాని స్వర్గీయ జవహర్లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని మధిర మండల పరిధిలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో బాలల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని భరత్ కిడ్స్ అండ్ టెక్నో స్కూల్లో చిల్డ్రన్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భరత్ స్కూల్ డైరెక్టర్ శీలంవెంకట రెడ్డి , బాలల దినోత్సవ ప్రాముఖ్యత, నెహ్రూ కి పిల్లలంటే ఎనలేని ప్రేమ అన్నారు. నేటి బాలలే రేపటి మంచి పౌరులుగా ఎదగాలని సందేశం ఇచ్చారు. బాలల దినోత్సవం సందర్భంగా పిల్లలకు క్రీడలు నిర్వహించి, సాంస్కృతిక కార్యక్రమాలు, క్విజ్,ఉపన్యాస, వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు, పిల్లలందరికీ మిఠాయిలు పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో భరత్ కిడ్స్ హెచ్ఎం టి ఉమా, ఇన్చార్జి బి స్రవంతి, ఉపాధ్యాయులు నీలిమ, ప్రశాంతి, ధనుష్,శైలజ మొదలగువారు పాల్గొన్నారు.

# వైట్ కాలర్ ముసుగులో నీతి మాలిన పని

### ఛీ కొడుతున్న తోటి వ్యాపారులు

**భద్రాచలం అర్బన్, నవంబర్ 14, ప్రభాతవార్త**

ఎదురుగా ఉన్న వ్యాపారి తనలా బాగుపడకూడదని ఈర్ష్య పుట్టిన ఒక వ్యాపారి నీచాతి నీచమైన పని చేయించి నవ్వుల పాలైన సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో జరిగింది. భద్రాచలంలో ఒక పెద్ద వ్యాపారస్తుడిగా చెప్పుకునే వ్యక్తి ఈ సిగ్గుమాలిన పని చేసి అందరిలో నవ్వుల పాలయ్యాడు. తనలాగే ఎదురు షాపు వ్యక్తి వ్యాపారం చేస్తున్నాడని అతని వ్యాపారంపై దెబ్బ కొట్టాలనే కుళ్ళుతో కుతంత్రంకు వడికట్టాడు ఆ పెద్దమనిషిగా చెప్పుకొనే దౌర్భాగ్యపు వ్యాపారి. వైట్ కాలర్‌గా పేరు చెప్పుకొనే ఈ యజమాని ఎదుటి షాపులో పనిచేస్తున్న వర్కర్‌కి మాయ మాటలు చెప్పి, డబ్బు ఆశ చూపించి వర్కర్ పనిచేస్తున్న షాపులోనే సుమారు 5 లక్షల సరుకును దొంగతనం చేయించి ఇతను షాపులో దర్జాగా పెట్టుకున్నాడు. నేను 5 లక్షల సరుకు ఇచ్చాను కదా నాకు డబ్బులు ఇవ్వండి అని గుమస్తా అడిగితే నీకు నేను డబ్బులు ఇవ్వను.. ఎంతో కొంత డబ్బు మాత్రమే ఇస్తాను.. నేను ఎంత ఇస్తే అంతే తీసుకోవాలి.. లేకపోతే నువ్వు దొంగతనం చేసిన మీ ఓనర్‌కి చెపుతానని బెదిరించాడు ఆ నీతి మాలిన గొప్ప వ్యక్తి. దీంతో దొంగతనం చేసిన షాపు గుమస్తా నేనే నా ఓనర్ కు చెప్పి తన్నులు తింటాను కానీ, నిన్ను



విచారణ చేస్తున్న పోలీసులు

మాత్రం వదిలిపెట్టనని తన ఓనర్‌కి అసలు విషయం చెప్పాడు. దీంతో సుమారు 5 లక్షల సరుకును వైట్ కాలర్ గా చెప్పుకునే ఒక గొప్ప వ్యక్తి తన షాపులో ఉంచుకోగా దొంగతనం జరిగిన షాప్ యజమాని పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ కేసును ముందుకు పోనివ్వకుండా తనకున్న బలంతో బలగంతో కేసు నడవకుండా అడ్డుకున్నాడు వైట్ కాలర్‌గా చెప్పుకునే ఒక గొప్ప వ్యక్తి. దీంతో ఉన్నతాధికారుల దగ్గరకు వెళతామని సరుకు పోయి కంప్లైంట్ చేసిన యజమాని తెలపడంతో పోలీసులు రంగం లోనికి దిగి విచారణ చేశారు. దీంతో అసలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. గొప్ప వ్యక్తిగా చెప్పుకునే ఆ షాప్ యజమాని ఎదుటి షాపులో పనిచేస్తున్న గుమ్మస్తాతో 5 లక్షల విలువ గల సరుకును దొంగతనం చేపించి దర్జాగా ఇతను షాపులో తన సొంత సరుకులుగా దొంగ సరుకును పెట్టుకున్నాడని తేలింది. అసలు విషయం తెలవడంతో పోలీసులు ఆ సరుకును దొంగ తనం చేపించిన గొప్ప వ్యక్తి షాపు నుంచి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దొంగతనం చేసిన గుమస్తాపై, దొంగతనం చేపించిన ఆ గొప్ప వ్యక్తిపై కేసు నమోదు చేశారు. ఇది భద్రాచలంలో జరుగు తున్న వైట్ కాలర్‌గా చెప్పుకుని, ఊరంతా గొప్ప లు చెబుతూ తిరిగే ఒక గొప్ప వ్యక్తి నీతి మాలిన పని. ఈ పని చూసి నలుగురు నవ్వుతున్నారు. ఇలాంటి పనులు బయటకు తెలవడం వల్ల మరి కొందరు వ్యాపారస్తులు యజమానులు జాగ్రత్తలు వహిస్తారని అందరికీ తెలియజేయడం జరుగుతుంది.

## పిపి పోస్టులను క్యాడర్ పోస్టులు చేయవద్దు

*ఖమ్మం లీగల్, నవంబర్ 14, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోస్టులను రెండు భాగాలుగా విభజించినారు 1)క్యాడర్ పోస్టులు ఇవి డెరక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ద్వారా అపాయింట్ మెట్ అవుతారు. 2) నాన్ క్యాడర్ పోస్టులను గవర్నమెంట్ అపాయెంట్ మెంట్ చేస్తుంది. ఈ పోస్టులను ఇలా చేయడం వలన కక్షిదారులకు సత్వర న్యాయానికి విఘాతం కలుగుతుందని, పిపి పోస్టులను ఇలా విభజిస్తున్న జీవోను బిఆర్ఎస్ లీగల్ సెల్ వ్యతిరేకిస్తుంది. ఇలా పిపి పోస్టులను క్యాడర్ పోస్టులు చేయవద్దని ప్రిన్సిపల్ సెక్రటరికి లా సెక్రటరి కి బిఆర్ఎస్ లీగల్ సెల్ తరుపున మెయిల్ ద్వారా ఫోన్‌లో మాట్లాడటం జరిగిందని బిఆర్ఎస్ నాయకులు తెలిపినారు.ఇలాంటి జీవోలను రద్దు కోసం పోరాడాలని బిచ్చాల తిరుమలరావు అన్నారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

**-కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి**

**-భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన పంటలు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దనే విక్రయించుకోవాలని, దళారులను నమ్మి మోసవద్దని భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు రైతులకు తెలిపారు. దుమ్ముగూడెం పీఏసీఎస్ ఆధ్వర్యంలో దుమ్ముగూడెం క్రాస్‌రోడ్డు వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు



గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకే రైతులు తమ పంటలను కొనుగోలు కేంద్రాల వద్ద విక్రయించుకోవాలని, ఏ గ్రేడ్ వరి ధాన్యం క్వింటాకు రూ.2320లు, సాధారణ ధాన్యం రూ.2300లు రేటును నిర్ణయించిందని, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకుని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు నిమిత్తం రూ.30వేల కోట్ల నిధులను మంజూరు చేసిందని ఆయన తెలిపారు. సన్నధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.500ల బోనస్ ప్రకటించిందని, ఈ బోనస్ డబ్బులు రైతుల ఖాతాలో జమ అవుతాయని రైతులు ఎవ్వరూ అధైర్యపడవద్దని కొనుగోలు కేంద్రాల వద్దకు ధాన్యాన్ని అమ్ముకోవాలని ఆయన తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఎటువంటి అవకతవకలు జరపకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్, పీఏసీఎస్ చైర్మన్ కిలిమి ఎల్లారెడ్డి, సొసైటీ కార్యదర్శి హిమబిందు, పలువురు సొసైటీ పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి దేశ ప్రగతికి పట్టుగొమ్మలు

### శ్రీచైతన్యలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**ఖమ్మంవిద్యావిభాగం, నవంబర్ 14, ప్రభాతవార్త:**

నేటి బాలలే రేపటి దేశ ప్రగతికి పట్టుగొమ్మలని శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య అన్నారు. స్థానిక మమత ఆసుపత్రి రోడ్‌లోని శ్రీ చైతన్య ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ పాఠశాలలో గురువారం బాలల దినోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ఒక నిర్దిష్టమైన ప్రణాళికను ఎంచుకొని ఆ ప్రణాళిక దిశగా ముందుకు కొనసాగాలన్నారు. ఛాచా నెహ్రూకు బాలలంటే ఇష్టమని ఆయన పుట్టినరోజుకు గుర్తుగా జరుపుకునే బాలల దినోత్సవంలో తాము పాలు పంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. పెద్దలు ఉపాధ్యాయులు పట్ల విద్యార్థులు గౌరవ మర్యాదలతో మెలగాలని, క్రమశిక్షణతో విధేయులుగా ఉండాలని ఆయన హితవు పలికారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని మారుతున్న కాలానికి అనుగుణంగా మారాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమంలో పాఠశాల డిజియం చేతన్ మాధుర్, కోఆర్డినేటర్ కృష్ణారావు, ప్రిన్సిపాల్స్ టిఎల్ఎన్‌శర్మ, ఏడుకొండలు,నాగప్రవీణ, వైస్ ప్రిన్సిపాల్స్ రామకృష్ణారెడ్డి, ఐపిఎల్ ఇంచార్జి రాజశేఖర్‌రెడ్డి, డీన్స్ కెవిఆర్ నవీన్,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## పర్ణశాల దేవాలయానికి కుర్చీలు వితరణ

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల దేవాలయానికి భద్రాచలం పట్టణానికి చెందిన కూరగాయల వ్యాపారస్తులు పసుపులేటి సూర్యారావు, వారి కుమారుడు శ్రీనివాసరావు స్టీల్ కుర్చీలను అందించారు. పర్ణశాల దేవాలయానికి స్వామి వారి దర్శనం కోసం వచ్చే పెద్ద వయస్సు గల భక్తులు కూర్చునేందుకు వీలుగా మూడు సీట్లు గల నాలుగు సెట్ల స్టీల్ కుర్చీలు సుమారు రూ.25వేల విలువ గల వాటిని దేవాలయానికి అందించారు. భక్తుల సౌకర్యార్థం విశాల హృదయంతో దేవాలయానికి కుర్చీలు అందించడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.



## శానిటేషన్ పనులను పరిశీలించిన అసిస్టెంట్ కమీషనర్

*ఖమ్మం కార్పొరేషన్, నవంబర్ 14, ప్రభాతవార్త:-*

అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ శానిటేషన్ విసిట్‌లో భాగంగా ఎఫ్ఎస్‌టిపిని గురువారం సందర్శించి అక్కడ పని చేస్తున్నటువంటి పదిమంది వర్కర్లతో మాట్లాడారు. రోజు ఏమేమి పని చేస్తున్నారు ఏ సమయం నుంచి ఏ సమయం ఎవరు ఏ పని చేస్తున్నారనేది అడిగి తెలుసుకోవడం జరిగినది వారి అటెన్డెన్స్ కూడా పరిశీలించడం జరిగింది. రోజు డమ్ చేయటానికి ఎన్ని వాహనాలు వస్తాయని అక్కడ వర్కర్స్‌ని అడగగా 20 నుంచి 25 వాహనాలు వస్తాయని అవన్నీ వచ్చి వెళ్ళిన తర్వాత కలెక్ట్ చేసినటువంటి దానిని కంపోస్ట్ గా తయారుచేసి మొక్కలకి అందించడం జరుగుతుందని తెలియజేశారు.



## అమృత పథకం ట్యాప్ కనెక్షన్లపై ఫీల్డ్ వర్క్ ప్రారంభం

*ఖమ్మం కార్పొరేషన్, నవంబర్ 14, ప్రభాతవార్త:-*

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 18వ డివిజన్ రోడ్ నెంబర్ 5 నందు అమృత మిత్ర పథకం ఫీల్డ్ వర్క్ ప్రారంభం చేశారు. ఈ ట్యాప్ కలెక్షన్స్‌పై ఫీల్డ్ వర్క్‌ను ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ గారు ప్రారంభించారు.అమృత్ మిత్ర పథకం ద్వారా ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని ఆరు ట్యాంకులకు మెప్మా ఆధ్వర్యంలోని సంఘ సభ్యులకు పర్యవేక్షణ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారితోపాటు స్థానిక కార్పొరేటర్ మందడపు లక్ష్మి మనోహర్‌రావు, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్, డివిజన్ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# వికారాబాద్ కలెక్టర్‌పై దాడి హేయమైన చర్య

## వీఆర్వోల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు

## వీఆర్వో వ్యవస్థను విధ్వంసం చేసిన ఫలితమే ఈ ఘటనలు..

## లగచర్ల దాడిని నిరసిస్తూ ఖమ్మం కలెక్టరేట్ ఎదుట ధర్నా

*ఖమ్మం అర్బన్, నవంబర్ 14, ప్రభాతవార్త:-*

వికారాబాద్ జిల్లా లగచర్లలో కలెక్టర్ అధికారులపై జరిగిన దాడిని ఉద్యోగులే కాకుండా రాజకీయాలకు అతీతంగా అందరూ ఖండించాలనివీఆర్వోల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు కోరారు. కలెక్టర్‌పై జరిగిన దాడిని నిర సిస్తూ గురువారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని కలెక్టరేట్ల ముందు భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసనలు, ధర్నాలు చేపట్టాలని ఉద్యోగులకు జేఏసీ పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ఖమ్మం కలెక్టరేట్ వద్ద మధ్యాహ్నం 12 గంటలకు ధర్నా నిర్వహించినట్టు గరికె ఉపేంద్రరావు తెలిపారు. ఈ ధర్నాలో పూర్వ విఆర్వోలు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర విఆర్వోల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరిక ఉపేంద్ర రావు మాట్లాడుతూ. అధికారం లేదనో, అధికారం కోసమో ఉద్యోగులపై దాడికి ప్రేరేపించడం సరైనచర్య కాదన్నారు. హైదరాబాద్లో జరిగిన జేఏసీ అత్యవసర సమావేశంలో తీసుకున్న పలు నిర్ణయాల ప్రకారం ప్రకారం గురువారం రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ధర్నాల్లో ఉద్యోగులు, ఉపాధ్యాయులు,కార్మికులు,పెన్షనర్లు,అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, జేఏసీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సక్సెస్ చేసిన ప్రతీ ఒక్కరికీ గరికె ఉపేంద్రరావు కృతజ్ఞతలు తెలిపారు.. ప్రజలకు, అన్నిపార్టీలకు ఉద్యోగులందరూ సమానమే కానీ అధికారులపై జరిగిన దాడిని ఖండించకపోగా, దాడికి పాల్పడిన వారిని పరామర్శించడం ప్రజాస్వామ్యానికే అవమానకరంగా మారే ప్రమాదం ఉందనీ ఈ దాడి ఒకరిద్దరు అధికారులపై లేదా రెవెన్యూ శాఖాధికారులపై జరిగిన దాడిగా చూడవద్దనీ, తెలంగాణలోని యావత్ ఉద్యోగ లోకంపై జరిగిన దాడిగా భావిస్తున్నాం అని గరికె ఉపేంద్రరావు చెప్పారు.

**వీఆర్వోల వ్యవస్థ విధ్వంసంతోనే గ్రామాల్లో తప్పులు తడకలుగా రికార్డులు – గరికె ఉపేంద్ర రావు**

గత బిఆర్ఎస్ ప్రభుత్వం విఆర్ఓలను దొంగలుగా దోపిడీదారులుగా చిత్రీకరించి ఏకపక్ష నిర్ణయాలతో ఐదువేల పైచిలుకు ఉన్న విఆర్ఓల వ్యవస్థను నిర్దాక్షిణ్యంగా వీఆర్వోల వ్యవస్థను రద్దు చేయడం వల్ల వాటి దుష్ఫలితాలు ఇప్పుడిప్పుడే పల్లెల్లో దర్శనమిస్తున్నాయని విఆర్వోల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరిక ఉపేంద్రరావు స్పష్టం చేశారు. వికారాబాద్ జిల్లాలో జిల్లా పరిపాలన అధికారి కలెక్టర్ పైనే దాడి చేసేందుకు చేసిన ప్రయత్నాలు క్షమించరానివని దాని వెనుక ఎంతటి వారైనా వదిలిపెట్టకూడదని గరికె ఉపేంద్రరావు డిమాండ్ చేశారు.ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉన్న ఉద్యోగులపై దాడి చేయడం అంటే పరోక్షంగా ప్రభుత్వంపై దాడి చేయడమేనని ఆయన అన్నారు.వీఆర్వో వ్యవస్థ మళ్లీ గ్రామాల్లో ఏర్పడేలా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను వీఆర్వోల సంక్షేమ సంఘం స్వాగతిస్తుందని ఆయన అన్నారు.అతి త్వరలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు రైతులకు అన్ని వర్గాల వారికి అందుబాటులోకి రానున్న భూమాత కొత్త ఆర్వోఆర్ చట్టం ప్రతి ఒక్కరికి మేలు జరుగుతుందని గరిక ఉపేంద్రరావు ఆశాభావం వ్యక్తం చేశారు.



## జిల్లా గ్రంధాలయాలు విజ్ఞాన భాండాగారాలు

### గ్రంధాలయ వారోత్సవ కార్యక్రమాలను ప్రారంభించిన నగర మేయర్ పునుకొల్లు నీరజ

*ఖమ్మం కార్పొరేషన్, నవంబర్ 14, ప్రభాతవార్త:*

జిల్లా గ్రంధాలయాలు విజ్ఞాన బాండాగారాలు అని ఖమ్మంనగర మేయర్ పునుకొల్లు నీరజ అన్నారు. గురువారం జిల్లా గ్రంధాలయ వారోత్సవ కార్యక్రమాలను పురస్కరించుకొని ఆమె ఖమ్మం జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంధాలయ కేంద్రంలో జ్యోతి ప్రజ్వలన గావించి వారోత్సవాల కార్యక్రమాలను ప్రారంభించి మాట్లాడారు. ఈనెల 14వ తేదీ నుంచి మొదలుకొని 19వ తేదీ వరకు చిన్నారులు దాగివున్న సృజనాత్మకతను వెలికితీసేందుకే వ్యాసరచన, సింగ్నిగ్ కాంపిటేషన్, ముగ్గుల పోటీలు,వక్తృత్వ పోటీలు, పుస్తక ప్రదర్శన కార్యక్రమాలతో ఈ నెల 20వ తేదీ వరకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంతో ముగుస్తుందని ఆమె అన్నారు. ఇటీవల డిఎస్సి నోటిఫికేషన్ ద్వారా 12 మంది ప్రభుత్వ ఉపాధ్యాయ కొలువుల సాధనలో జిల్లా గ్రంధాలయ సంస్థ వేదిక ద్వారా ప్రభుత్వ ఉపాధ్యాయ పోస్టులను పొందడం,మరొక అభ్యర్థి ఇదే వేదిక ద్వారా ఎలాంటి ప్రైవేట్ కోచింగ్ లేకుండా గ్రంధాలయాలలో లభించే పుస్తకాల ద్వారా కొలువులు సాధించడం సాధారణ విషయం కాదని తమ ప్రభుత్వం ఆధ్వర్యంలోనే జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యాలయాలకు పూర్వవైభవం సంతరించుకుందని ఆమె అన్నారు. నిరుద్యోగ అభ్యర్థులు వేలు, లక్షలు వెచ్చించి ప్రైవేట్ కోచింగ్ లకు వెళ్లకుండా అభ్యర్థులకు ఉచితంగా ప్రభుత్వ లైబ్రరీలను వేదికగా చేసుకొని 13 మంది కొలువులు సాధించడం హర్షణీయమని ఆమె అభివర్ణించారు. ఈకార్యక్రమంలో ఇంచార్జి సెక్రటరీ అర్జున్, జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షులు యూనియన్ అధ్యక్షులు కెవిఎస్ఎల్ఎన్ రాజు, యూనియన్ కార్యదర్శి ఎండి ఇమామ్, గ్రంధాలయ సిబ్బంది భాస్కర్ అఖిల్, కనకవల్లి, బాబు, రవిబాబు, లలిత కుమారి, శ్రీనివాస్, రోహిత్, తదితరులు పాల్గొన్నారు.



## న్యూఇరా పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

*ఖమ్మం విద్యావిభాగం,నవంబర్ 14, ప్రభాతవార్త:*

స్థానిక న్యూఇరా పాఠశాలలో చిల్డ్రన్స్‌డే వేడుకలు ఆనందోత్సాహాల మధ్య జరిగాయి.బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాల చైర్మన్ ఐ.వి.రమణరావు, డైరెక్టర్ పి.భూమేశ్వరరావు జ్యోతిప్రజ్వలన చేసి జవహార్‌లాల్‌నెహ్రూ చిత్రపటానికి పూలమాలతో అలంకరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు అనేక సాంస్కృతిక, సాహిత్య,పోటీలను నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా పలు విభాగాల్లో విద్యార్థినీ, విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరచటమే కాకుండా అద్భుతమైన సందేశాలు ఇచ్చి విద్యార్థులు భాష పట్ల పరిజ్ఞానాన్ని చాటారు. ప్రీ- ప్రైమరీ విద్యార్థులచే ర్యాంప్‌వాకన ప్రైమరీ విద్యార్థుల కర్రసాము విభిన్న నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాఠశాల చైర్మన్ ఐ.వి.రమణరావు విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ నవభారత నిర్మాత, స్వతంత్ర్య భారతదేశ ప్రథమ ప్రధాని ఐఐటి, ఎన్ఐటి,ఐఐఎంల స్థాపకుడు అయిన మన జవహార్‌లాల్ నెహ్రూ గొప్పతనాన్ని ఈ సందర్భంగా కొనియాడారు. పాఠశాల డైరెక్టర్ డా.పి.భూమేశ్వరరావు మాట్లాడుతూ ఉల్లాసవంతమైన కార్యక్రమాలతో పాటు చదువు, సంస్కారం, జ్ఞానాన్ని అర్జించే విభాగాలలో కూడా శ్రద్ధ కనబరచి జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తన విలువైన సందేశాన్ని ఇచ్చి విద్యార్థులను ఉత్తేజపరిచారు.








## రెజొనెన్స్ ఇన్ఫో స్కూల్‌లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

*ఖమ్మం విద్యావిభాగం, నవంబర్ 14, ప్రభాతవార్త:*

నవంబర్ 14న బాలల దినోత్సవం సందర్భంగా స్థానిక విడివోస్ కాలనీలో రెజొనెన్స్‌ఇన్ఫో స్కూల్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మన భారత తొలి ప్రధాని జవహార్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని నెహ్రూ చిత్రపటానికి పాఠశాల డైరెక్టర్స్ శ్రీధర్‌రావు, కె.నీలిమ, ఆర్.వి.నాగేంద్రకుమార్‌లు పూలమాలవేసి నమస్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1889 నవంబర్ 14న పుట్టిన



నెహ్రూగారికి పిల్లలన్నా, గులాబీలన్నా అమితమైన ప్రేమ భయం మనలో ఎప్పటికీ ఉండకూడదని విషయం మనం ధైర్యంగా ముందడుగు వేసినప్పుడు మనకు మద్దతుగా బోలేడు మంది ఉంటారు అని మనషులంతా సమానమే. అందులో నలుపు తెలుపు అంటూ తేడా ఏమీ ఉండదు. జాతిని బట్టి మనుషులకు విలువ ఇవ్వకూడదు అని దేశ భవితవ్య నిర్మాణం జరిగేది పాఠశాలల్లోనే గాని, పార్లమెంట్‌లో కాదు అనే నెహ్రూగారి మాటలు విద్యార్థులకు గుర్తుచేసి విద్యార్థులను ఉద్దేశించి మీరు కూడా నెహ్రూ అంతటి గొప్పవారు కావాలని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ శ్రీధర్‌రావు, కె.నీలిమ, ఆర్.వి.నాగేంద్రకుమార్, ప్రిన్సిపాల్ గోపాలకృష్ణ, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

## న్యూవిజన్‌లో చాచానెహ్రూ పుట్టినరోజు వేడుక

*ఖమ్మం విద్యావిభాగం, నవంబర్ 14, ప్రభాతవార్త:*

పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని నగరంలోని న్యూవిజన్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకను నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ అబాద్ అలీ తెలిపారు. ముందుగా న్యూవిజన్ విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సిహెచ్.కార్తీక్ నెహ్రూచిత్రపటానికి పూలమాలను వేసి నివాళులర్పించారు. బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన స్వయంపాలక దినోత్సవంలో చిన్నారులు రంగురంగుల దుస్తులు ధరించి ఆమోఘంగా కనిపించారు. అనునిత్యం పుస్తకాల సంచులతో కనిపించే చిన్నారులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలొంఓ బోధించడం అబ్బురపర్చింది. ఈ సందర్భంగా న్యూవిజన్ పాఠశాల ప్రిన్సిపాల్ అబాద్ అలీ మాట్లాడుతూ దేశ భవితవ్య నిర్మాణం జరిగేది పార్లమెంట్‌లో కాదు పాఠశాలలోనే అని, చిన్నారులను ప్రేమించిన విశిష్ట నాయకుడు నెహ్రూ అని తెలిపారు. ఈ సందర్భంగా న్యూవిజన్ విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్ సిహెచ్.కార్తీక్, ప్రిన్సిపాల్ అబాద్ అలీ, ఉపాధ్యాయబృందం, చిన్నారులు పాల్గొన్నారు.



# ప్రజాక్షేత్రంలో యుద్ధం

- ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పనిచేయాలి
-అన్ని హామీలు అమలు అయ్యేవరకు కాంగ్రెస్‌ను వదిలిపెట్టం
- అనుభవంలేమి, బైంపాస్ రాజకీయాలు





మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్13: ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజా క్షేత్రంలో యుద్ధం చేసి, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాలో ఐదు నియోజకవర్గాలు గెలిపించి కేసీఆర్‌కు బహుమతిగా ఇచ్చేవరకు ఆగనని, కొందరు రాష్ట్రంలో బైంపాస్ రాజకీయాలు చేస్తున్నారని, అనుభవం లేమితో ప్రజలను రెచ్చ గొడుతున్నారని, ఆరు గ్యారంటీలు, ఇచ్చిన అన్ని హామీలు అమలు అయ్యే వరకు కాంగ్రెస్‌ను వదిలిపెట్టమని పినపాక మాజీ ఎమ్మెల్యే ,బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన గురువారం మణుగూరు పద్మశాలిభవన్ నందు నిర్వహించిన మణుగూరు మండల బీఆర్ఎస్ పార్టీ జనరల్‌బాడీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తూ కాంగ్రెస్ నాయకులు చెప్పే అబద్ధాలపై ప్రజలను చైతన్యం చేయాలన్నారు. ప్రతి గ్రామంలో కార్యకర్తలు కాంగ్రెస్ అబద్దాలను ఎండగట్టాలన్నారు. పినపాక నియోజకవర్గంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను బొంద పెట్టాలన్నారు. ప్రతి ఒక్క బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త నిబద్ధతతో పనిచేయాలన్నారు. సోషల్ మీడియా కార్యకర్తలు పార్టీకి లాభం చేసేలా పోస్టులు పెట్టాలన్నారు. ఇప్పుడికే పార్టీని వదిలిపెట్టి వెళ్లినవారు మళ్లీ రావద్దన్నారు. ఇప్పటికైనా అబద్దాలు చెప్పేవాళ్లు, డ్రామాలు వేసేవాళ్లు మానుకోవాలని హెచ్చరించారు. ప్రతి కార్యకర్త వాస్తవాలు మాట్లాడి పార్టీ కోసం శక్తి వంచనలేకుండా కృషి చేయాలన్నారు. మండల, పట్టణ కన్వీనర్లు, కో కన్వీనర్లు ప్రతి ఒక్కరూ పార్టీ బలోపేతం కోసం పనియోలన్నారు. తొలుత మణుగూరు పట్టణంలోని తెలంగాణ భవన్ నుంచి సురక్షా బస్టాండ్ వరకు అక్కడ నుంచి సాయిబాబా టెంపుల్ వరకు అక్కడ నుంచి పద్మశాలి భవన్ వరకు మోటర్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో భాగంగా తెలంగాణ తల్లి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, కొమరం భీం, అల్లూరి సీతారామారాజు, కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాలకు పూలమాలవేసి నివాళ్లు అర్పించారు. ఈ సమావేశంలో మణుగూరు మండల, పట్టణ కన్వీనర్లు కుర్రి నాగేశ్వరరావు, కుంటా లక్ష్మణ్, కో కన్వీనర్లు బొలిశెట్టి నవీన్, నూకారపు రమేష్, వట్టం రాంబాబు, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, వప్పుల ప్రసాద్, రవి ప్రసాద్, రామకోటి, కత్తి రాము, వై.వెంకటయ్య, గువ్వా రాంబాబు, సృజన్, ముద్దంగుల కృష్ణ, మునుకోటి ప్రమీల, పిన్నమనేని మాధవి తదితరులు పాల్గొన్నారు.




## సింగరేణి ఆస్పత్రిలో గైనకాలజిస్ట్ నియమాకం పట్లు హర్షం



మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్13: సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఆస్పత్రిలో గైనకాలజిస్టును నియమించడం పట్ల సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, ఏరియా కార్మిక సంఘాల నాయకులు హర్ష వ్యక్తం చేశారు. మణుగూరుకు చెందిన సామాజిక కార్యకర్త కర్నె బాబురావు గురువారం ఆస్పత్రిలో బాధ్యతలు చేపట్టిన గైనకాలజిస్ట్ డాక్టర్ జె.మౌనికను కలిసి పుష్పగుచ్ఛం అందజేసినట్లు తెలిపారు. మణుగూరు ఏరియా ఆస్పత్రిలో గైనకాలజిస్టు వెంటనే నియమించిన సీఎంవోకు కృతజ్ఞతలు తెలిపారు.

## లంబాడీ రైతుల సాగు భూములను లాక్కునే ప్రయత్నాన్ని విరమించుకోవాలి...



కామేపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త: లగచర్లలో ఫార్మా కంపెనీ ఏర్పాటు కోసం లంబాడీల భూములను లాక్కునే ప్రయత్నాన్ని విరమించుకోవాలని బంజారా యువజన సంఘం రాష్ట్ర నాయకులు భూక్యా హరినాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కామేపల్లి మండలం కొత్తలింగాలలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయమే జీవనాధారంగా బతుకుతున్న లంబాడీలు సాగు భూములను కోల్పోతే వారి పరిస్థితి ఆగమ్య గోచరంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కక్ష పూరితంగా అర్ధరాత్రి సమయంలో భయభ్రాంతులకు గురి చేసి అక్రమంగా అరెస్టు చేయడం దారుణమన్నారు. అక్రమంగా బనాయించిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేని యెడలసంఘం తరుపున పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ఎక్సలెంట్ బాలల దినోత్సవం




మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్13: మణుగూరు పట్టణంలోని ఎక్సలెంట్ హైస్కూల్ నందు గురువారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్రీడా, సాంస్కృతిక పోటీలో గెలుపొందినన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. తొలుత విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఛైర్మన్ యూసఫ్ షరీఫ్, కరస్పాండెంట్ ఖాదర్ షరీఫ్, డైరెక్టర్లు యాకూబ్ షరీఫ్, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీ అధ్యక్షులు పొదెంను కలిసిన గురిజాల గోపి



మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్13: రాష్ట్ర అడవీ అభివృద్ధి కార్పోరేషన్ ఛైర్మన్, డీసీసీ అధ్యక్షులు, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్యను గురువారం తన ఛాంబర్‌లో మణుగూరు పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గురిజాల గోపి కలిశారు. పినపాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం, పార్టీ నాయకత్వం తదితర అంశాలపై చర్చించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అధికారులపై దాడులు హేయమైన చర్య



మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్13: ప్రజలకు ప్రభుత్వానికి వారదులుగా ఉంటూ అనేక సంక్షేమ పథకాలతో పాటు ప్రజల బాబగోగులను చూసుకునే ప్రభుత్వ అధికారులపై దాడులు హేయమైన చర్య అని ఎంపీడీవోల సంఘం రాష్ట్ర అధ్యక్షులు తేళ్లూరి శ్రీనివాసరావు అన్నారు. మణుగూరు ఎంపీడీవో కార్యాలయం వద్ద గురువారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఇతర అధికారులపై దాడికి నిరసనగా టీజీఈ జేఏసీ పిలుపు మేరకు నల్ల రిబ్బన్లతో నరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఉద్యోగులపై జరిగిన దాడులను తీవ్రంగా ఖండించాలని అన్నారు. ప్రజాభిప్రాయం సేకరణకు వెళ్లిన కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఇతర అధికారులపై దాడికి పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో పి. వెంకటేశ్వర్లు. సెక్రటరీలు మణికిరణ్, ప్రసాద్, విజయకుమార్, సంధ్య, విజయలక్ష్మీ, పూజ తదితరులు పాల్గొన్నారు.

## కోట మైసమ్మ ఆలయం వద్ద మంచినీటి బోరుకు మరమ్మత్తులు



కామేపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త: కామేపల్లి మండలం కొత్తలింగాల కోట మైసమ్మ ఆలయం వద్ద మంచినీటి బోరుకు గురువారం మరమ్మత్తు పనులు నిర్వహించారు. పంచాయితీ స్పెషల్ ఆఫీసర్ జి.రవీందర్, స్థానిక పంచాయితీ కార్యదర్శి యాకయ్య సారథ్యంలో బోరు మెకానిక్ ఎర్రబోయిన లక్ష్మీనారాయణ హ్యాండ్ బోరుకు రిపేర్ పనులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి పుల్లయ్య స్వామి, భక్తులు, గ్రామస్తులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సహకార వారోత్సవాలు



మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్13: మణుగూరు మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో గురువారం 71వ అఖిల భారత సహకార వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. తొలుత పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఈవో జ్ఞానదాసు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 'ది ఇన్నర్ వరల్డ్ ఆఫ్ చిల్డ్రన్' పుస్తక ఆవిష్కరణ చేసిన కలెక్టర్

కొత్తగూడెం టౌన్, నవంబర్ 14 - ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు న్యాయవాది మహమ్మద్ సాదిక్ పాషా రచించిన 'ది ఇన్నర్ వరల్డ్ ఆఫ్ చిల్డ్రన్' పుస్తకాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ఆవిష్కరించారు. జిల్లా కలెక్టరేట్ లో జరిగిన బాలల దినోత్సవ వేడుకల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ బాలల సైకాలజీ పై సాదిక్ పాషా రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విధ్య చందన, జిల్లా సంక్షేమ అధికారి లేనినా స్వర్ణలత, ఛైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్పర్సన్ జీ.భారతరాణి, ఛైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యురాలు యస్.సుమిత్ర దేవి, సేవ్ మున్సిపాలిటీ సేవ్ కొత్తగూడెం కన్వీనర్ మహమ్మద్ జలాల్ తదితరులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో అధికారులు, కార్యదర్శులు నిరసన

కామేపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త: వికారాబాద్ జిల్లాలో కలెక్టర్ ఇతర అధికారులపై జరిగిన దాడికి నిరసనగా కామేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట గురువారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నల్ల రిబ్బన్లు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులపై దాడిని కామేపల్లి మండల పంచాయితీ కార్యదర్శుల సంఘం, ఎంపీడీవో, ఎంపీవో, కార్యాలయ సిబ్బంది తీవ్రంగా ఖండించారు. దాడి అమానుషం అమానుషం అన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎంపీడీవో జి.రవీందర్, ఎంపీవో పి.ప్రభాకర్‌రెడ్డి, ఏపీవో అద్దంకి శ్రీరాణి, ఈసీ దామాల వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ మైలవరపు సాంబశివరావు, మండల పంచాయితీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు ఎండీ ఫజల్, ప్రధాన కార్యదర్శి జె.రాంలాల్, ఉపాధ్యక్షులు ప్రవీణ్, అనిత, పంచాయితీ కార్యదర్శులు జి.శంకర్, విక్రమ్, నాగేంద్రబాబు, రాంబాబు, రాజేందర్, నాగలక్ష్మీ, పంచాయితీ కార్యదర్శులు, ఎంజిఎన్ఆర్ ఇజీఎస్ సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోయగూడెం ఉపరితల గనిలో బొగ్గు నాణ్యత వారోత్సవాలు

**టేకులపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 14:** ఇల్లందు ఏరియా కోయగూడెం ఉపరితల గని నందు గురువారం బొగ్గు నాణ్యత వారోత్సవాలను గని మేనేజర్ సౌరబ్ సుమన్ నాణ్యత పతాకాన్ని ఆవిష్కరించి ప్రారంభి0చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తి రవాణా మరియు అన్ని రంగాలలో కొత్త రికార్డులు సృష్టిస్తూ ముందుకు సాగుతుందని, దక్షిణ భారతదేశంలోనే అగ్రగామి బొగ్గు ఉత్పత్తి సంస్థ అయిన మన సింగరేణి అన్ దేశంలోని వివిధ సంస్థలకు ముఖ్యంగా విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు నాణ్యమైన బొగ్గును గత 134 సంవత్సరాలుగా సరఫరా చేస్తూ మన దేశ ఆర్థిక ప్రగతిలో సుస్థిర స్థానం సంపాదించుకున్నదని, అయితే ప్రస్తుత పోటీ మార్కెట్లో ఇతర బొగ్గు సంస్థలకు దీటుగా సింగరేణి సంస్థ కూడా తన బొగ్గు నాణ్యత ప్రమాణాలను మరింతగా పెంచుకోవాల్సిన



అవసరం ఎంతో ఉందని, ఏ సంస్థకైనా దాని మనుగడను మరియు పురోభివృద్ధి ఆ సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకతలతో పాటు ఉత్పత్తి అయిన వస్తూ నాణ్యత పై ఆధారపడి ఉంటుందని తెలిపారు. అదేవిధంగా నాణ్యమైన బొగ్గు ఉత్పత్తికి ప్రతి సింగరేణియుడు తన వంతు కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని, నాణ్యమైన బొగ్గును సరఫరా చేయడం మన వినియోగదారుల పట్ల మన కర్తవంగా భావించాలని, అప్పుడే మనకు మన వినియోదారుల సంపూర్ణ విశ్వాసాన్ని పొందడం సాధ్యమవుతుందని విషయాన్ని మనం గ్రహించాలని అంతే కాకుండా నాణ్యమైన బొగ్గు సరఫరా ద్వారా తక్కువ ధరకే విద్యుత్ ఉత్పాదక సాధ్యమై తద్వాల వినియోగదారులకు ఆర్థిక భారం తగ్గి లబ్ధి చేకూరుతుందని తెలిపారు. అదేవిధంగా బొగ్గు నాణ్యత వారోత్సవాల సందర్భంగా ఉద్యోగులచే నాణ్యత ప్రమాణ ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలోఅధికారులు రవికుమార్, బ్రహ్మం, విశ్వనాథ రెడ్డి, గుర్తింపు సంఘం పిట్ అన్ కార్యదర్శి సర్వర్, ప్రతినిధ్య సంఘం పిట్ కార్యదర్శి అశోక్ ఇతర అధికారులు మరియు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** చాచా నెహ్రూ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం నవంబర్ 14న జరుపుకునే బాలల దినోత్సవాన్ని ప్రయివేటు, ప్రభుత్వ పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని కొన్ని పాఠశాలల్లో విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి పాఠాలను బోదించారు. మరి కొన్ని పాఠశాలల్లో విద్యార్థులకు క్రీడాపోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని మార్గదర్శిని, మాంటిస్సోరి, మాస్టర్‌మైండ్స్, కాకతీయ, ప్రియదర్శిని, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులందరూ చక్కగా చదువుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని పేర్కొన్నారు. నేటి సమాజంలో చెడు వ్యసనాలకు, మొబైల్‌ఫోన్‌లకు దూరంగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు విద్యార్థుల నడవడికను ఎప్పటికప్పుడు గమనించాలని పేర్కొన్నారు. పాఠశాలల్లో సైతం విద్యార్థులకు విద్యాబుద్ధులతో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులను ఎప్పటికప్పడు మోటివేట్ చేసుకుంటూ విద్యార్థులను చదువుపై మక్కువ పెంచుకునేలా లక్ష్యాన్ని ఎంచుకుని ఎలా అధిగమించాలో వివరించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో ఏర్పాటు చేసిన సాంస్కృతి కార్యక్రమాలు ఎంతగానో ఆకుట్టుకున్నాయి.

## నాణ్యతతో కూడిన బొగ్గు ఉత్పత్తే లక్ష్యం

**ఇల్లెందు అర్బన్, ప్రభతవార్త:** సింగరేణి సంస్థ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే నాణతతో కూడిన బొగ్గు ఉత్పత్తే లక్ష్యంగా ఉద్యోగులు పనిచేయాలని ఓయస్డీ కృష్ణయ్య, ఎస్వోటూ జీఎం బొల్లం వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం జీఎం కార్యాలయం ఆవరణలో బొగ్గు నాణ్యతా వారోత్సవాలు(2024)ను వారు ప్రతిజ్ఞ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తి, రవాణాలో రికార్డులను సృష్టిస్తూ ముందుకు సాగుతుందన్నారు. దేశంలోని విద్యుత్తు ఉత్పత్తి సంస్థలకు గత 134 సంవత్సరాలు సింగరేణి బొగ్గును సరఫరా చేస్తుందని అన్నారు. ఇతర బొగ్గు సంస్థలకు దీటుగా సింగరేణి సంస్థసైతం బొగ్గు నాణ్యతా ప్రమాణాలను పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును అందించనప్పుడే సంస్థ అభివృద్ధి పథంలో మార్కెట్ రంగంలో అగ్రగామిగా ఉంటుందని అన్నారు. నాణ్యమైన బొగ్గు సరఫరా ద్వారా విద్యుత్ ఉత్పాదక సాధ్యమై తద్వారా వినియోగదారులకు విద్యుత్తు బారం తగ్గుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు రక్షణ అధికారి రామస్వామి, ఇంజినీర్ నరసింహారావు, డీజీఎం(సివిల్)రవికుమార్, డీజీఎం(సర్వే)బాలాజీ, నాణ్యతాధికారి రామదాసు, పర్యావరణ అధికారి ధనుంజయ్‌రెడ్డి, మేనేజర్ పులి పూర్ణచందర్, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి వనసమారాధనకు మంత్రి కొండా సురేఖ

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:** ఈ నెల 24వ తేదీన నిర్వహించనున్న పద్మశాలీ వనసమారాధన మహోత్సవానికి రాష్ట్ర అటవీ, దేవాదాయ, పర్యావరణ మాత్యులు కొండా సురేఖ హాజరుకానున్నట్లు ఇల్లెందు పద్మశాలీ సంఘం అధ్యక్షుడు గోచికొండ సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లో మంత్రిని కలిసి ఆహ్వాన పత్రిక అందజేసినట్లు తెలిపారు. వనసహారాధన కార్యక్రమానికి హాజరవుతానని మంత్రి హామిఇచ్చినట్లు పేర్కొన్నారు. మంత్రిని ఆహ్వానించిన వారిలో రాష్ట్ర సంఘం అధ్యక్షుడు వల్లకాటి రాజ్‌కుమార్, రాష్ట్ర సీనియర్ నాయకులు గుంటి నగేశ్; ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాస్, గౌరవ సలహాదారు ఊరుగొండ ధనుంజయ్, ఉపాధ్యక్షుడు సిరిమల్ల రాజు, ప్రధాన కార్యదర్శి దోమల మహేశ్వర్, పర్శ రాధాకృష్ణ ఉన్నారు.



## ప్రమాదానికి గురైన సెక్యూరిటీ గార్డుకు ఆర్థిక సహాయం

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:** ఏరియాకు చెందిన ప్రయివేటు సెక్యూరిటీ గార్డు గోపాలకృష్ణ ప్రమాదావశాత్తు ప్రమాదానికి గురై మూడు నెలలుగా విధులకు హాజరవ్వకపోవడం వల్ల కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన తోటి సెక్యూరిటీ గార్డులు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. తోటి సెక్యూరిటీ గార్డులందరూ కలిసి రూ.18500లను తమవంతుగా జీఎం జాన్ ఆనంద్, ఓయస్డీ కృష్ణయ్య చేతులమీదుగా సెక్యూరిటీ గార్డు కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తోటి కార్మికుడు ఆపదలో ఉన్న విషయాన్ని గమనించి ఐక్యతగా ముందుకు వచ్చి ఆర్థిక సహాయాన్ని అందించడం అభినందనీయమన్నారు. కష్టాల్లో ఉన్న వారికి సహాయం చేయాలన్న ఆలోచన రావడం గొప్ప విషయమన్నారు. భవిష్యత్తులో సైతం ఒకరికి ఒకరు అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం బొల్లం వెంకటేశ్వర్లు, సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి, ప్రాతినిధ్య సంఘం ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ఫిట్ సెక్రటరీ వీరన్న, బీఎంఎస్ వైస్ ప్రెసిడెంట్ సైదులు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేను కలిసిన ఆర్యవైశ్యులు

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** ఆర్యవైశ్య మహాసభ, వాసవి క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్న కార్తీకమాస వనసమారాధన మహోత్సవానికి హాజరవ్వాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావుకు ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఇల్లెందు ఆర్యవైశ్య మహాసభ మండల, పట్టణ అధ్యక్షుడు ప్రొద్దుటూరి నాగేశ్వర్‌రావు, ఆర్వపల్లి రాధాకృష్ణ మాట్లాడుతూసంవత్సరానికి ఒకసారి నిర్వహించు కుంటున్న ఈ కార్యక్రమంలో కులబాందవులందరం సామూహిక భోజనాలను నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. ఈ నెల 17వ తేదీ ఆదివారం రొంపేడు మామిడితోట నుందు జరిగే వనభోజనాలు కులబాంధవులందరూ హాజరుకావాలని కోరారు. .




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## ప్రజల పక్షాన నిలబడే పార్టీ సిపిఐ..

**..టేకులపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 14:** టేకులపల్లి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆవిర్భవించి వందేళ్లు అవుతున్న సందర్భంగా గ్రామ గ్రామాన ఆ ఉత్సవంతో నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాల బాధ్యులు, సానుభూతిపరులు, ఎర్రజెండా పరోభివృద్ధికి సైనికుల పని చేయాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కౌన్సిల్ సభ్యుడు గుగులోత్ రామ్ చందర్ అన్నారు. గురువారం స్థానిక కార్యాలయంలో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. 1925వ సంవత్సరంలో పేదలు, బడుగు, బలహీన వర్గాలు ,కార్మికులు, కర్షకుల కోసం సిపిఐ పార్టీ ఆవిర్భించిందన్నారు. ఈ నూరేళ్లలో అనేక కష్టాలు, నష్టాలు ఆటుపోట్లు ఎదురు అయ్యాయని, ఈ సుదీర్ఘ పోరాటంలో ఎన్నో త్యాగాలు ఉన్నాయన్నారు. ప్రజల పక్షాన నిలబడిన సిపిఐ నేటికీ కూడా ఎర్రజెండా రెపరెపలాడుతూనే ఉందని అన్నారు. గ్రామంలో విస్తృతంగా సిపిఐ సభ్యత్వం పునరు దకరణ జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల తశీల్దార్ నాయకులు ఎజ్జు భాస్కర్, బానోత్ వీరన్న, ఇస్లావత్ రవీందర్, శ్రీను, భద్రయ్య, శ్రీరాములు, లక్ష్మణ్, సతీష్, సోనీ తదితరులు పాల్గొన్నారు.

## పలు పాఠశాలలో బాలల దినోత్సవం



**టేకులపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 14:** బేతంపూడి, బొమ్మనపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలతో పాటు పలు పాఠశాలలో బాలల దినోత్సవం జరుపుకున్నారు. చిన్నారులు ఆటపాటలతో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడారు. నేటి బాలలే రేపటి పౌరులని మన దేశ భవిష్యత్తు మంచి పౌరుల మీద ఆధారపడుతుందని నమ్మడం వల్లే పిల్లలంటే ఇష్టం ఏర్పడిందని అందుకే నెహ్రూ పుట్టినరోజును జాతీయ బాలల దినోత్సవంగా జరుపుకుంటామని అన్నారు . ప్రతి వ్యక్తి జీవితంలో బాల్యం అనేది చాలా అమూల్యమైనదన్నారు. పాఠశాలల ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. పిల్లలు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తారా సింగ్, ఎం జ్యోతిరాణి, ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, సరోజ్ కుమార్, సైదులు, గోపాలకృష్ణ, ధన పూర్ణ, సురేష్, నాగలక్ష్మి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పొగాకు లక్ష్మి, టీచర్లు పద్మ , నీరజ షారోన్, అంగన్వాడి టీచర్లు గుర్రం విజయలక్ష్మి, సీఆర్పీ అబ్బయ్య, ఎండిఎం వర్కర్ సరోజ, పార్వతి, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి హక్కుల కోసం పోరాడుతాం...

**టేకులపల్లి, ప్రభాతవార్త** ఆదివాసి హక్కుల పోరాట కోసం అన్ ప్రతి ఒక్కరం పోరాడుతామని టేకులపల్లి మండల తుడుం దెబ్బ అధ్యక్షులు తాటి రవి అన్నారు. .భద్రాద్రి జిల్లా తుడుండెబ్బ అధ్యక్షుడు గా దుగ్గరాపు వీరభద్రం ను ఎన్నుకున్నందుకు టేకులపల్లి మండల కమిటీ సభ్యులు పాయం శ్రీను, గొగ్గేల అశోక్, మోకాళ్ళ సునీల్, బిజ్జ కిరణ్, బీజ్జశ్రీకాంత్, జోగ వంశీ, జొగ భరత్, వట్టం నాగేందర్, సెట్టిపల్లి శివ., హర్షం వ్యక్తం చేశారు.

## టేకులపల్లిలో నాటు సారా పట్టివేత

**టేకులపల్లి,ప్రభాతవార్త :** దాస్తండా పంచాయతిలో గుడుంబాను టేకులపల్లి పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై పోగుల సురేష్, ఎక్సైజ్ ఎస్సై అచ్చారావు తెలిపిన వివరాల ప్రకారం....దాస్తాండ పంచాయతీలో ఓ ఇంట్లో తనిఖీ చేయగా నాలుగు లీటర్ల గుడుంబాను పట్టుకున్నట్లు తెలిపారు. బానోత్ రామా ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. గోలియా తండలో మూడు సుందర్ ఇంటి వద్ద 15 లీటర్ల నాటు సారా తయారీ కోసం వాష్ ను పట్టుకున్నట్లు తెలిపారు. గుడుంబా తయారు చేసినట్లయితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు.

## . విద్యార్థులకు అంతరాయం కలిగిస్తున్న షాపులు

### ఆదాయమెరుగని పాఠశాల
### అడ్డదారిలో విద్యుత్‌మీటర్లు
### పంచాయితీ పర్మిషన్లు ఎవరిచ్చారు..



**దమ్మపేట రూరల్, నవంబర్ 14, ప్రభాతవార్త :**

పాఠశాలలో విద్యాబుద్దులు నేర్చుకోవాల్సిన విద్యార్థులకు పాఠశాల పరిసర ప్రాంతాలు ఆహ్లాదంగా, చదువులకు ఉపయోగపడే విధంగా చక్కటి సూక్తులతో, దేశభక్తుల చిత్ర పటాలతో అందంగా ఉండల్సింది పోయి, చుట్టూ మూసి ఉన్న షాపుల సముదాయంతో గందరగోళంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల దర్శనమిస్తుంది. అసలే తెలంగాణ ప్రభుత్వం విద్యకు పెద్దపీఠ వేస్తుందని ప్రసంగాలు చేస్తుంటే , పాఠశాల ఆవరణ బయట మాత్రం ఆహ్లాదకరంగా ఉనిపంచకుండా పోయిందని గ్రామస్థులు కొందరు విమర్శిస్తున్నారు. గతంలో పంచాయితీ పాలకమండలి, పాఠశాల విద్యాకమిటీ సంయుక్త సమావేశంలో గత రెండేళ్ళ క్రితం చేసిన తీర్మానం ప్రకారం పాఠశాల ప్రహరీకి బయట ఉన్న స్థలంలో మినీ షాపులకు అనుమతులు ఇచ్చారు. వీటి ఉద్దేశం మంచిదే ఐనప్పటికీ కాలనుగుణంగా ఈ షాపులు వలన తలనొప్పులు తెచ్చి పెడుతున్నాయని కొందరు బాహాటంగా విమర్శిస్తున్నారు. అనాడు పాఠశాల లో మరుగుదొడ్ల శుభ్రతకు, పాఠశాల మెయింటినెన్స్‌కు సంబంధించి ఖర్చులు పంచాయితీ వారిచేత అందించాలనే ప్రభుత్వ నిబంధనల ప్రకారం , పాఠశాలకు కొంతమేరకు ఆదాయవనరుగా ఈ షాపులు ఉపయోగపడతాయనే ఉద్దేశ్యంతో ప్రైవేట్ వ్యక్తులకు స్థలాన్ని అద్దెకు ఇచ్చారని తెలుస్తుంది. కొంతకాలం వరకు షాపు యజమానులు సక్రమంగానే అద్దెలు క్రమం తప్పకుండా చెల్లించడంతో అప్పటిలో పాఠశాల మెయింటినెన్స్ బాగానే సరిపోయింది. కానీ రాను రాను షాపుల యజమానులు తమ రాజకీయ పలుకుబడితో బడికి చెల్లించాల్సిన మినిమం అద్దెకూడా చెల్లించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. దీని వలన పాఠశాలలో కనీస వసతుల సౌకర్యం కూడా ప్రశ్నార్ధకంగా మారింది. అంతేకాగ అక్కడ పనిచేసే వర్కర్‌కు కూడా నెలసరి జీతం క్రమం తప్పకుండా చెల్లించాలంటే కొంత ఆర్ధిక ఇబ్బంధులను ఎదుర్కొంటున్నట్లు తెలుస్తుంది. ఈ షాపుల వలన పాఠశాలకు ఆదాయం వచ్చే సంగతి దేవుడెరుగు – అవి తలనొప్పిగా మారుతున్నాయని కొందరు ఉపాధ్యాయ సిబ్బంధి బహిర్గతం చేస్తున్నారు.

పాఠశాల విద్యార్ధులకు అంతరాయం :

పాఠశాల అవుట్ బెల్ కొట్టగానే ప్రధాన రహదారి పైకి పరిగెడుతూ విద్యార్థులు బయటకు వస్తుంటారు. అటుగా స్పీడ్‌గా వస్తూపోతూ ఉండే వాహనాలకు విద్యార్థులు బయటకు వస్తున్నారనే సంగతి తెలిసే అవకాశం లేదు. ఎందుకంటే ప్రహరీ ఆనుకొని ఉన్న షాపులు రోడ్డు వరకు ఉన్న సరుకులతో మూసి ఉంటుంది గనుక. ఏదేని ప్రమాదం సంభవిస్తే అందుకు కారకులెవరనేది..? ప్రశ్న. దానికి తోడుగా ఈ పాఠశాల వద్ద స్పీడ్ బ్రేకర్లు గానీ, ప్రమాద హెచ్చరికల సూచిక బోర్డులుగానీ ఎక్కడా కనిపించవు. అందువల్ల విద్యార్ధులకు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. దానికి తోడుగా పదవతరగతి విద్యార్థులు తరచుగా పాఠశాలకు సైకిల్‌పై, లేదా నడుచుకుంటూ వస్తుంటారు. వారిని ఫాలో చేసుకుంటూ కొందరు అల్లరి మూకలు షాపుల వద్దకు పని ఉన్నట్లు రావడంతో విద్యార్థినిలు ఇబ్బంధులు ఎదుర్కొంటున్నట్లు విద్యార్థి తల్లిదండ్రులు కొందరు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ షాపుల వలన వచ్చే ఆదాయం కంటే అనర్థాలే ఎక్కువగా ఉన్నాయని స్థానికులు కొందరు చర్చించుకుంటున్నారు.

అడ్డదారిలో విద్యుత్‌మీటర్లు :

ఇక్కడ పెట్టుకున్న షాపులకు విద్యుత్ మీటర్లు అడ్డదారిలో ఇచ్చారనే విమర్శలు ఎక్కువగా ఉన్నాయి. అంతా సక్రమంగా ఉంటే ఎవరికీ ఇబ్బంది లేదు. గానీ ఒకరికి ఓ విధంగా, మరొకరికి మరో విధంగా విద్యుత్ శాఖాధికారుల తీరు ఉండటంతో కొందరు షాపు యజమానులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో , పాఠశాల వద్ద అల్లర్లు, వాదనలతో విద్యార్థులకు ఇబ్బంధులు తలెత్తుతున్నాయి. వాస్తవంగా షాపులకు విద్యుత్ మీటర్లు ఇవ్వాలంటే ఎన్నో విధాలుగా అనుమతులు ఉండాల్సి ఉంది. కనీసం పంచాయతీ అధికారులు కూడా పర్మిషన్ ఇవ్వకుండా ఇక్కడి షాపులకు ఎలా విద్యుత్ మీటర్లు ఇచ్చారనేది ప్రశ్నార్థకంగా మారింది. అనేక ఇబ్బంధులతో ఇక్కడ షాపులను ఉంచడానికి గల కారణం తెలియడంలేదు. ఒక ప్రక్కన పాఠశాలకు ఉపయోగం లేదు. రహదారుల పై ట్రాఫిక్ ఇబ్బంధులు తప్పవు, మరొక ప్రక్కన విద్యార్థులకు రక్షణ లేదు. అన్నింట కంటే ముఖ్యంగా విద్యార్థులకు పాఠశాల వాతావరణల లేక చదువులు అటకెక్కుతున్నాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. వీటిపై అధికారులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.

## నేడు క్యాంప్ కార్యాలయంలో తుమ్మల జన్మదిన వేడుకలు

**దమ్మపేట, నవంబర్ 14 ప్రభాతవార్త:**

మండలంలోని గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు జన్మదిన వేడుకలు నినర్వహించనున్నట్లు క్యాంప్ ఇంచార్జి వట్టి వెంకట్రావు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో జరిగే ఈ వేడుకలో మండలంలోని కాంగ్రెస్ నాయకులు అందరూ పాల్గొనాలని కోరారు.

## అంతర్ కళాశాల పోటీల్లో వ్యవసాయ విద్యార్థుల ప్రతిభ





**అశ్వారావుపేట రూరల్, నవంబర్ 14 ప్రభాతవార్త:**

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం అంతర్ కళాశాల సాంస్కృతిక పోటీల్లో స్థానిక వ్యవసాయ విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. మూడు రోజుల పాటు సిరిసిల్లలో జరిగిన పోటీల్లో పలు పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు బహుమతులు సాధించారు. సోలో క్లాసికల్ ప్రథమ బహుమతి ఆదిత్య, సోలో ఫోక్‌ప్రథమ బహుమతి అఖిల, గ్రూప్ డాన్స్ ప్రథమ బహుమతి ఎం అఖిల, ఎం యామిని, రీచా, నాగరాణి, నీతా ఆనంద్‌లు బహుమతులు అందుకున్నారు. వీరిని కళాశాల అసోసియేట్ డీన్ హేమంత్ కుమార్ అభినందించారు.

## పాఠశాలలో ప్రముఖుల విగ్రహాల ఏర్పాటు



**అశ్వారావుపేట రూరల్, నవంబర్ 14 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని మామిళ్ళవారిగూడెం ప్రాథమిక పాఠశాలలో దాతల సహకారంతో సరస్వతి దేవి, మహాత్మగాంధీ, డాక్టర్ బాబ సాహెబ్ అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటు చేశారు. వీటిని గురువారం పలువురు అతిథుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ముందుగా బాలల దినోత్సవం పురస్కరించుకొని జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో విగ్రహాల దాతలు మైదుకూరు మనోహర్, చిదిరాల నాగేంద్రరావు, కూరపాటి నరేష్‌లత పాటు నాయకులు జూపల్లి రమేష్, ఎంఇఓ ప్రసాదరావు, హెచ్ఎం నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు టేకులతండాలో ప్రత్యేక గ్రామసభ

### ఏర్పాట్లను పూర్తి చేసిన అధికారులు, ఉద్యోగులు

**కామేపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం టేకులతండాలో శుక్రవారం ఉదయం 9గంటలకు ప్రత్యేక గ్రామ సభను నిర్వహించనున్నారు. గిరిజన హక్కుల కోసం పోరాడిన వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, ఆదివాసీల ఆరాధ్య దైవం బిర్సా ముండ జయంతిని గిరిజన ఆత్మగౌరవం దినోత్సవంగా జరుపుకుంటున్న నేపథ్యంలో ప్రత్యేక గ్రామ సభను నిర్వహించనున్నారు. సభలో పిసా చట్టం, అటవీ హక్కుల చట్టం, గిరిజన హక్కులు, సాధికారత, అభివృద్ధి, గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళిక వంటి ముఖ్యాంశాలపై చర్చించనున్నారు. సభలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. అందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ఇప్పటికే అధికారులు, ఉద్యోగులు పూర్తి చేశారు. ఈ సభలో గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మహిళలు, యువజనులు, అంగన్వాడీలు, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు తదితరులు విరివిగా పాల్గొని విజయవంతం చేయాలని ఆ పంచాయితీ స్పెషల్ ఆఫీసర్ భూక్యా శంకర్, కార్యదర్శి బి.నాగేంద్రబాబులు గురువారం కోరారు.




## అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## మన్యం రమేష్ కు ఆత్మీయ సత్కారం

**దమ్మపేట: ఏజెన్సీ: నవంబర్ 14 :ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షుడు మన్యం రమేష్ బాబు ను దమ్మపేట పశువైద్యాధికారులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో 15 సంవత్సరాలు పాటు మండల పరిధిలో పశువైద్యాధికారిగా విధులు నిర్వహించిన మన్యం రమేష్ బాబు రాష్ట్ర వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికవ్వటం చాలా సంతోషమని, అధ్యక్ష పదవి చేపట్టిన తర్వాత మొట్ట మొదటిసారి దమ్మ పేట పశు వైద్యశాలకు విచ్చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ బాబును సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట పశువైద్యాధికారిని తేజ రాణి, పట్వారి గూడెం డాక్టర్ ప్రశాంత్ ,నాగుపల్లి డాక్టర్ శ్యాంబాబు, రాకేష్ రెడ్డి ,షరీఫ్ వరప్రసాద్ ,మన్మథరావు తదితరులు పాల్గొన్నారు.

## అంకంపాలెం పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు



**దమ్మపేట, నవంబర్ 14 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని అంకంపాలెం ఆశ్రమ గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో గురువారం నెహ్రూజయంతి సందర్భంగా బాలల దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినిలు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు తరగతి గదిలో పాఠాలు బోధించారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఇదిలా ఉండగా ఇటీవల జరిగిన క్రీడా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థినిలను అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శారద, వార్డెన్ నాగమణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో జిల్లా వ్యవసాయ అధికారి పర్యటన



**దమ్మపేట, నవంబర్ 14 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యవసాయ అధికారి బాబూరావు గురువారం మండలంలో పర్యటించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలోని నాచారం, దమ్మపేట ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీలు చేసిన ఆయన సెంటర్ నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. రైతు యార్డ్ వద్దకు వచ్చిన దగ్గర నుండి వారి ధాన్యం యొక్క తేమశాతం రిజిస్టర్‌లో నమోదు చేసుకోవాలన్నారు. సెంటర్‌లో ఎన్ని వరి కుప్పలు ఉన్నాయి, ఎంత క్వాంటిటి అనే సమాచారం ఎప్పటికప్పుడు రిజిస్టర్‌లో పొందుపరచాలన్నారు. రైతులు తప్పకుండా తూర్పారబట్టిన తరువాతే కాటాలు వేయాలన్నారు. అదే విధంగా ప్రభుత్వం రైతులకు రూ.500ల బోనస్ ఇస్తుంది కాబట్టి దళారీలను నమ్మకుండా సెంటర్‌లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎఓ చంద్రశేఖర్‌రెడ్డి, ఎఇఓ దీప్తి, వినోద్, జిసిసి మేనేజర్, సెంటర్ ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.

# అండర్ రైల్వే బ్రిడ్జి ఏర్పాటుకు రైల్వే అధికారులు పరిశీలన

కారేపల్లి నవంబర్ 14 (ప్రభాతవార్త)

కారేపల్లి డోర్నకల్ రహదారి మార్గంలో రొట్టెమాకురేవు గ్రామం వద్ద ప్రస్తుతం ఉన్న రైల్వే గేటు స్థానంలో అండర్ రైల్వే బ్రిడ్జి ఏర్పాటు కోసం గురువారం సెంట్రల్ రైల్వే సర్వే అధికారులు 9 మంది బృందం పరిశీలనకు వచ్చారు. ఎమ్మార్వో సంపత్ కుమార్ రైల్వే అధికారులు రైల్వే గేట్ వద్ద పరిశీలిస్తుండగా కాంగ్రెస్ నాయకులు అడ్డ గోడ ఐలయ్య వచ్చారు రైల్వే అధికారులు ఎమ్మార్వో తో ఐలయ్య మాట్లాడుతూ గతంలో జరిగిన విషయాలు అండర్ బ్రిడ్జి ఏర్పాటుతో పడే ఇబ్బందులు వారికి వివరించారు. ఈ రహదారి మార్గం ఏర్పాటుతో 15 గిరిజన గ్రామాలకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు గతంలో రైల్వే గేటు ఏర్పాటు



చేయాలని రైల్వే శాఖ ప్రతిపాదించినప్పుడు ఈ ప్రాంత ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారని అన్నారు దాంతో అధికారులు అండర్ బ్రిడ్జి ప్రతిపాదనను విరమించుకున్నట్లు తెలిపారు రైల్వే గేటు ప్రక్కనే బుగ్గ వాగు వర్షాకాలంలో ఉధృతంగా ప్రవహిస్తుండడంతో అండర్ బ్రిడ్జి ఏర్పాటు సాధ్యపడదని రైల్వే ఉన్నతాధికారులకు తెలియజేయడం జరిగిందన్నారు ఇటీవలే ఈ రహదారి మార్గానికి అనుగుణంగానే సుమారు ఆరు కోట్ల రూపాయల వ్యయంతో బీమల వారి గూడెం పేరుపల్లి గ్రామాల మధ్య బీటీ రోడ్డు నిర్మాణం పూర్తయింది అన్నారు అర్థాంతరంగా రైల్వే అధికారులు వచ్చి అండర్ బ్రిడ్జి ఏర్పాట్లు చేస్తామండటం సరైన నిర్ణయం కాదన్నారు ఇప్పటికైనా రైల్వే అధికారులు అండర్ బ్రిడ్జి ప్రతిపాదనను విరమించుకొని ప్రస్తుతం ఏర్పాటు చేసిన రైల్వే గేటు యధావిధిగా కొనసాగేలా చూడాలని లేకపోతే ఫ్లయ్ ఓవర్ నిర్మాణం చేపడితే 30 గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు ఈ విషయమై రైల్వే అధికారులతో సంప్రదిస్తామని గతంలో జరిగిన విషయాలపై పరిశీలించిన తర్వాతనే నిర్ణయం తీసుకుంటామన్నారు. పరిస్థితి గమనించిన తర్వాత రైల్వే అధికారులు సర్వే చేయకుండానే వెళ్లిపోయారు.

# రైతుల సంక్షేమమే సహకార సంఘం లక్ష్యం

కారేపల్లి నవంబర్ 14 (ప్రభాతవార్త)

రైతుల సంక్షేమమే సహకార సంఘం లక్ష్యమని రైతులకు మరిన్ని సేవలు సమకూర్చటానికి కృషి చేస్తుందని సహకార సంఘం డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య అన్నారు మండల కేంద్రమైన కారేపల్లి లో గల విశాల సహకార పరపతి సంఘం కార్యాలయంలో గురువారం సహకార వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు.సహకార జెండాను డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య ఎగరవేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సింగరేణి మండలంలో రైతులు వరి ధాన్యం అమ్ముకునేందుకు వీలుగా ఐదు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వము ఏర్పాటు చేసింది అన్నారు ప్రభుత్వం ప్రకటించిన



సన్న రకం వరి మద్దతు ధర 2320 రూపాయల తో పాటుగా 500 రూపాయలు బోనస్ అందజేస్తుందని ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని కోరారు రైతులను వడ్డీ వ్యాపారస్తుల చెర నుండి రక్షిస్తుందన్నారు . రైతులకు అందుబాటులో ఉండే విధంగా ఎరువులు విత్తనాలు సమయానుకూలంగా అందించడంతోపాటు ఇతర కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు పరపతేతర వ్యాపారలైన ఫెర్టిలైజర్, ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు చేసి రైతులను ఎన్నో విధాలుగా ఉపయోగపడుతుందన్నారు సొసైటీ ద్వారా మరిన్ని సేవలను తీసుకురావటానికి పాలకవర్గం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశాలతో ముందుకు పోతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం వ్యవసాయ సీజన్లో కొత్త రుణాలు ఇవ్వటానికి రైతుల వద్ద నుండి దరఖాస్తులు తీసుకున్నామని త్వరలో రుణాలు అందజేస్తామని పేర్కొన్నారు.. ఈకార్యక్రమంలో డీసీసీబి మేనేజర్ బాల రవికుమార్, సూపర్ వైజర్ కొంగర వేణు, డైరక్టర్లు బానోత్ హిరాలాల్, దేగల ఉపేందర్, కార్యదర్శి బొల్లు హనుమంతరావు రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా నంబూరి వారి నిశ్చితార్థ వేడుక



వైరా, నవంబర్14,(ప్రభాతవార్త):

వైరా లయన్స్‌క్లబ్ సభ్యులు లయన్ నంబూరి రామారావు, శ్రీదేవి దంపతుల కుమార్తె అయిన సృజనకు ఒంగోలు వాస్తవ్యులు మట్టా రాజా, అన్నపూర్ణ దంపతుల కుమారుడు శ్రీహర్షతో ఖమ్మం హోటల్ సూర్యతేజలో నిశ్చితార్థ వేడుకలు గురువారం ఉదయం 10గంటలకు ఘనంగా జరిగింది. ఇరువురికుటుంబ సభ్యుల ఒకరినొకరు నిశ్చితార్థ పత్రాలను అందుకున్నారు. వీరి వివాహం డిసెంబర్ 6వ తారీఖు కమ్మవారి కళ్యాణ మండపంలో అర్ధరాత్రి 1.30 గంటల వరకు జరుగుతుందని ఇరువురి కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు, డాక్టర్ కాపా మురళీకృష్ణ, మాదినేని సునీత, రంగా వాసవి, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, రాయపూడి వెంకటేష్, రజిని దంపతులు, గజ్జల కృష్ణమూర్తి, మణి దంపతులు పెనుగొండ ఉపేందర్‌రావు, లగడపాటి ప్రభాకర్‌రావు, తోటకూర శ్రీకాంత్, మిట్టపల్లి శివ, మిట్టపల్లి రమణ, కొల్లా రాంబాబు, నూకల ప్రసాదరావు, నూకల శ్రీనివాసరావు, మిట్టపల్లి సత్యంబాబు, మిట్టపల్లి నాగి, మోహన్‌రెడినడ, పోలా శ్రీనివాసరావు, కనకదుర్గ ప్రసాద్, చింతనిప్పు వెంకటయ్య, పులి కృష్ణార్జున్‌రావు, వైశ్య ప్రముఖులు రంగా జనార్ధన్‌రావు, కొప్పురావూరి వెంకటకృష్ణ, కాటేపల్లి రామకృష్ణ, కాజా ప్రవీణ్‌కుమార్, పోలా వేణు, పాల్గొన్నారు.

## వాణి వివేకానంద విద్యాలయంలో బాలల దినోత్సవం



వైరా, నవంబర్14,(ప్రభాతవార్త):

వైరా మండల పరిధిలో గల వాణి వివేకానంద విద్యాలయంలో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ముందుగా పాఠశాలలోని ఏర్పాటు చేసిన జవహర్‌లాల్‌నెహ్రూ చిత్రపటానికి కరస్పాండెంట్ చుండూరి కోటేశ్వరరావు, ప్రిన్సిపాల్ వాణి పూలమాలలు వేసి నమస్కరించారు. అనంతరం మీద ఏసుదారణలో ఉన్న చిన్నారులను ప్రత్యేక అభినందించారు. ఈ సందర్భంగా కార్యక్రమాలు ఉద్దేశించి వారు మాటానడుతూ మన దేశ మొదటి ప్రధానమంత్రి జవహర్ నెహ్రూ పుట్టినరోజు బాలల దినోత్సవం జరుపుకోవడం ఎంతో సంతోషం, బాలబాలికలంటే నెహ్రూకు ఎంత ఇష్టమని నెహ్రూ కిరణీయముతో పిల్లలు మంచిగా చదువుకొని ఉన్నత స్థానాన్ని ఎదగాలని నేటి రోజుల్లోపిల్లలతో గడపడం తమకెంతో ఇష్టమని వారు తెలిపారు. అనంతరం పాఠశాల విద్యార్థులు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమంలో ప్రత్యేక అలంకరణ ఈ కార్యక్రమానికి పాఠశాల కన్వీనర్ గింజుపల్లి జనార్దన్, ప్రధానోపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని నింపిన జోనల్ మీట్

వైరా, నవంబర్14,(ప్రభాతవార్త):

వైరా సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలోనాగులు రోజులుగా నిర్వహించిన జోనల్ స్పోర్ట్స్ విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని నింపాయి. ఈ నెల11న ప్రారంభమైన ఈ క్రీడలు 14వ తేది గురువారంతో ముగిశాయి. చివరి రోజు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ డి.సమత అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు గెలుపు, ఓటమిలతో సంబంధం లేకుండా ప్రతి కాంపిటేషన్‌లో క్రీడా స్ఫూర్తితో పాల్గొని విజయం కోసం దీక్షతో కృషి చేయాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీరక ధృడత్వాన్ని ఇస్తాయన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## ఆశ్రమ ప్రభుత్వ పాఠశాలలో బాలల దినోత్సవం వేడుకలు



కారేపల్లి నవంబర్ 14 (ప్రభాతవార్త)

సింగరేణి మండలం రేలకాయలపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో గురువారంజోహార్ లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు స్వయం పాలన దినోత్సవం నిర్వహించి ఒకరోజు ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠాలు చెప్పారు ఈ సందర్భంగా ఏ హెచ్ ఎస్ రేలకాయలపల్లి ప్రధానోపాధ్యాయుడు ఎన్ నాగేశ్వరరావు మాట్లాడుతూ జోహార్ లాల్ నెహ్రూ చిన్న పిల్లలన్న గులాబి పువ్వులన్న చాలా ఇష్టం అన్నారు విద్యార్థులు రేపటి భావి భారత పౌరులు దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతులలో ఉందని కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అందుకోవాలని తెలిపారు పాఠశాల ఉపాధ్యాయుడు డిప్యూటీ వార్డెన్ బి వెంకటేశ్వర్లు పిల్లలను గాంధీ నెహ్రూ వేషధారణలతో పాటు ఆటపాటలు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు డి బిక్ష జి సక్రం బి వెంకటేష్ ఎం రాంబాబు డి తార సిహెచ్ వెంకటేశ్వర్లు జీ వెంకన్న ఎం శివ పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## పెండింగ్ వేతనాలు చెల్లించాలని కలెక్టర్‌కు వినతి



కారేపల్లి నవంబర్ 14 (ప్రభాతవార్త)

గత కొన్ని నెలలుగా వేతనాలు అందక ఆర్థికంగా తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నామని త్వరితగతిన చెల్లించాలని కోరుతూ కారేపల్లి గ్రామపంచాయతీ సిబ్బంది శుక్రవారం ఖమ్మం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు వినతి పత్రంలో గత నాలుగు నెలలుగా వేతనాలు గ్రామపంచాయతీ పంచాయతీ చెల్లించకపోవడంతో కుటుంబాల పోషణ ఇబ్బందికరంగా మారిందని అన్నారు. ఇటీవల రెండు నెలల వేతనం బ్యాంకులో జమ చేసి నెలలు దాటుతున్న ఇంతవరకు పైకము జమ కాలేదని పేర్కొన్నారు అదేవిధంగా సింగరేణి మండల గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు వినతి పత్రంలో తెలిపారు . సానుకూలంగా స్పందించిన కలెక్టర్ వేతనాలు వెంటనే వచ్చే విధంగా చూస్తానని హామీ ఇచ్చినట్లు సిబ్బంది తెలిపారు.ఈ కార్యక్రమంలో. గ్రామపంచాయతీ సిబ్బంది ఎస్.కె హుస్సేన్. కొమరయ్య గౌతమ్ .సుక్య .బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కల్లూరు ఏసిపి



*కల్లూరు, నవంబర్ 14, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని పుల్లయ్య బంజర్‌లో గల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కల్లూరు ఏసిపి రఘు పరిశీలించారు. రాత్రి సమయంలో కురిసిన అకాల వర్షం వలన ధాన్యం తడవగా కేంద్రాన్ని పరిశీలించి, రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా త్వరగా ధాన్యం కాటాలు నిర్వహించాలని, దళారులు కొనుగోలు సెంటర్లోకి వచ్చి కొనుగోలు చేస్తే వారిపై ఉక్కుపాదం మోపుతామని, రైతులు దళారీల చేతుల్లో మోసపోవద్దని, ఒక రోజు ఆలస్యమైనా గాని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, కేంద్రాల్లోనే అమ్మకాలు నిర్వహించాలని రైతులకు సూచనలు చేశారు. ప్రభుత్వం ప్రకటించిన బోనస్ రూ. 500లు సన్నరకం ధాన్యం పండిన రైతులకు వర్తించేలా రైతులకు తెలియజేయాలని అక్కడ ఉన్న అధికారులకు, కొనుగోలు సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వ్యవసాయ అధికారులు, ఐకెపి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాలల దినోత్సవంలో పాల్గొన్న ఎఎంసి చైర్మన్ భాగం



*కల్లూరు, నవంబర్ 14, ప్రభాతవార్త*

కల్లూరు పట్టణంలోని ప్రాథమికోన్నత బాలికల పాఠశాల, హైస్కూల్ నందు ఏర్పాటు చేసిన జాతీయ బాలల దినోత్సవ వేడుకలలో కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజా చౌదరి పాల్గొని బాల బాలికలకు అందరికీ హార్ధిక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ స్వతంత్ర్య భారత రూపశిల్పి, దేశ తొలి ప్రధాన మంత్రి స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని నిర్వహించుకునే ఈ వేడుకలలో పాల్గొనటం నాకు చాలా ఆనందంగా ఉందని, పిల్లలను జాతి సంపదగా భావించాలన్న పండిట్ నెహ్రూ ఆకాంక్షల మేరకు నేటి పిల్లలను భావి భారత పౌరులుగా ప్రతి ఒక్కరు కృషిచేయాలని ఆమె కోరారు. నెహ్రూ సేవలను స్మరిస్తూ వారికి నివాళులర్పించారు. అనంతరం పిల్లలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, హెచ్‌ఎం, ఎంఈఓ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బాల భారతిలో బాలల దినోత్సవ ం



*తల్లాడ, నవంబర్ 14, ప్రభాతవార్త*

తల్లాడ బాల భారతి విద్యాలయంలో బాలల దినోత్స వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిన్నారులు వివిధ రాష్ట్రాల సాంప్రదాయ వేషధారణలతో అలరించగా, నెహ్రూ చిత్రపటానికి అద్భుతంగా చిత్రీకరించి ప్రదర్శించారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయ అవతారమెత్తి పిల్లలకు పాఠాలు బోధించారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెట్ కోటగిరి ప్రవీణ్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై వినతి పత్రం ఇచ్చిన డి.ఎల్.ఆర్ కార్మికులు

*సత్తుపల్లి నవంబర్ 14 ప్రభాతవా ర్త*



స్థానిక సత్తుపల్లి పట్టణంలోని జే.వి.ఆర్ సి.హెచ్.పి లో విధుల నిర్వహిస్తున్నటువంటి కాంట్రాక్ట్ ఉద్యోగుల పలు సమస్యల గురించి ఐ.ఎన్.టి.యు.సి జనరల్ సెక్రటరీ త్యాగరాజన్ , కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ లకు గురువారంవినతి పత్రం అందించారు. ముఖ్యంగా కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించి ప్రతినెల జీతం చిట్టీలు ఇప్పించాలని , కాంట్రాక్ట్ ఉద్యోగతో పాటుగా కుటుంబ సభ్యులకు కూడా వైద్య సదుపాయం కల్పించాలని , కాంట్రాక్ట్ ఉద్యోగులకు హైపవర్ కమిటీ వేతనాలు ఇప్పించాలని , ఇతర సమస్యలపై నాయకులతో చర్చించారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల వాళ్ళ సమస్యలపై జనక్ ప్రసాద్ మినిమం వేజెస్ బోర్డ్ అడ్వైజర్ చైర్మన్ , ఐ.ఎన్.టి.యు.సి సెక్రటరీ జనరల్ దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత తొందరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కాంట్రాక్ట్ ఉద్యోగులు త్యాగరాజన్ , రజాక్ లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి బ్రాంచ్ నాయకులు గౌస్ , తీగల క్రాంతికుమార్ , బట్టి విక్రమార్క , పోగుల నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ , జే.వి.ఆర్ సి.హెచ్.పి ) , రామారావు ( ఫిట్ సెక్రటరీ జె.వి.ఆర్ ఓ.సి ) , బాలాజీ ( ఫిట్ సెక్రటరీ కిష్టారం ఓసి ) , లక్ష్మణరావు , కే సూర్య , ఎం నరేష్ , టి కృష్ణ , సిహెచ్ ప్రభాకర్ , కే వెంకటేశ్వర్లు , ఎం రామారావు , వనమా గాంధీ , ప్రవీణ్ కుమార్ , రామకృష్ణ , గోపాల్ రావు , ఇతర డి.ఎల్.ఆర్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## సీసీఐ కేంద్రాలు దళారులకు మార్గాలు



*తల్లాడ, నవంబర్ 14, ప్రభాతవార్త*

సీసీఐ కేంద్రాలు దళారులకు మార్గాలు అని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ అన్నారు. గురువారం స్థానిక దొడ్డా కృష్ణయ్య భవనంలో రైతు సంఘం తల్లాడ మండల కమిటీ సమావేశంలో కళ్యాణపు కృష్ణయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మాదినేని రమేష్ మాట్లాడుతూ పత్తి కొనుగోలు సిసిఐ కేంద్రం ప్రారంభించి 15 రోజులు దాటినా నిబంధనల పేరుతో కొనుగోళ్ళు జరగటం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం స్వామినాధన్ కమీషన్ సిఫార్సుల మేరకు గిట్టుబాటు ప్రకారం ధర క్వింటాకు రూ. 12 వేలు ఉండాలన్నారు. ప్రభుత్వం ప్రకటించిన 7500 మద్దతు ధరకు సీసీఐ కేంద్రాల్లో కొనాల్సిన పత్తికి నిబంధనల పేరుతో రైతుల నడ్డి విరుస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాతా భాస్కరరావు, జిల్లా నాయకులు శీలం సత్యనారాయణరెడ్డి, నల్లమోతు మోహన్‌రావు, ఐనాల రామలింగేశ్వరరావు, పులి కృష్ణయ్య, సత్తెనపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కుర్నవల్లిలో రైతు సదస్సు, వ్యవసాయ ప్రదర్శన



*తల్లాడ, నవంబర్ 14, ప్రభాతవార్త*

అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల 4వ సంవత్సరం విద్యార్థులు వారి గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా గురువారం కుర్నవల్లి గ్రామంలో రైతు సదస్సు, వ్యవసాయ ప్రదర్శన నిర్వహించారు. వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా. జే. హేమంతకుమార్, డివిజన్ ఏడిఏ వి. శ్రీనివాస్‌రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కెవికె వైరా ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా. కె. రవికుమార్, వైరా శాస్త్రవేత్తలు డా.జెస్సీ సునీత, ఫణిశ్రీ, డా.పి.ఝాన్సీరాణి, డా.కె. శిరీష పాల్గొని వ్యవసాయంలో జరిగే మార్పులు, నూతన సాంకేతికతల గురించి రైతులకు, విద్యార్థులకు వివరించారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## నేటి పిల్లలే రేపటి నవ భారత నిర్మాతలు



*వేంసూర్, నవంబర్ 14 ప్రభాతవార్త.*

వేంసూరు మండలం మర్లపాడు గ్రామం లో గురువారం రోజున పండిట్ జవహర్ లాల్ నెహ్రు జయంతి సందర్బంగా మర్లపాడు గ్రామ ప్రభుత్వ హై స్కూల్ లో సత్తుపల్లి నియోజకవర్గం లీలితి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మహాత్మా గాంధీజీ, మాజీ రాష్ట్రపతి,ప్రముఖ శాస్త్రవేత్త అబ్దుల్ కలాం మరియు సరస్వతి దేవి విగ్రహ ఆవిష్కరణ చేశారు. అనంతరం పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి, బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమం లో మర్లపాడు ప్రభుత్వ హై స్కూల్ ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు,వేంసూర్ తహసీల్దార్ ఎంఏ.రాజు,ఎంపీడీవో నాగేశ్వరరావు, ఎంఈఓ వెంకటేశ్వరరావు, మండల కాంగ్రెస్ నాయకులు పుచ్చకాయల సోమిరెడ్డి పాఠశాల చిన్నారులు,వేంసూరు మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు,రాము, శ్రీనివాస్ ,అజయ్, గ్రామం లోని మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం



*వేంసూర్ నవంబర్ 14 ప్రభాతవార్త.*

బాలల దినోత్సవం సందర్భంగా గురువారం రోజు శ్రీబీళీ వేంసూరు లో తలిదండ్రుల సమావేశం నిర్వహించారు.ప్రధానోపాధ్యాయులు శ్రీ సుధాకర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో 141 మంది విద్యార్థుల తల్లింద్రులు పాల్గొన్నారు.తితిశిది చైర్మన్ హుస్సేన్ బీ, ఎమ్మార్వో ఎంఎ.రాజు,ఎంఈఓ చలంచర్ల.వెంకటేశ్వరావు హాజరయ్యారు.ఇంటింటా చదువుల పంట అప్లికేషన్ మొబైల్ లో ఇన్స్టాల్ చేయుట ద్వారా ఇంటి వద్ద ఉండి కూడానైపుణ్యాలు పెంపొందించు కోవచ్చుని తెలియజేసారు.వివీళీదిబీ లాబ్ వారి సౌజన్యంతో 4 లక్షల విలువైన కంప్యూటర్ లాబ్,12 కంప్యూటర్లు,టేబుల్స్ బహుకరించారు. ఎమ్మార్వో శ్రీ లీ.తి.రాజు కంప్యూటర్ లాబ్ ను ప్రారంభించారు. ప్రతినెల 10,000/ రూపాయల వేతనం తో ఇన్స్ట్రక్టర్ ను ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమం లో ఉపాద్యాయులు,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ధాన్యం కేంద్రాలను పరిశీలించిన ఆర్డిఓ

*తల్లాడ, నవంబర్ 14, ప్రభాతవార్త*

మండల పరిధిలోని అంజనాపురం, తెలగారం, మిట్టపల్లి, నూతనకల్ లో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆర్డిఓ తనిఖీ చేశారు. రైతులు ధాన్యాన్ని 16 శాతం తేమ ఉండాలని, అత్యాశతో కోసిన వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావద్దని కోరారు. రైతులకు ధాన్యం సంచుల కొరత ఉంటే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని వెంటనే తాను డిఎస్ఓ, డిఎంలకు చెప్పి కొరత లేకుండా చూస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, ఖాజా మొయినుద్దీన్, మీర్జా తదితరులు పాల్గొన్నారు.

# నిమ్మగడ్డ ఆశయాల సాధన కోసం కృషి చేయాలి

*నేలకొండపల్లి, నవంబర్ 14 (ప్రభాతవార్త):* కాంగ్రేస్ నాయకుడు నిమ్మగడ్డ నగేష్ ఆశయాల సాధన కోసం కృషి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ తుంబూరి దయాకర్‌రెడ్డి పిలుపు నిచ్చారు. గురువారం నేలకొండపల్లి గ్రామంకు చెందిన కాంగ్రేస్ నాయకుడు నిమ్మగడ్డ నగేష్ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక మండల కాంగ్రేస్ పార్టీ కార్యాలయం నందు కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వర్ధంతిని పురస్కరించుకుని నిమ్మగడ్డ నగేష్ చిత్రపటంకు ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడు నిమ్మగడ్డ నగేష్ కుటుంబ సభ్యులకు ఆయన తన ప్రగాఢ సంతాపాన్ని,



సానుభూతిని తెలిపారు. అలాగే, కాం గ్రేస్ నాయకుడు నిమ్మగడ్డ నగేష్ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని స్వగృహంలో ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాదు పాల్గొని నిమ్మగడ్డ నగేష్ చిత్రపటంకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడు నిమ్మగడ్డ నగేష్ కుటుంబ సభ్యులను వారు పరామర్శించి, తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మండల కాంగ్రేస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, బొడ్డు బొందయ్య, బచ్చలకూరి నాగరాజు, వంగవీటి నాగేశ్వరరావు, మైసా శంకర్, రాయపూడి నవీన్, లక్కం ఏడుకొండలు, కడియాల శ్రీనివాసరావు, మీసా ముత్తయ్య, కందిమళ్ళ హరిబాబు, జెర్రిపోతుల సత్యనారాయణ, మామిడి వెంకన్న, గుండా బ్రహ్మం, రాయపూడి నారాయణరావు, జెర్రిపోతుల అంజని, మీసా నాగేశ్వరరావు, కడియాల నరేష్, గుడిబోయిన వెంకటేశ్వర్లు, జంగం లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## .అందంగా ముస్తాబైన శివలింగం

## కార్తీక పౌర్ణమికి ముస్తాబైన శివలింగం

*కూసుమంచి, నవంబర్ 14 (ప్రభాతవార్త) :* కార్తీక మాసంలో శుక్లపక్షములో పున్నమితిథి కలిగిన 15వరోజు కార్తీకమాసం లో పౌర్ణమి కోజు చాలా పవిత్రమైనదిగా భక్తులు భావిస్తారు. ఈ కార్తీక పౌర్ణమి హరి, హరులకు అత్యంత ప్రీతికరమైన మాసం. ఈ సందర్భంగా కూసుమంచి మండల కేంద్రంలోని పురాతన గణపేశ్వరాల యంలో శివలింగం శుక్రవారం (నేడు) నిర్వహించనున్న పౌర్ణమి వేడుకలకు అంత్యంత వైభవంగా ముస్తాబైంది. ఆలయ బాధ్యులు శివాలయాన్ని, గర్భగుడిలోని శివలింగాన్ని కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని అందంగా ముస్తాబు చేశారు. తెల్లవారుజామునుంచే భక్తులు రానున్న నేపధ్యంలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ముఖ్య కార్యనిర్వాహణాధికారి శ్రీకాంత్ తెలిపారు.



## సర్వే పకడ్బందీగా నిర్వహించాలి..

*కూసుమంచి, నవంబర్ 14 (ప్రభాతవార్త) :*



సమగ్ర ఇంటిటి సర్వేను సమర్ధవంతంగా నిర్వహించాలని పాలేరు నియోజకవర్గ సూపర్‌వైజర్, ఐకేపీ అడిషినల్ పీడీ మహ్మద్ నూరుద్దీన్ అన్నారు. గురువారం మల్లేపల్లి, రాజుపేట క్లస్టర్లలో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డితో కలిసి ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబం ఒక యూనిట్‌గా సమగ్రంగా సర్వే చేసి పూర్తి వివరాలు తప్పులు దొర్లకుండా నమోదు చేయాలని ఎన్యూమరేటర్లకు సూచించారు. సూపర్‌వైజర్లు ఎప్పటికప్పుడు దగ్గరుండి వారికి సలహాలు, సూచనలు ఇస్తూ లక్ష్యం పూర్తి చేయాలని కోరారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్లను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ తమకు కేటాయించిన ఇండ్లను సమగ్రంగా సర్వే చేసుకుని మండలాన్ని జిల్లాలోనే ముందువరుసలో నిలపాలని కోరారు. గురువారం 1527 కుటుంబాలు సర్వే చేయడంతో ఇప్పటివరకు 7758 కుటుంబాలు పూర్తయినట్లు ప్రకటించారు. మండల వ్యాప్తంగా లక్ష్యం 20836 కుటుంబాలు అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ మహ్మద్ నూరుద్దీన్, ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి, సూపర్‌వైజర్లు ఉపేందర్, ముత్తారావు, సతీష్, పాల్గొన్నారు.

## పామాయిల్ తోటలను పరిశీలించిన ఉద్యానవనాధికారి అపర్ణ

*కూసుమంచి, నవంబర్ 14 (ప్రభాతవార్త)*



పామాయిల్ రైతులు రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని డివిజన్ ఉద్యానవన అధికారిణి అపర్ణ అన్నారు. గురువారం కేశవాపురం, మునిగేపల్లి, పాలేరు గ్రామాలలో రైతులు సాగు చేస్తున్న పామాయిల్ తోటలను ఆమె రైతులతో కలిసి పరిశీలించారు. రైతులకు పామాయిల్ సాగులో యాజమాన్య పద్ధతులు, ఎరువుల వినియోగం గురించి వివరించారు. నీటి వినియోగం, డ్రిప్ సిస్టం మొదలైన పద్ధతులతో సాగులో మెలకువలు వివరించారు. పామాయిల్ రైతులకు ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని తెలిపారు.

## చందన స్కూల్‌లో బాలలదినోత్సవం



*కూసుమంచి, నవంబర్ 14 (ప్రభాతవార్త) :* నేటి బాలలే రేపటి భావి భారతపౌరులని చందన స్కూల్ కరస్పాండెంట్ బత్తిని నాగార్జున, డైరెక్టర్ బీ శ్రీనివాసులు అన్నారు. గురువారం నాయకన్‌గూడెంలోని చందన స్కూల్‌లో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నేటి బాలలే రేపటి భావిభారత పౌరులని పేర్కొన్నారు. క్రమశిక్షణ చిన్ననాటినుంచి అలవడితేనే ఉన్నతమైన లక్ష్యాలను సాధించే సమర్థత వస్తుందన్నారు. తల్లిదండ్రుల కలల నిజం చేసేందుకు కృషి, పట్టుదలతో శ్రమించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థి దశలోనే సృజనాత్మక శక్తిని పెంపొందించుకోవాలని కోరారు. మహనీయుల జీవిత చరిత్రలను పఠించాలని, తద్వారా విద్యార్థుల్లో గొప్ప మార్పు వస్తుందన్నారు. విద్యతోనే సమాజంలో గుర్తింపు, మార్పు వస్తుందని తెలిపారు. మా బాలల హక్కుల ప్రజావేదిక రాష్ట్ర వ్యాప్తంగా బాలల హక్కులకోసం బాల కార్మికుల నిర్మూలనకోసం, బాల్యవివాహాల నిర్మూలనకోసం కృషిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల శ్రేయస్సు కోసమే సహకారవారోత్సవాలు

*పాల్వంచ టౌన్, నవంబర్ 14 - (ప్రభాతవార్త):* రైతుల శ్రేయస్సు కోసమే సహకారవారోత్సవాలు నిర్వహిస్తున్నారని పాల్వంచ సొసైటి చైర్మన్, డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. 71 వ సహకరవారోత్సవాలు సందర్భంగా



గురువారం పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో కొత్వాల సహకార జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు బుడగం రామ మోహనరావు, కనగాల నారాయణరావు, చౌగాని పాపారావు, సామా జనార్ధన్ రెడ్డి, మైనేని వెంకటేశ్వరరావు, యర్రంశెట్టి మధుసూదనరావు, భుక్యా కిషన్, సొసైటీ దినిపీ బి లక్ష్మీనారాయణ, సురేందర్ రెడ్డి, లక్ష్మీ, శోభారాణి, తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మనపల్లి లో ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకలు


*టేకులపల్లి, నవంబర్ 14 - (ప్రభాతవార్త):* బాలల దినోత్సవం బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. చాచా నెహ్రూ ప్రాధాన్యతను, ఆయన చేసిన సేవలను కొనియాడుతూ వక్తలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అ స్కూలు హెచ్ ఎం, ఎం.జ్యోతిరాణి మ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పొగాకు లక్ష్మీ, టీచర్లు పద్మ, నీరజా షారోన్, అంగన్వాడి టీచర్లు గుర్రం విజయలక్ష్మి,విజయ , సిఆర్పి అబ్బయ్య, ఎండీమ్ వర్కర్స్ సరోజ, పార్వతి విద్యార్థుల తల్లిదండ్రులు సురేష్, జగదీష్,వీరన్న, నరసింహారావు, రజిత, నవ్యశ్రీ, మోనిక, సారిక, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పైనంపల్లిలో సహకార వారోత్సవాలు



*నేలకొండపల్లి, నవంబర్ 14 (ప్రభాతవార్త):* 71వ సహకార వారోత్స వాలను పురస్కరించుకుని గురువారం పైనంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయం నందు సహకార వారోత్స వాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని పైనంపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సొసైటి పాలకవర్గం సభ్యులు విజయభాస్కర్, సిహెచ్.భాస్కర్‌రెడ్డి, వెంకట్రామయ్య, నాగేశ్వరరావు, బాలాజీ, రైతుబంధు గ్రామ మాజీ కన్వీనర్ వీరారెడ్డి, రైతులు కుక్కల సామేలు, వాసు, అనంతరామయ్య, లక్ష్మయ్య, నారాయణ, మస్తాన్, సొసైటి సిఇవో జగదీష్ , సిబ్బంది రాంబాబు, అనసూయ, శైలజ పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడా, సాంస్కృతిక పోటీలు స్ఫూర్తిదాయకం కావాలి



*నేలకొండపల్లి, నవంబర్ 14 (ప్రభాతవార్త):* గ్రామీణ స్థాయి క్రీడా, సాంస్కృతిక పోటీలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం కావాలని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు వెల్లడించారు. కార్తీక పౌర్ణమి పర్వదినోత్స వంను పురస్కరించుకుని రాజేశ్వరపురం గ్రామంలో నిర్వహిస్తున్న ఒంగోలు జాతి ఎద్దుల బలప్రదర్శన పోటీలను గురువారం డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాదుతో కల్సి ఆయన ప్రారంభించారు. ఒంగోలు జాతి ఎద్దుల బలప్రదర్శన పోటీలు నిర్వహిస్తున్న నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రేస్ నాయకులు దండా ప్రవీణ్‌కుమార్, దండా సత్యనారాయణ, తన్నీరు కృష్ణమూర్తి, దండా రంగయ్య, బచ్చలకూరి నాగరాజు, జటంగి వెంకన్న, ఇస్లావత్ బాలాజీ, జెర్రిపోతుల సత్యనారాయణ, జెర్రిపోతుల అంజని, మండల సిపిఎం నాయకులు రచ్చ నర్సింహరావు, రాసాల కనకయ్య, మందడపు మురళీకృష్ణ, యలమద్ది లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఒంగోలు జాతి పశువులను సంరక్షించుకోవాలి

*నేలకొండపల్లి, నవంబర్ 14 (ప్రభాతవార్త):*



ఒంగోలు జాతి పశు సంపదను రైతులు సంరక్షించుకోవాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. గురువారం కార్తీక పౌర్ణమి పర్వదినోత్స వంను పురస్కరించుకుని రాజేశ్వరపురం గ్రామం నందు ఏర్పాటు చేసిన రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి ఒంగోలు జాతి ఎద్దుల బలప్రదర్శన పోటీలలో గెలుపొందిన ఒంగోలు జాతి ఎద్దుల యజమానులకు ఆయన నగదు బహుమతులను అందచేసారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వరపురం గ్రామ పెద్దలు దండా సత్యనారాయణ, దండా ప్రవీణ్, ఎర్రబోయిన నర్సయ్య, రాసాల కనకయ్య, రవి, నవీన్ పాల్గొన్నారు.

## కేంద్రానికి, కార్పొరేటర్లకు కొమ్ముకాస్తున్న రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం

చర్ల, ప్రభాతవార్త : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరం కాలం గడిచిందని, సంవత్సర కాల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి కార్పొరేట్ల ప్రయోజనాల కోసం దూకుడుగా పని చేస్తుందని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ పేరిట గురువారం పత్రికలకు విడుదల చేసిన లేఖలో పేర్కొని ఉంది. పౌర ప్రాథమిక హక్కులను, జీవించే హక్కును రాష్ట్ర ప్రభుత్వం కాల రాస్తూ రాష్ట్రాన్ని కార్పొరేట్లకు కట్టపెట్టడానికి ఆర్థిక అభివృద్ధి పేరుతో సులభతర వాణిజ్య విధానం అమలు చేస్తూ కార్పొరేట్ సంస్థల విస్తృత పెట్టుబడులను ఆహ్వానిస్తున్నారని పేర్కొన్నారు. హైదరాబాదను ప్రపంచీకరణ (గ్లోబలైజేషన్) చేయడానికే ప్రపంచ స్థాయి హైదరాబాద్ (గ్లోబల్ హైదరాబాద్) నిర్మించే పేరుతో మూసీ నది సుందరీకరణ, రివర్ బెడ్ ప్రక్షాళన, హైదరాబాద్ లో అక్రమ కట్టడాల పేర్లతో రివర్ బెల్ట్ డెవలప్‌మెంట్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎంఆర్డిసిఎల్), కార్యచరణ విభాగం హైడ్రా(హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ) ప్రత్యేక విభాగాలను ఏర్పర్చి వాటికి విస్తృత అధికారాలను కట్టబెట్టి బుల్డోజర్ల పాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. మూసీ నదిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని చారిత్రిక కట్టడాలను నిర్మించడానికి దేశీ, విదేశీ కార్పొరేట్ల వేల కోట్ల పెట్టుబడులను ఆహ్వానించారని, మూసి నది ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు స్వచ్ఛమైన తాగు నీరును అందించడానికి పరిశుభ్రత చర్యలు చేపట్టడంలేదని ఆ లేఖ ద్వారా ఆరోపించారు. పరిశ్రమలు, నగరం నుండి వెలువడుతున్న వ్యర్థాలు, అనేక వ్యర్థ పదార్థాల నుండి ఏర్పడుతున్న కాలుష్యం, మురికి నీరు మూసి నదిలో చేరుతున్నాయని, వాటి నివారణ చర్యలు, నీటి శుద్ధి చేయకుండా వీటిన్నింటికి కారణం కేవలం మూసి పరివాహక ప్రాంత ప్రజలను బాధితులను చేస్తున్నారని,హైదరాబాద్ నగరంలో అక్రమ కట్టడాల పేరుతో అక్రమంగా నిర్మించిన బడా, బడా వ్యక్తుల, సంస్థల పెద్ద, పెద్ద అంతస్తులను వదిలేసి ప్రభుత్వాలు ఇచ్చిన అన్ని రకాల అనుమతులతో నిర్మించుకుని దశాబ్దాలుగా నివాసం వుంటున్న మధ్య తరగతి, పేద ప్రజలను అక్రమదారులుగా ప్రకటించారని, న్యాయ పరమైన అనుమతులు పక్కన పెట్టి, ప్రజలకు ఎలాంటి ముందస్తు సమాచారం గాని, నోటీస్ లు గాని ఇవ్వకుండా దౌర్జన్యపూర్వకంగా, అకస్మికంగా రాత్రికి రాత్రి వచ్చి బుల్డోజర్లతో కష్టజీవులు నిర్మించుకున్న నివాసాలను కూల్చేసి సాధారణ ప్రజలుజీవించే హక్కును హరించి వేస్తున్నారని పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లా పూడూర్ మండలం దామగుండంలో విఎల్ఎఫ్ (వెరీ లో ఫ్రీక్వెన్సీ) కమ్యూనికేషన్ ట్రాన్స్ మిషన్(నేవీ రాడార్) స్టేషన్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు కల్పించింది. దామగుండంలో నేవి రాడర్ స్టేషన్ నిర్మాణం కోసం రిజర్వ్ ఫారెస్టు 2900 ఎకరాల భూమిని అప్పగించారని, దీనితో సహజ సిద్దమైన అనంతగిరికొండలున్న రిజర్వు ఫారెస్టు ధ్వంసం అవుతుందని, అడవిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వేలాది మంది జీవించే హక్కును కోల్పోతున్నారని, కొడంగల్ నియోజవర్గం దుద్యాల మండలం లగచర్ల గ్రామంలో పార్మసిటిని నిర్మించి ప్రాకృతిక వనరులతో పాటు రైతుల పంట భూములను కొల్లగొట్టడానికి పథకం పన్నారని పేర్కొన్నారు. భూములు కొల్పుతున్న రైతులు జీవన, మరణ పోరాటంలో లగచర్ల గ్రామ ప్రజలు మిలిటెంట్ ఉద్యమం చేపట్టారని, ప్రజలు న్యాయమైన పోరాటాన్ని వక్రీకరించి రైతులపై కేసులు పెట్టి బనాయించారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే బ్రాహ్మణీయ హిందుత్వ కేంద్ర ప్రభుత్వం అంటకాగుతూ మావోయిస్టు పార్టీని నిర్మూలించే లక్ష్యంలో విప్లవ కారులపై ఫాసిస్టు దాడులకు పూనుకున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశాలతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, గుండాల మండలం దామెరతోగు గ్రామాల వద్ద వందలాది బలగాలను మోహరించి కా.నల్లమారి అశోక్ ను, ఇదే జిల్లాలో కరకగూడెం మండలం రఘునాథపాలెం గ్రామం వద్ద ఆరుగురి విప్లవకారులను పాశవికంగా హత్యలు చేశారని పేర్కొన్నారు.నేడు రాష్ట్రంలో జరుగుతున్న విధ్వంసం, అప్రజాస్వామిక పాలన కేవలం ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లనో, బాధ్యత రాహిత్యం వల్లనో జరుగుతున్నది కాదని, ఉద్దేశ పూర్వకంగా కార్పొరేట్ల లాభాల కోసం కొమ్ముకాస్తూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వారి నమ్మిన బంటునని నిరూపించుకోవడానికి అత్యుత్సాహం పదర్శిస్తున్నాడని, వారి పెట్టుబడులలో వాటా, పెద్ద మొత్తంలో కమీషన్లు పొందుతున్నారని ఆ లేఖ ద్వారా ఆరోపించారు.ప్రజలారా! రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ల అనుకూల, ప్రజావ్యతిరేక అప్రజాస్వామిక ఫాశవిక పాలనను ఖండించండి. అక్రమ కట్టడాలు, మూసినది ప్రక్షాళన పేర్లతో మధ్యతరగతి, పేద ప్రజలపై హైడ్రా కొనసాగిస్తున్న అనాగరిక బుల్డోజర్ దాడులను వ్యతిరేకించండి. పర్యావరణాన్ని విధ్వంసం చేస్తున్న నేవి రాడర్ స్టేషన్ ను, పార్మాసిటిని తీవ్రంగా వ్యతిరేకిస్తూ విరోచితంగా మిలిటెంట్ ఉద్యమాలు చేపట్టండి అంటూ ఆ లేఖ ద్వారా పిలుపునిచ్చారు.

## నేడు డయల్ యువర్ ఆర్టీసీ డీఎం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : నేడు సాయంత్రం 5 గంటల నుంచి 6 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించనున్నట్లు భద్రాచలం ఆర్టీసీ డిపో మేనేజర్ తిరుపతి గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున ప్రజలు, ప్రయాణికులు ఫోన్ నెంబర్‌ను 9959225960 సంప్రదించి సమస్యలపై ఫిర్యాదులు, సలహాలు, సూచనలు ఇవ్వవచ్చునని తెలియజేశారు.

## రైతులు పండించిన అన్ని రకాల పంటలను ప్రభుత్వం కొనుగోలు చేయాలి

### -సీపీఐ (ఎం.ఎల్)మాస్‌లైన్ ప్రజాపంద

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : రైతులు పండించిన అన్ని రకాల పంటలను ప్రభుత్వం కొనుగోలు చేయాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్‌లైన్ ప్రజాపంద డివిజన్ నాయకుడు



సాయన్న ఆ పార్టీ రైతు సంఘం డివిజన్ అధ్యక్షుడు సున్నం వీరభద్రం ప్రభుత్వం డిమాండ్ చేశారు. మండల పరిధిలోని పెద్దఆర్లగూడెం గ్రామంలో గురువారం ఆ పార్టీ నాయకులు, రైతులు ధాన్యం కొనుగోలు వద్ద నిరసన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని, మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో వరి, పత్తి పండించిన రైతులు పత్తి మార్కెట్ యార్డ్ లేక దళారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొందని, రైతులను దళారులు దోచుకుంటున్నారని వారు దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో రామచిట్టి వెంకటేశ్వర్లు, శంకర్, భీమయ్య, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఎఫ్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

### -ముఖ్య అతిధిగా హాజరైన ఎంఈవో రమాదేవి

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త : భద్రాచలం లిటిల్ ఫ్లవర్స్ హై స్కూల్ నందు గురువారం ఘనంగా జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజు వేడుకలు (బాలల దినోత్సవ వేడుకలు)ను నిర్వహించారు. కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి రమాదేవి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా పాఠశాల హెచ్ఎం మాగంటి శారద, విద్యార్థుల తల్లిదండ్రులుజ్యోతి ప్రజ్వలనతో చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈవో రమాదేవి మాట్లాడుతూ ... 1975 నుండి మొట్టమొదటిసారి భద్రాచలం ఏజెన్సీలోనే ఇంగ్లీష్ మీడియం పాఠశాలను ప్రారంభించిన ఘనత మాగంటి సూర్యందేనని కొనియాడారు. అప్పటి నుండి ఇప్పటివరకు ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్ది ఉన్నత స్థానాలు అవరోధించడంలో భద్రాచలం లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలు ఎంతో కృషి చేశాయని అన్నారు. అంతేకాకుండా ఇంత పెద్ద మొత్తంలో పిల్లలను మరియు వారి కుటుంబ సభ్యులను పాఠశాల ముందుకు చేర్చి ఘనంగా చిల్డ్రన్స్ డే జరపడం పట్ల పాఠశాల కరస్పాండెంట్, చైర్మన్ మాగంటి సాయి సూర్యను అబినందించారు.

## విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు దోహదపడాలి



భద్రాచలంఅర్బన్, ప్రభతవార్త : బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం స్థానిక మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, జగదీష్ కాలనీ భద్రాచలం నందు తల్లిదండ్రుల మరియు ఉపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజా శ్రీనివాస్ మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు పంపిస్తూ, వారి విద్యాభివృద్ధి కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు చిన్ననాటి నుండి నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి స్వయం పరిపాలన దినోత్సవం ఉపయుక్తంగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జీనత్,విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు రమాదేవి, విజయ, నాగమణి, లక్ష్మి, రామలక్ష్మి, ఆశాలత, మనీషా పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## సాయి మందిరంలో కార్తీకమాస అన్నసమారాధన

### -అన్నదానం నిర్వహించిన కురిచేటి కుటుంబం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని జూనియర్ కళాశాల సెంటర్లోని శ్రీ సాయిబాబా వారి మందిరంలో కార్తిక మాసాన్ని పురస్కరించుకొని ఉదయం బాబా వారికి ప్రత్యేక పాలాభిషేకం అనంతరం అలంకరణ స్వర్ణ ఆభరణాలు ధరింపజేశారు. మధ్యాహ్నం 12 గంటలకు స్వాములకు, భక్తులకు కురిచేటి పాండురంగారావు జ్ఞాపకార్థం కుటుంబసభ్యులు కురిచేటి రామ చంద్రమూర్తి దంపతులు, కురిచేటి శ్రీనివాసరావు దంపతులు, ఉప్పల శారద అన్నదానం నిర్వహించారు. సుమారు 2500 మందికి పైగా స్వాములు భక్తులు బాబా వారి అన్నప్రసాదం స్వీకరించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి, కోశాధికారి కుంచాల రమేష్ అన్నదానం దాతలను శాలువాతో సత్కరించి బాబా వారి మెమెంటోను అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త : భద్రాచలం పట్టణంలోని బాలికోన్నత పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థులు స్వయం పరిపాలన కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యార్థిని హాసిని పోషించిన విద్యార్థిని హెచ్ఎం పాత్ర ఆకట్టుకుంది. ముఖ్య అతిథులుగా హాజరైన మహిళా మండలి సభ్యులు పద్మ, ప్రసన్నలు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. విద్యార్థులు చిన్ననాటి నుండి నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి స్వయం పరిపాలన దినోత్సవం ఉపయుక్తంగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, భద్రాద్రి మహిళా మండలి సభ్యులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.



## దుమ్ముగూడెంలో ఘనంగా నెహ్రూ జయంతి వేడుకలు

### -నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే డా.తెల్లం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : భారతదేశ మాజీ ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలను దుమ్ముగూడెం మండలంలో ఘనంగా నిర్వహించారు. దుమ్ముగూడెం పర్యటనకు వచ్చిన భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న జవహర్‌లాల్ నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... భారతదేశ ప్రజల స్వేచ్ఛకోసం ఉద్యమించిన మహా నేత అని, నవభారత నిర్మాణానికి మొట్టమొదటి ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ తీసుకువచ్చిన సంస్కరణలు మరువలేనివని ఆయన అన్నారు. అలాగే దుమ్ముగూడెం మండలంలోని పలు పాఠశాలలు నెహ్రూ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## సభ్యత్వ సేకరణ వేగవంతంగా నిర్వహించాలి

*కొత్తగూడెం టౌన్, నవంబర్ 14 - (ప్రభాతవార్త):*



సభ్యత్వ సేకరణను వేగవంతంగా పూర్తి చేసి పార్టీ వంద వసంతాల ఉత్సవాలకు సిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరి భవన్‌లో జరిగిన పార్టీ కొత్తగూడెం పట్టణ విస్తృత కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా సభ్యత్వ సేకరణ, పునరుద్ధరణ వేగవంతంగా జరుగుతోందని, గ్రామ, బస్తి, మండల శాఖలకు నిర్దేశించిన లక్ష్యాల్ని త్వరితగతిన పూర్తిచేసి మహాసభలకు సిద్ధం కావాలన్నారు. ఈ ఏడాది డిసెంబర్ 26నాటికి సిపిఐ వందేళ్ల వసంతాలు పూర్తి చేసుకుంటున్న తరుణంలో ఉత్సవాలని వాడవాడలా ఘనంగా నిర్వహించాలని, పార్టీ చరిత్రను, త్యాగాలను ప్రజలకు వివరించడంతోపాటు అమరులకు ఘన నివాళులర్పించాలని సూచించారు. ఎమ్మెల్యేగా కూనంనేని సాంబశివరావు నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులు, అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి నిరంతరం శ్రమిస్తున్నారని, ఈ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. సమావేశంలో జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, మునిగడప వెంకటేశ్వర్లు, గెద్దాడ నగేష్, భూక్యా శ్రీనివాస్, ఎస్ కె ఫహీమ్, నాయకులు సురేష్, యూసుఫ్, ధర్మరాజు, రమేష్, మాచర్ల శ్రీనివాస్, అనంత లక్ష్మి, బోయిన విజయ్ కుమార్, సత్యనారాయణాచారి, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన టూటౌన్ సీఐ

*రుద్రంపూర్, నవంబర్ 14 - (ప్రభాతవార్త):*



మండలంలోని పెనగడప గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని టూటౌన్ సీఐ రమేష్ గురువారం సందర్శించారు. కొనుగోలు కేంద్రానికి వచ్చే రైతులు, అధికారులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు.

## కలెక్టర్‌పై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి




*కొత్తగూడెం, నవంబర్ 14 - (ప్రభాతవార్త):*

వికారాబాద్ జిల్లా, లగచర్లలో విధి నిర్వహణలో ఉన్న వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, కొడంగల్ డెవలప్మెంట్ అథారిటీ యొక్క ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, ఇతర అధికారులపై రైతుల పేరుతో జరిపిన దాడికి నిరసనగా తెలంగాణ రాష్ట్రప్రభుత్వ ఉద్యోగ, గెజిటెడ్ అధికారుల,ఉపాధ్యాయ, కార్మిక మరియు పెన్షనర్ల సంఘ రాష్ట్ర జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు పిలుపు మేరకు జిల్లా జేఏసీ చైర్మన్ అమరనేని రామారావు అధ్యక్షతన స్థానిక ఐడీవోసీ కార్యాలయంలో భోజనం విరామ సమయంలో నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలియజేసారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యోగ జేఏసీ చైర్మన్ అమరనేని రామారావుగారు మాట్లాడుతూ... అధికారులపై ముందస్తు పథకం ప్రకారమే దాడి చేసినట్లు ఇప్పటికే పోలీసులు ప్రాథమిక విచారణలో రుజువయినందున ప్రజాస్వామ్యంపై దాడి చేస్తే వివిధంగా పీ.డీ యాక్ట్ నమోదు చేసి కఠినంగా శిక్షిస్తారో అదే విధంగా దుండగులపై మరియు వారిని ప్రత్యహించినవారిపై కూడా కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతేకాక దాడి జరిగి నాలుగు రోజులవుతున్నా ఇప్పటివరకు ఒక్క కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు గారు తప్ప ఏ రాజకీయ పార్టీలు కానీ, ప్రజా సంఘాలు కానీ సంఘటనని ఖండించకపోవడం చాలా బాధాకరం అన్నారు. జేఏసీ కన్వీనర్ సంగం వెంకట పుల్లయ్య గారు మాట్లాడుతూ... ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమ చట్టాలను పకడ్బందీగా అమలు చేస్తూ సంఘటన వెనక ఎంతటివారున్నా కఠినంగా శిక్షించాల్సిందే అని, ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో నిందితుల పట్ల క్షమాగుణం చూపద్దని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో కలెక్టరెట్ పరిపాలన అధికారి శ్రీమతి రమాదేవి, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి కంచర్ల సాయి భార్గవ్ చైతన్య, జిల్లా కార్యదర్శి ఉమామహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ కార్యాలయంలో సహకార వారోత్సవాలు ప్రారంభం

*కొత్తగూడెం టౌన్, నవంబర్ 14 - (ప్రభాతవార్త):*



అఖిల బారత 71 వ సహకర వారోత్స వాల సందర్భంగా సొసైటి చైర్మన్ మండె వీరహనుమంతరావు సహకార జేండా అవిష్కరణ చేసినారు. ఈ సందర్భంగా సొసైటి చైర్మన్ మాట్లాడతూ సహకార రంగ అభివృద్ధి కొరకు ఎందరో భాహనుబావులు కృషి చేసారని, సహకార సంఘాల ద్వార రుణాలు ఇవ్వటమే కాకుండ రైతులకు అవసరమగు ఎరువులు విత్తనాలను ఎంఆర్‌పీ ధరలకు అందించటం అలాగే రైతు పండించిన పంటలను ప్రభుత్వ గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయటం లాంటి అనేక రకాల కార్యక్రమాలు సహకార సంఘాల ద్వార చేయటం జరుగుతుందని, ఈ సహకార వ్యవస్థ బలోపేతం కొసం ప్రతి రైతు తన వంతు కృషి అందించాలని కొరినారు. ఈ వారం రోజులు సహకార వారోత్స వాల సందర్భంగా కార్యక్రమాలు ఉంటాయని తెలియజేసారు. 2005 సంవత్సరం లో కొత్తగూడెం సహకార సంఘం రూ. 2 కోట్ల రూపాయల నష్టం లో ఉన్నది అని నేడు కొత్తగూడెం సంఘం నష్టం పోయి ప్రస్తుతం 18 లక్షల రూపాయలలో లాభం లో ఉన్నది అని కొత్తగూడెం సహకార సంఘం ఇంకా లాబాలలో నడవాలని అందుకు ప్రతి సహకరించాలని కొరినారు, రైతులందరికి సహకార దినోత్స వ శుభాక్షంకలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో టిలీది మాజీ డైరెక్టర్ భూక్యా రాంబాబు, సొసైటి డైరెక్టర్లు బండి అమృత రావు, గుగులోతు చందర్, తీట్ల విజయకుమారి, పోటు వెంకటేశ్వర రావు, చంద్రగిరి శ్రీనివాస్ రావు, సంఘ సెక్రటరి పండ్ల సారయ్య,సంఘ సిబ్బంది, రైతులు బానొతు శంకర్, అమ్రూ పాల్గొన్నారు.

## సెయింట్ జోసెఫ్ పాఠశాలలో బాలల దినోత్సవం



*రుద్రంపూర్, నవంబర్ 14 - (ప్రభాతవార్త):*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం ధన్వాద్ గ్రామపంచాయతీలో గల సెయింట్ జోసెఫ్ పాఠశాలలోబాలల దినోత్స వం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా ప్రిన్సిపల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ జార్జిరెడ్డి, బ్రదర్ అబిలాష్, ఎస్‌పీఎల్ చాణిక్య అభినవ, జీపీఎల్ స్వేచ్ఛ పరిమళ విచ్చేశారు. అనంతరం ముఖ్య అతిథులు, కేజీ పిల్లల చేతుల మీదుగా పండిత్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం ఉపాధ్యాయిని ఉపాధ్యాయులతో సాంస్క ృతిక కార్యక్రమాలు జరిగాయి. క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా మెడల్స్ ఇవ్వడం జరిగింది.

## భద్రాద్రి కొత్తగూడెం డిగ్రీ గెస్ట్ అధ్యాపకుల కమిటీ ఎన్నిక

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 14 - (ప్రభాతవార్త):*



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేసే గెస్ట్ అధ్యాపకులు నూతన కమిటీని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో జరిగిన సమావేశంలో ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్ర కమిటీ పర్యవేక్షకుడు డాక్టర్ రాజు రెడ్డి ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఈ ఎన్నికల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడిగా భూక్య జబ్బర్ (మణుగూరు), ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ వేణు పవన్ కుమార్ (పాల్వంచ), ఉపాధ్యక్షుడిగా ఎన్ వేణు కృష్ణ (భద్రాచలం), కోశాధికారిగా ఎన్ శ్రీనివాస్ రెడ్డి (భద్రాచలం), సంయుక్త కార్యదర్శిగా జె .రహమాన్ రాచల్, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా జి వీరన్న (భద్రాచలం), ఎస్ నవీన్ కుమార్ (మణుగూరు), ఎస్ ఈశ్వర్ (ఇల్లందు) ను ఎన్నుకోవడం జరిగింది.

## సీఎండీని కలిసిన ఆంతోటి



*కొత్తగూడెం టౌన్, నవంబర్ 14 - (ప్రభాతవార్త):*

సింగరేణి ప్రధాన కార్యాలయంలో సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ యన్ బలరాం ను సింగరేణి కాలరీస్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జనరల్ సెక్రటరీ ఆంతోటి నాగేశ్వరరావు కలిశారు. తన కూతురు వివాహం ఈ నెల 23/11/2024 నాడు శనివారం సాయంత్రం 04:00 గంటలకు మంగపేట గ్రామ పంచాయతీ స్వగ్రామంలో జరగనుందని, ఈ వివాహ వేడుకకు హాజరుకావాలని శుభలేఖను అందించారు. తప్పకుండా వివాహమునకు వస్తానని సీఎండీ హామీ ఇచ్చారు

## "అభ" ఆరోగ్య హెల్త్ ప్రొఫైల్ నమోదుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎంపిక

- జిల్లాలో పర్యటించిన ఎబిడియం జాయింట్ డైరెక్టర్ మంజునాద్ నాయక్



*కొత్తగూడెం, నవంబర్ 14 - (ప్రభాతవార్త):*

"అభా" ఆరోగ్య హెల్త్ ప్రొఫైల్ నమోదుకు పైలెట్ ప్రాజెక్టుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎంపికైందని ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ జాయింట్ డైరెక్టర్ మంజునాద్ నాయక్ పేర్కొన్నారు. ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ కార్యక్రమంలో భాగంగా జాయింట్ డైరెక్టర్ మంజునాద్ నాయక్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పి.హెచ్. సి లను సందర్శించారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో డి.ఎం.హెచ్.ఓ డా భాస్కర్ నాయక్ తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని కుటుంబాలు ఆభ ఆయుష్మాణ్ భారత్ హెల్త్ ఐడి లో తమ ఆరోగ్య వివరాలు తప్పకుండా నమోదు చేసుకోవాలని, ఈ కార్డు ను పొందేందుకు దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కానీ ప్రభుత్వ ఆసుపత్రుల్లో సంప్రదించి అభ కార్డును పొందవచ్చునని వివరించారు. అభ ఆరోగ్య కార్డును పొందేందుకు 29 పి.హెచ్.సిలు , 5యు.పిహెచ్.సి సిలలో ప్రారంభమైందని, ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ అభ ఐడి అనేది ప్రత్యేకమైన 14అంకెల గుర్తింపు సంఖ్య అని, ఈ డిజిటల్ హెల్త్ కార్డ్ కీలకమైన ఆరోగ్య సమాచారాన్ని కలిగి ఉంటుందని ,ఇది చికిత్స చరిత్ర మరియు వైద్య డేటాను త్వరగా మరియు సులభంగా యాక్సెస్ చేయడం సాధ్యపడుతుందని, అసాధారణమైన ఆసుపత్రులలో నగదు రహిత చికిత్సతో సహా అనేక రకాల ఆరోగ్య సంరక్షణ సేవలను యాక్సెస్ చేయడానికి అభ ఆరోగ్య ఐడి కార్డ్‌ని ఉపయోగించడం ద్వారా సరసమైన, అధికనాణ్యత గల ఆరోగ్య సంరక్షణను పొందవచ్చునని , అభ నమోదుకు పైలెట్ ప్రాజెక్టుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎంపికైందని ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించు కోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్, డిప్యూటీ డెమో ఫైజ్ మొహిఉద్దీన్ ,డీపీఓ సరిత, అకౌంటెంట్ భాను ప్రసాద్, డీసీఎం ఏం.ఎ రెహ్మాన్ పాల్గొన్నారు.

## మోడ్రన్ ఇఖ్రాలో బాలల దినోత్సవం

*రుద్రంపూర్, నవంబర్ 14 - (ప్రభాతవార్త):*

"నేటి బాలలే రేపటి పౌరులు అని, వారు తమ కలలకు అనుగుణంగా ఎదిగే అవకాశం వాతావరణం కల్పించడం పెద్దల కర్తవ్యం" అని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ కరస్పాండెంట్ షేక్ అబ్దుల్ బాసిత్ అన్నారు. సుభాష్ చంద్రబోస్ నగర్ కొత్తగూడెం 12వ వార్డు మునిసిపాలిటీ లోని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ లో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇందులో చిన్నారులు ఆట పాటలతో అలరించారు. ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అధ్యపకురాలు పర్వీన్ సుల్తానా, టిచర్స్ నీలా, ప్రసన్న, నుసరత్, శిరీషా, సరస్వతి, సల్మా, లతీఫా, అనితా తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో సొల్లు పోస్టులు

## -ప్రజాదరణ చేసి ఓర్చుకో లేక పోతున్నారు

## మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నవీన్

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్14:*

పినపాక నియోజకవర్గంలో ప్రజాదరణ చూసి ఓర్చుకోలేకనే ఎమ్మెల్యే పాయంపై సోషల్ మీడియాలో సొల్లు పోస్టులు పెట్టడం బీఆర్ఎస్ నాయకుల సిగ్గు మాలిన పని అని మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్ అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. మూడు పదవులు ఉన్నప్పుడు గత 5 సంవత్సరాల్లో వంద కోట్లు తెచ్చి బ్రిడ్జీపనులు ఎందుకు మొదలు పెట్టలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కబ్జా చేసిన మీకు ఏనాటికైనా శిక్షతప్పదని, త్వరలోనే కార్యాలయం కూడా స్వాధీనం చేసుకునే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు.11 నెలల్లో ఎన్నో రకాల అభివృద్ధిపనులు తీసుకువచ్చి నిత్యం ప్రజలల్లో తిరుగుతుంటే ఒర్వలేక పోతున్నారు.ఇప్పటికైనా ఎమ్మెల్యే పాయంపై విచక్షణ లేకుండా సొల్లు పోస్టులు పెడితే ఊరుకోమని అన్నారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శివసైదులు, దొబ్బల వెంకటప్పయ్య, కూచిపూడి బాబు, రహీం పాషా, కూరపాటి సౌజన్య, గాండ్ల సురేష్, గుడిపూడి కోటేశ్వరరావు, పెనుగొండ సాంబశివరావు, తరుణ్‌రెడ్డి, మదాడి రాజేష్, గణేష్‌రెడ్డి, జీవీ, మానస, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేసన్ ఆధ్వర్యంలో నెహ్రూ జయంతి

*కొత్తగూడెం లీగల్, నవంబర్ 14 - ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పండిట్ జవహర లాల్ నెహ్రూ జయంతి వేడుకలు. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ భారతదేశానికి దిక్సూచి లాంటివారని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ అన్నారు. గురువారం కొత్తగూడెం న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో న్యాయవాదుల మీటింగ్ హాల్లో నెహ్రూ జయంతి వేడుకలు జిల్లా బార్ అధ్యక్షులు అక్కినేని సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయమూర్తి మాట్లాడుతూ నెహ్రూ ప్రధానమంత్రి అని సాంకేతిక విద్య డ్యాములు పరిశ్రమలు మొదలైన వాటి అభివృద్ధికి ఆయన ప్రాధాన్యత ఇచ్చినారు. ఈ సందర్భంగా బార్ అధ్యక్షులు మాట్లాడుతూ... నెహ్రూ చిన్నపిల్లల పట్ల తనకున్న ప్రేమతో చాచా నెహ్రూగా ప్రసిద్ధి చెందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు భానుమతిగొల్లపూడి. బత్తుల రామారావు.సుచరితవ. మరియు సీనియర్ న్యాయవాదులు. జూనియర్ న్యాయవాదులు కోర్టు పీపీలు పాల్గొన్నారు.

# రూ.20 లక్షలు ఖరీదు చేసే 104 కేజీల గంజాయి పట్టివేత

## - కారు, స్పోర్ట్స్ బైక్, నాలుగు సెల్ ఫోన్లు సీజ్

*పాల్వంచ క్రైం, నవంబర్ 14 - ప్రభాతవార్త:*

ఒడిస్సా రాష్ట్రంలోని మల్కాన్ గిరి నుంచి హైదరాబాదుకు తరలిస్తున్న 104 కేజీల రూ.20 లక్షల ఖరీదు చేసే గంజాయిని ఖమ్మం ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు మున్సిపాలిటీ పరిధి ఇందిరా కాలనీ జిసిసి కార్యాలయం వద్ద గురువారం రాత్రి పట్టుకున్నారు. బెంగుళూర్ సోమనహళ్లికి చెందిన దిలీప్ కుమార్, కట్టా హర్షిత్, మల్కాన్ గిరికి చెందిన సంజీవ్ మండల్, సునీల్ రే లు కారులో గంజాయి తరలిస్తుండగా పక్కా సమాచారం మేరకు జాతీయ రహదారిలో మాటువేసి పట్టుకున్నారు. కారుతోపాటు ఒక స్పోర్ట్స్ బైక్, నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అదుపులోకి తీసుకొని, పాల్వంచ ఎక్సైజ్ కార్యాలయానికి తరలించారు. ఈ దాడిలో ఖమ్మం ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ గణేష్, సీఐ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

# అనుబోస్ ఇంజనీరింగ్‌కాలేజీలో ప్రాంగణ నియామకాలు

*పాల్వంచ, నవంబర్ 14 - ప్రభాతవార్త:*

పాల్వంచ అనుబోస్ ఇంజనీరింగ్ మహిళా కాలేజీలో ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థలు ఎథినా గ్లోబల్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, టూటో రూట్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ప్రాంగణ నియామకాలను నిర్వహించారు. కళాశాలకు చెందిన దాదాపు 220మంది ఈ నియామకాల్లో పాల్గొన్నారు. టీమ్ మేనేజర్ అర్షద్, హైరింగ్ టీమ్ నుంచి ఎస్‌కే ఇంతియాజ్‌లు విచ్చేసి గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూస్‌ను కళాశాలలో నిర్వహించారు. కళాశాలకు చెందిన 12 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారు. వీరిని కళాశాల సెక్రటరీ భరత్ కృష్ణ, డైరెక్టర్ అవని, ప్రిన్సిపాల్ రవికుమార్, ఎన్‌వీ సుబ్బారావు, వెంకన్నలు అభినందించారు.

# పొన్నెకల్లు లో గోపాలమిత్ర పశు వైద్య శిబిరం విజయవంతం

*కామేపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త :*

పొన్నెకల్ గ్రామంలో గురువారం డాక్టర్ నాగుల్ ఆధ్వర్యంలో గోపాలమిత్ర పశు వైద్య శిబిరం నిర్వహించారు పశువులకు వివిధ రకాల పరీక్షలు చేసి రైతులకు మందులు పంపిణీ చేశారు. పశువుల ఆరోగ్యంపై పలు సూచనలు కూడా చేశారు. విజయవంతంగా నిర్వహించిన ఈ శిబిరంలో జిల్లా పశుగణ అభివృద్ధి సంస్థ ఈవో ఏ డి డాక్టర్ కిషోర్, గోపాలమిత్ర సూపర్వైజర్ నరసింహారావు, సిబ్బంది రాంబాబు, కార్తీక్, లక్ష్మయ్య, ధర్మ,నాగు తదితరులు పాల్గొన్నారు.

# కిష్టారం ఓసి లో బొగ్గు నాణ్య తా వారోత్సవాలు

*సత్తుపల్లి నవంబర్ 14 ప్రభాతవార్త*

సత్తుపల్లి మండలం కిష్టారం ఓపెన్ కాస్ట్ గనిలో కొత్తగూడెం సింగరేణి ఏరియా జిఎం సాలెం రాజు ఆదేశాల మేరకు గురువారం ప్రాజెక్టు అధికారి ఎంఈ నరసింహారావు బొగ్గు నాణ్యత వారోత్సవాలను జెండా ఊపి ప్రారంభించారు అనంతరం జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ ఏ సంస్థ మనుగడ మరియు పురోభి వృద్ధి సాధించాలంటే ఆ సంస్థ ఉత్పత్తి ఉత్పాదకాలపై ఉత్పత్తి అయిన వస్తువుపై నాణ్యత ఆధారపడి ఉంటుందని పిఓ నరసింహారావు అన్నారు ఉద్యోగులందరూ నాణ్యత పాటించుటకు తీసుకోవలసిన జాగ్రత్తలను ఈ సందర్భంగా పిఓ సూచించారు అనంతరం నాణ్యత వారోత్సవాల గురించి నాణ్యత అధికారి పజిల్ ఉద్యోగులందరితో నాణ్యతపై ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ మేనేజర్ వి బాబు ఇంజనీరు వీరప్రసాద్ క్వాలిటీ ఇన్చార్జి పజిల్ రక్షణ అధికారి గోపి కిషోర్ ఏఐటియుసి అసిస్టెంట్ పిట్టు సెక్రటరీ భరణి ఐఎన్టియుసి ఇన్చార్జ్ పిట్టుసెక్రటరీ అప్రోచ్ వెల్ఫేర్‌అధికారి సందీప్ కుమార్ ఓసి ఉద్యోగులు హాజరైన వారిలో ఉన్నారు

# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

*సత్తుపల్లి నవంబర్ 14 ప్రభాతవార్త*

రాష్ట్రముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి విద్య పట్ల విద్యార్థిని విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయిలో నిలవాలని ఆశిస్తూ గతంలో కంటే ఈ ప్రభుత్వంలో విద్యార్థులను గుర్తించి 40 శాతం డైట్ మరియు కాస్మోటిక్ చార్జీలను పెంచినందుకు గాను ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని అయ్యగారు పేట బాలికల హైస్కూల్లో సీఎం చిత్రపటానికి విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు భారతదేశ తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జన్మదిన సందర్భంగా పిల్లలందరికీ ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానం దు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో విద్య వైద్యా రంగాలకు పెద్దపీట చేస్తున్నారని ఇందులో భాగంగానే విద్యార్థిని విద్యార్థులకు గత ప్రభుత్వాలు పెంచలేనటువంటి డైట్ కాస్మోటిక్ ఛార్జీలను కాంగ్రెస్ ప్రభుత్వం పెంచి విద్యార్థులను ఆదుకోవడం జరిగిందని ఆమె అన్నారు అదేవిధంగా దర్శి కార్యక్రమం గురించి ఎమ్మెల్యే విద్యార్థిని విద్యార్థులకు వివరించటం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంఈఓ నక్క రాజేశ్వరరావు ఏఎంసీ చైర్మన్ దోమ ఆనందు బాబు కౌన్సిలర్ దూదిపాల రాంబాబు సొసైటీ ఉపాధ్యక్షులు గాదే చెన్నారావు కమల్ పాషా ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు హాజరైన వారిలో ఉన్నారు

# పెద్ద చదువులు చదివి డాక్టర్లు ఇంజనీర్లుగా అవ్వాలి

*ఎమ్మెల్యే సత్తుపల్లి నవంబర్ 14 ప్రభాతవా ర్త*

రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్ద ఎత్తున నిధులు కేటాయించారని ఈ అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకొని పెద్ద చదువులు చదివి డాక్టర్లు ఇంజనీర్లుగా తయారవ్వాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ సూచించారు నియోజకవర్గ పరిధిలోని కల్లూరు పెనుబల్లి గురుకుల పాఠశాలలో నివాసముండే విద్యను అభ్యర్థిస్తున్న విద్యార్థులు దర్శిని కార్యక్రమం లోభాగంగా సత్తుపల్లి పట్టణంలోని నీలాద్రి అర్బన్ పార్క్ లోకి కల్లూరు అడివి మల్లెల గురుకుల పాఠశాలల ఏడో తరగతి విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అర్బన్ పార్కులో టీచర్ అవతారం ఎత్తి విద్యార్థులకు పార్కులో పెరుగుతున్న వివిధ రకాల చెట్లు అడవి జంతువులు పకృతి మరియు సింగరేణి బొగ్గు గనుల గురించి తదితర విషయాల గురించి విద్యార్థులకు ఎమ్మెల్యే వివరించటం జరిగింది ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి ప్రభుత్వం దర్శిని కార్యక్రమం ఏర్పాటు చేయటం సంతోషించదగ్గ విషయం అని సందర్భంగా ఆమె అన్నారు ఈ కార్యక్రమం పెట్టినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు అనంతరం పాఠశాల విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ నాగమణి దయానందు సంపత్తి భోజనం చేశారు ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ అధికారి స్నేహలత డిఆర్ఓ ముత్యాలరావు ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు పట్టణ ప్రముఖులు చల్లగుల్ల నరసింహారావు సొసైటీ ఉపాధ్యక్షులు గాదే చెన్నారావు కమల్ పాషా అడవి మల్లెల పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పలువురు హాజరైన వారిలో ఉన్నారు

# టీడబ్ల్యూయూపీఎస్‌లో బాలల దినోత్సవం



*లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 14 - ప్రభాతవార్త:*

మండలంలోని టీడబ్ల్యూయూపీఎస్ పృధ్వీరాజ్ నగర్(ఎదురుగడ్డ) పాఠశాలలో బాలల దినోత్సవం వేడుకలు అత్యంత వైభవంగా జరుపుకోవడం జరిగింది, ఫ్యాన్సీ డ్రెస్ పోటీలలో భాగంగా వివిధ జాతీయ నాయకుల వేషధారణ, రైతు, గీత కార్మికుల, ఆదిమానవుడు, వీరనారీలు, జాలరిల వేషధారణ, లో విద్యార్థులు పాఠశాలలో అలరించడం జరిగింది... ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవి పల్లి మండల మండల విద్యాధికారి కృష్ణయ్య గారు, పే సెంటర్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస రావు గారు, ప్రధానోపాధ్యాయులు శి. అనసూయ గారు, సహోపాధ్యయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు..

# త్రివేణి కిడ్స్‌లో బాలల దినోత్సవం



*లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 14 - ప్రభాతవార్త:*

స్థానిక లక్ష్మీదేవిపల్లిలోని త్రివేణి కిడ్స్‌లో బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జవహర్ లాల్ నెహ్రు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ వీరేంద్ర చౌదరి, డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, సీఆర్‌వో మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్ సింగ్, వైవీ సురేష్, వైస్ ప్రిన్సిపాల్స్ సౌజన్య, ఫాతిమా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా సహకార వారోత్సవాలు

*ఎర్రుపాలెం, నవంబర్ 14, ప్రభాతవార్త:*

71వ అఖిల భారత సహకార సంఘం వారోత్సవాలను స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో గురువారం ఘనంగా నిర్వహించారు. సంఘం ఉపాధ్యక్షుడు కడియం శ్రీనివాసరావు సహకార జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి ఏసుబాబు, కోటేశ్వరరావు, మురళీ, రైతులు పాల్గొన్నారు.

# స్వయంపాలన దినోత్సవం

*ఎర్రుపాలెం, నవంబర్ 14, ప్రభాతవార్త:*

మండల వ్యాప్తంగా గురువారం బాలల దినోత్సవ వేడుకలను పలు పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. మండలంలోని రామచంద్రాపురం ఎంపీపీఎస్ పాఠశాలలో స్వయం పాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయ వేషధారణలో తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి ఆకట్టుకున్నారు. అనంతరం అత్యుత్తమ ప్రతిభ కనపర్చిన రవితేజకు ప్రథమ బహుమతి, వెన్నెల, లక్ష్మీప్రసన్న, ఇంద్రశికి ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రధానం చేశారు. అలాగే నిస్సా, పవన్‌లకు కన్సోలెషన్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యాయులు అన్నవరపు దామోదర్‌రావు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పి.లక్ష్మీ, వలంటీర్లు వరుణ్, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.